


# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 3 ఏప్రిల్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 158
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ నవమి మ.1.56, ఉత్తరాషాఢ సా.5.45 వర్జ్యం రా.9.32 నుంచి 11.03 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.34 నుంచి 12.24 వరకు

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



5 లో

- 110 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 8 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 2 శాతం వరకు నష్టపోయిన కోటక్ బ్యాంక్ షేర్ల విలువ

## ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ



2 లో

- పెన్షన్లను ఇంటింటికీ పంపించకుండా సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి కుట్ర
- భారత ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ
- తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి
- టీడీపీ అధినేత చంద్రబాబు

# భాష మార్చుకో

## రాహుల్ గాంధీపై మోడీ ఆగ్రహం

- కాంగ్రెస్ యువరాజు మాటలు ప్రజాస్వామ్యయుతంగా లేవు
- దేశాలకు వెళ్లినా దేశ ప్రతిష్ఠను దిగజారుస్తున్న రాహుల్
- 60 ఏళ్ల పేదరికానికి కాంగ్రెస్ పాలనే కారణం
- దేశమంతా ఒకే కుటుంబ భావనతో మేమున్నాం
- ఉత్తరాఖండ్ రాష్ట్రం రుద్రపుర్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని



6 లో

*కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై ప్రధాని నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశం అట్టుడుకుతుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రధాని ఖండించారు. అసలు అదేం భాష అని విమర్శించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం రుదప్రుర్‌లో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు.మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే.. దేశం అట్టుడికిపోతుందని కాంగ్రెస్ యువరాజు వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని 70 ఏళ్లు పాలించిన ఆ పార్టీ పదేళ్ల కిందట అధికారాన్ని కోల్పోయింది. వారు ఇప్పుడు ఇలాంటి మాటలు అంటున్నారు. వాటిని మీరు అంగీకరిస్తారా..? అలాంటి భాష ఆమోదయోగ్యమా..? అవి ప్రజాస్వామ్యయుతమైన మాటలేనా..? అని మోదీ తీవ్రంగా స్పందించారు.*

## కడప గడపన వైఎస్ షర్మిల

### అవినాశ్ హంతకుడు... కడపలో అతడు గెలవకూడదనే నేను పోటీ చేస్తున్నా

- ఏపీలో కాంగ్రెస్ లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితా
- విడుదల చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్
- హంతకుడు అవినాశ్‌ను ఎంపీ కానివ్వకపోవడమే తన లక్ష్యమని వెల్లడి
- ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి

*ఆంధ్రప్రదేశ్‌లో ఐదు లోక్‌సభ, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మంగళవారం విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.*



6 లో

## కోర్టుకు ట్రంప్ రూ.1,460 కోట్ల బాండ్



- బ్యాంకులు, బీమా సంస్థలను మోసం చేశారన్న కేసు
- 175 మిలియన్ డాలర్ల జరిమానా విధించిన కోర్టు

వివరాలు-6లో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



- 8 మంది నక్సల్స్ మృతి
- కోర్చి అటవీ ప్రాంతంలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్
- భద్రతా బలగాలపై కాల్పులు జరిపిన మావోయిస్టులు
- అత్యాధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్న జవాన్లు

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పదేళ్లలో వందేళ్ల విధ్వంసం



3 లో

### కెసిఆర్ పాలనలో అంతా డొల్లతనమే

- జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ వేదికగా విడుదల
- రాష్ట్రం కాంగ్రెస్‌కు, సోనియమ్మకు ప్రత్యేకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

*ఈ నెల 6న తెలంగాణ జన జాతర సభ నిర్వహించనున్నామని, జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ వేదికగా విడుదల కాబోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రత్యేకం అని, తెలంగాణకు సోనియమ్మ కుటుంబం మరీ ప్రత్యేకం అన్నారు. తుక్కు గూడ లో ఏర్పాట్ల ను మంగళవారం పరిశీలించారు. ఆనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలన లో వందేళ్ల విధ్వంసం జరిగింది అని, సెప్టెంబర్ 17 న 2023లో ఆరు గ్యారంటీలను సోనియమ్మ విడుదల చేశారన్నారు.*

## బిఆర్ఎస్ సెక్యులర్ పార్టీ

- రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమే
- లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి అయిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలి
- మల్కాజిగిరిలో మనకు బీజేపీతోనే పోటీ అన్న కేటీఆర్

*లోక్ సభ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం పక్కా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ విషయంపై ఆయన ఎందుకు స్పందించడం లేదు? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి జేబుదొంగల మాదిరి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతాడంట. మెడలో పేగులు వేసుకొని తిరిగేవాడు ముఖ్యమంత్రా? అని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొడితే మానవబాంబు అవుతానని అంటున్నాడు కానీ మాకు ఆ అవసరం లేదని ఆయన పక్కనే నల్గొండ, ఖమ్మం మానవబాంబులే కూలగొడతాయని హెచ్చరించారు.*



3 లో

## అంతా ఇంతే!




అంటే ఈయనకు వివేకం లేదంటోందా సార్

## మీ కుటుంబ సభ్యుడిలా సేవలందిస్తా

- నన్ను ఇంట్లో వాడిగా అర్థం చేసుకోండి
- పిఠాపురం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- ఉప్పాడ కొత్తపల్లి మండల మత్స్యకార మహిళల సమావేశంలో పవన్ కళ్యాణ్

*నేను మీ ఇంట్లో మనిషిని అనుకోండి. మీ కుటుంబ సభ్యుడిలా పని చేస్తాను. పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటాను. పిఠాపురం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకర్గంలోని ప్రతి సమస్య నా సమస్య అనుకొని పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పారు.*



2 లో

## దశాబ్దాల సమస్యకు పరిష్కారం



3 లో

- అయోధ్య సమస్య పరిష్కరించిన ఘనత మోడీదే
- రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలిచి మోడీ మూడోసారి ప్రధాని ఖాయం
- మల్కాజ్‌గిరిలో గెలిపించాలని ఈటల రాజేందర్ ఓటర్లకు విజ్ఞప్తి

## పొత్తుల ముఠాతో యుద్ధం చేస్తున్నాం

- పేదల రక్తం పీల్చే పసుపుపతిని ఎవరూ నమ్మొద్దు
- 2014లో ఈ పసుపుపతి మూడు పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడు
- కుర్చీ కోసం పసుపుపతి నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతున్నాడు
- ఇప్పుడు మరోసారి ఇదే డ్రామా చేస్తున్నారు
- మదనపల్లె బహిరంగ సభలో సీఎం జగన్

*అధికారం కోసం చంద్రబాబు పసుపుపతిగా మారాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అరుంధతి సినిమాలో పశుపతిలా చంద్రబాబు బయటకొచ్చారని మండిపడ్డారు. పసుపుపతి అయిదేళ్ల తరువాత వచ్చి వదల బొమ్మాళి అంటున్నారని దుయ్యబట్టారు. కుర్చీ కోసం పసుపుపతి నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.*



2 లో



## ఏపీలో ఆరుగురు ఐపీఎస్...ముగ్గురు ఐఏఎస్ అధికారులు బదిలీ

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కొన్ని వారాల్లో ఎన్నికలు జరగనున్ననేపథ్యంలో ఎన్నికల సంఘం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. రాష్ట్రంలో ఆరుగురు ఐపీఎస్ అధికారులను, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా, నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, గుంటూరు రేంజి ఐజీ పాలరాజును బదిలీ చేసింది. కృష్ణా జిల్లా ఎన్నికల అధికారి రాజబాబు, అనంతవురం జిల్లా ఎన్నికల అధికారి గౌతమి, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీషాను బదిలీ చేసింది. బదిలీ అయిన వారు ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఈసీ ఆదేశించింది.

***ఈసీ బదిలీ వేటు :*** ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంతో పాటు అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అంశంపై కొందరు జిల్లా ఎస్పీలు, కలెక్టర్లపై ఈసీ బదిలీ వేటు వేసింది. మొత్తం ఆరుగురు ఐపీఎస్‌లు, ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. అటు ప్రధాని సభలో భద్రతా వైఫల్యాలకు సంబంధించి కూడా వేటు వేస్తూ ఆదేశాలిచ్చింది. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, చిత్తూరు ఎస్పీ పి. జాషువా, అనంతవురం ఎస్పీ కేకే అన్బురాజన్, నెల్లూరు ఎస్పీ కె. తిరుమలేశ్వర్రెడ్డి బదిలీ వేటు వేసింది. అటు సీనియర్ ఐపీఎస్ అధికారి, గుంటూరు రేంజ్ ఐజీ జి. పాలరాజును కూడా బదిలీ చేసింది.ఓటర్ల జాబితాలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవహారంతో పాటు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారులుగా ఉన్న మూడు జిల్లాల కలెక్టర్లపై వేటు వేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు, అనంతవురం జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి, తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీషాలపై వేటు వేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అత్యవసర నోట్సు ఎన్నికల సంఘం పంపింది.

# ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ

**● పెన్షన్లను ఇంటింటికీ పంపించకుండా సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి కుట్ర ● భారత ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ ● తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి ● టీడీపీ అధినేత చంద్రబాబు ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఎన్నికల ప్రధాన అధికారికి చంద్రబాబు ఫోన్**

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భారత ఎన్నికల సంఘానికి కీలక లేఖ రాశారు. సచివాలయ ఉద్యోగులు, ఇతర సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఆయన కోరారు. పెన్షన్లను ఇంటింటికీ పంపించకుండా సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి చేస్తున్న కుట్రలను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి టీడీపీ అధినేత తీసుకెళ్లారు. ఎండల్లో పెన్షన్ కోసం వృద్ధులు, వికలాంగులు కిలోమీటర్ల దూరం వెళ్లలేరని, ఇంటి వద్దే పింఛను అందించే ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

***లేఖలోని అంశాలు ఇవే :*** ఆంధ్రప్రదేశ్‌లో వాలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛనుదారుల ఇంటి వద్దకే పింఛన్‌లు అందజేసే విధానం కొనసాగుతోంది. అయితే కేంద్ర ఎన్నికల సంఘం వాలంటీర్ల ద్వారా పెన్షన్లు, ఇతర నగదు బదిలీ పంపిణీని నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల వద్దనే పెన్షన్ల పంపిణీ జరిపేలా సెర్ప్ సీఈవో ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులను ఇబ్బందిపెట్టే ఈ ఆదేశాలలో కుట్ర దాగి ఉంది. ఇంటింటికి పెన్షన్లు అందకపోవడానికి తెలుగుదేశం పార్టీ కారణం అని మాకు ఆపాదిస్తూ వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను అందించే చర్యలు తీసుకోవాలని నేను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరాను. ప్రధాన కార్యదర్శి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్లు కూడా దీనికి అంగీకరించారు. రాష్ట్రంలో ఉన్న సచివాలయ సిబ్బంది, ఇతర గ్రామస్థాయి ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసే అవకాశం ఉంది. అయితే పెన్షన్ల పంపిణీకి నోడల్ ఆఫీసర్‌గా ఉండే సెర్ప్ సీఈవో దీనికి అభ్యంతరాలు చెవుతూ అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి సెర్ప్ సీఈవో డీ.మురళీధర్ రెడ్డి బంధువు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీబీఐ కేసుల్లో కూడా సహ నిందితుడిగా ఉన్నారు. ఎన్నికల వేళ తెలుగుదేశంపై బురద జల్లడం కోసం ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేయవద్దని వైసీపీ ప్రభుత్వం మురళీధర్ రెడ్డిపై రాజకీయ ఒత్తిడి చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 40 డిగ్రీలకు మించి ఎండలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులు 4-5 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి రావడం ఇబ్బంది కలిగిస్తోంది. ఈ కారణంగా అందుబాటులో ఉన్న సచివాలయ ఉద్యోగులు, ఇతర శాఖల సిబ్బంది ద్వారా వెంటనే లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వాలని లేఖలో కోరారు.

**తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి :** రాష్ట్రంలో తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు జవహర్ రెడ్డితో చంద్రబాబు నాయుడు మంగళవారం ఫోనులో మాట్లాడారు. పెన్షన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలూ పెట్టలేదన్న విషయాన్ని సీఎస్ తో చంద్రబాబు ప్రస్తావించారు. వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వెంటనే పెన్షన్ పంపిణీ చేపట్టాలని కోరారు. ఎండల సమయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని వివరించారు. రెండుమూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న



సచివాలయాలకు పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులను రావాలని చెప్పడం సరికాదన్నారు. సచివాలయం సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేపట్టలాని చంద్రబాబు కోరారు. ఏ ఒక్క లబ్ధిదారుడికీ ఇబ్బంది లేకుండా వెంటనే పంపిణీ ప్రక్రియను చేపట్టాలన్నారు. సీఎస్ తో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా తోనూ చంద్రబాబు ఫోన్ లో మాట్లాడారు. పెన్షన్ ల విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేలా.... ప్రభుత్వానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెన్షన్ ల విషయంలో వైసీపీ నేతలు, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారం పైనా చర్యలు తీసుకోవాలి ఎన్నికల ప్రధాన అధికారి మీనాను చంద్రబాబు కోరారు.

***చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు :*** వైసీపీకి చెందిన పలువురు సీనియర్ నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సోదరుడు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, కర్నూలు జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రామచంద్రనాయుడు దంపతులు, అనుచరులు టీడీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో తాడిపత్రి నుండి జేసీ ప్రభాకర్ రెడ్డిపై పోటీ చేసిన వీఆర్ రామిరెడ్డితో పాటు కుమారులు వీఆర్.వెంకటేశ్వరరెడ్డి (వైసీపీ రాష్ట్ర కార్యదర్శి), విగ్నేశ్వరరెడ్డి మంగళవారం చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. వీరికి చంద్రబాబు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు భేష్



ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : సాధారణ ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారుల సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయని, ఇదే పంథాను చివరి వరకు కొనసాగించి విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసేందుకు కృషిచేయాలని రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా అన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈసీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్పెషల్ జనరల్ అబ్జర్వర్గా నియమించిన రామ్ మోహన్ మిశ్రా మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని ఎన్నికల ఇంటెగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూంను, ఎంసీఎంసీ, సోషల్ మీడియా విభాగాలను నిశితంగా పరిశీలించారు. కంట్రోల్ రూమ్లోని సీ-విజిల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఐటీ, బ్యాంకింగ్, కమర్షియల్ ట్యాక్స్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్), కస్టమ్స్ తదితర విభాగాల కార్యకలాపాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటాలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా స్పెషల్ జనరల్ అబ్జర్వర్కు వివరించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏప్రిల్ 2 నాటికి 16,86,952 మంది ఓటర్లు ఉన్నారని, ఈపీ రేషియో 694గా ఉందని వివరించారు. 2014లో 77.28 శాతం, 2019లో 78.94 శాతం పోలింగ్ నమోదైందని, ఈసారి ఎన్నికల్లో జిల్లాలో 85 శాతం ఓటింగ్ లక్ష్యంగా విస్తృత ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా జిల్లాలోని పోలింగ్ స్టేషన్లు, సెక్టార్లు, రూట్లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, ఈవీఎం, వీవీప్యాట్ల లభ్యత తదితర అంశాలను వివరించారు.

### అమరావతి నుంచి ప్రతి జిల్లాకు బుల్లెట్

## ట్రైన్ నడిపిస్తానని వేసేశాడు అప్పట్లో!



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు లోక్ సభ వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శనాస్త్రాలు సంధించారు. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పడం చంద్రబాబు రక్తంలోనే ఉందని, ఇలాంటి వారిని సైకాలజీలో 'పేథలాజికల్ లయర్స్' అంటారని వ్యంగ్యంగా అన్నారు. అమరావతి నుంచి ప్రతి జిల్లాకు బుల్లెట్ ట్రైన్ నడిపిస్తానని వేసేశాడు అప్పట్లో అని ఎద్దేవా చేశారు. ఇలాంటి పిట్టలదొర కబుర్లు ఇంకా చెబుతూనే ఉన్నారని, 40 ఏళ్లుగా మైండ్ సెట్ మారనందున సమాజంలో వస్తున్న మార్పులు ఆయనకు అర్థం కావడంలేదని విజయసాయి విమర్శించారు. మార్కాపురం వెళ్లి వెలిగొండ ప్రాజెక్టు పనులు తానే సగానికి పైగా పూర్తి చేశానని గడియారం స్తంభం సాక్షిగా నాలుక మడతేశారు. వెలిగొండ పూల సుబ్బయ్య ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 18.7 కిలోమీటర్ల పొడవైన మొదటి టన్నెల్ లో 14 కిలోమీటర్లు పూర్తి చేసింది దివంగత రాజశేఖర్ రెడ్డి అని అందరికీ తెలుసు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం చచ్చీచెడీ 2 కి.మీ టన్నెల్ మాత్రమే తవ్వింది. వెలిగొండలో రెండు టన్నెల్ పనులను విజయవంతంగా పూర్తి చేసి జాతికి అంకితం చేసింది సీఎం జగన్.

## ఏపీ అభివృద్ధి అంతంత మాత్రమే

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్సార్ పుత్రరత్నం పాలనలో ఏపీలో జరిగిన అభివృద్ధి శూన్యమేనని జనసేన సీనియర్ నేత నాగబాబు విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. వైసీపీ ఎన్నికల ప్రచార సభలలో తమ పార్టీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ.. ఆర్థికంగా అంతంత మాత్రమే అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ వీడియోలను నాగబాబు కూడా రీట్వీట్ చేశారు.

# మీ కుటుంబ సభ్యుడిలా సేవలందిస్తా



**● నన్ను ఇంట్లో వాడిగా అర్థం చేసుకోండి ● పిఠాపురం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా ● ఉప్పాడ కొత్తపల్లి మండల మత్స్యకార మహిళల సమావేశంలో పవన్ కళ్యాణ్**

పిఠాపురం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : నేను మీ ఇంట్లో మనిషిని అనుకోండి. మీ కుటుంబ సభ్యుడిలా పని చేస్తాను. పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటాను. పిఠాపురం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకర్గంలోని ప్రతి సమస్య నా సమస్య అనుకొని పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పారు. ఉప్పాడ కొత్తపల్లి మండలంలోని మత్స్యకార మహిళలతో మంగళవారం ఆయన ప్రత్యేకంగా సమావేశం కావాలని భావించారు. అయితే చివరి నిమిషం వరకు సమావేశానికి అనుమతులు రాకపోవడంతో పాటు, రాజకీయ ప్రసంగాలు చేయవద్దని అధికారులు చెప్పడంతో రాజకీయ వ్యాఖ్యలకు తావు లేకుండా కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో మాట్లాడాలని ఉంది. ప్రతి సమస్యను తెలుసుకోవాలని భావిస్తున్నాను. సమస్యలు లేని ఓ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత నేను తీసుకుంటాను. అయితే కొన్ని కారణాల రీత్యా జిల్లా అధికారులు ఈ సమావేశానికి అనుమతి ఇవ్వలేదు. అయితే ఒకటి మాత్రం చెబుతున్నాను. నేను పిఠాపురంలోనే ఉంటాను. మీ అందరికీ అండగా నిలుస్తాను. ప్రతి ఒక్కరినీ కలిసేలా, కష్టాల్లో భరోసానిచ్చేలా పని చేస్తాను. నన్ను ఇంట్లో వాడిగా అర్థం చేసుకోండి. మరోసారి కలిసి అన్ని విషయాల మీద మాట్లాడతాను. ఎన్నికల కోడ్ దృష్ట్యా అధికారులు చెప్పినట్లుగా వినక తప్పదు. వారికి మనం సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పార్టీ నాయకులు డా.జ్యోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. 48 గంటల ముందే దరఖాస్తు చేసినా రాని అనుమతి : ఉప్పాడ కొత్తపల్లి మండలంలోని పార్టీ వీరమహిళలతో మంగళవారం స్థానికంగా ఉన్న ఓ ఫంక్షన్ హాలులో సమావేశం ఏర్పాటు నిమిత్తం జనసేన పార్టీ లీగల్ సెల్ సభ్యులు 48 గంటల ముందే జిల్లా అధికారులకు అనుమతి కోసం దరఖాస్తు చేశారు. పవన్ కళ్యాణ్ సమావేశంలో పాల్గొంటారని, అనుమతి మంజూరు చేయాలని కోరినా జిల్లా అధికారులు దాన్ని తాత్సారం చేశారు. పోలీసులు స్పందిస్తారని చివరి నిమిషం వరకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వేచి చూశారు. సమావేశానికి అనుమతి వస్తుందని భావించి, ఉప్పాడ కొత్తపల్లి కి చేరుకొని స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. గంటకు పైగా ఆయన బయటే వేచి చూసినా చివరికి అనుమతి రాలేదు. అయితే సమావేశానికి వీర మహిళలు భారీ సంఖ్యలో తరలిరావడం, చాలాసేపు వేచి చూస్తున్నారని తెలిసి వారితో రాజకీయ వ్యాఖ్యలు లేకుండా కొద్దిసేపు మాట్లాడతానని చెప్పి పవన్ కళ్యాణ్ కేవలం 4 నిమిషాల పాటు ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు లేకుండా మాట్లాడారు. అధికారులకు, వ్యవస్థలకు జనసేన పార్టీ గౌరవం ఇస్తుందని, అనుమతి ఇవ్వకపోవడానికి కారణాలేమిటో మాత్రం తెలియడం లేదని పవన్ కళ్యాణ్ జిల్లా యంత్రాంగం తీరుపై వాపోయారు. ఎన్నికల నియమావళిని పూర్తిస్థాయిలో గౌరవిస్తామని చెప్పారు.

## కలవపూడి శివకు అపూర్వ స్పందన



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివకు ప్రజల నుడి అనూహ్య స్పందన లభిస్తుంది. మంగళవారం మాలవానితిప్ప, బోసుకాలని గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివను పూలతో అపూర్వ స్వాగతం పలికారు. అంతకు ముందు రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కలవపూడి శివ నియోజకవర్గంలోని కాళ్ల మండలం బొండాడ లంక గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ కు ప్రచారంలో భాగంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దారి పొడుగునా పూలు చల్లుతూ స్వాగతం పలుకుతూ రాబోయే ఎన్నికల్లో కలవపూడి శివ గెలుపు తథ్యం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ వ్యక్తిగతంగా మంచి మనిషి అని నాయకుని పరంగా ఆదర్శ నాయకుడని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో కలవపూడి శివ లాంటి నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొందుతే ప్రజానీకానికి మెరుగైన సేవలు అందుతాయని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని బంధు మిత్రులను మమేకం చేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలవపూడి శివ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. నిరంతర ప్రజా సేవకుడు అనునిత్యం ప్రతినిత్యం ప్రజల సంక్షేమాన్ని ఆలోచించే నాయకుడు కలవపూడి శివ లాంటి నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొందుతే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ మాట్లాడుతూ తనకు ప్రజలు చూవుతున్న ఆదరణను జీవితంలో మర్చిపోలేనని ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వారి సేవకుడిని పనిచేస్తూ ఉండి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానన్నారు.

# చేనేతలు నా ఆత్మ బంధువులు, మీ బాధ్యత నాదే



**● చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం ● అన్నివిధాలా అండగా ఉంటా ఆశీర్వదించండి ● చేనేత రుణమాఫీ కింద 110 కోట్ల రూపాయలు చెల్లించాం ● మంగళగిరి ప్రముఖులతో నారా లోకేష్ వరుస భేటీలు**

మంగళగిరి, నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మంగళగిరి చేనేతలు నా ఆత్మబంధువులు...మీ సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది, కుటుంబసభ్యుడిలా అన్నివిధాలా అండగా నిలుస్తా, రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని యువనేత నారా లోకేష్ కోరారు. మంగళగిరి పట్టణానికి చెందిన పలువురు చేనేత కార్మికులను యువనేత లోకేష్ మంగళవారం మర్యాదవూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు మంగళగిరి అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారితో చర్చించారు. తొలుత మంగళగిరి 18వవార్డులో నివసిస్తున్న జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు నివాసానికి వెళ్లారు. శ్రీనివాసరావు కుటుంబసభ్యులు యువనేతకు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు చేనేతలకు అందించిన రాయితీలన్నింటినీ జగన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని కోరారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో ఇచ్చిన యార్న్ సబ్సిడీ, కలర్ సబ్సిడీ పథకాలను వైసిపి ప్రభుత్వం ఎత్తేసింది. ఇస్తామన్న నేతన్న నేస్తం కూడా కేవలం సొంత మగ్గాలు ఉన్న వారికే అని కండిషన్ పెట్టింది. దీంతో 90 శాతం మందికి సాయం అందడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతలకు చేనేత రుణమాఫీ కింద 110 కోట్ల రూపాయలు చెల్లించాం. ఆదరణ పథకం ద్వారా ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి 30 వేల రూపాయల విలువైన చేనేత పనిముట్లు అందించాం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యార్న్ సబ్సిడీ, కలర్ సబ్సిడీ ఎత్తేశారని చెప్పారు. మంగళగిరిలో చేనేతలను ఆదుకునేందుకు వీవర్స్ శాలను ఏర్పాటుచేసి చేనేతలకు అధునాతన డిజైన్లు, మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నాం. రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక చేనేత ఉత్పత్తులపై జిఎస్టీ భారం లేకుండా చేస్తాం. గత ప్రభుత్వంలో అమలుచేసిన పథకాలు వునరుద్ధరించడంతోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తాం. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. చేనేతల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు కృషిచేస్తానని చెప్పారు. అనంతరం 18వవార్డుకే చెందిన చేనేత ప్రముఖులు నీలి నాగమల్లేశ్వరరావు, కుర్నెల్ల శ్రీను, కొల్లి కోటయ్య నివాసాలకు వెళ్లి మర్యాదవూర్వకంగా కలుసుకున్నారు.

***పనుల్లేక పస్తులుంటున్నాం : కార్మికుల ఆవేదన***

ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. జగన్ ప్రభుత్వం వచ్చాక ఇసుక అందుబాటులో లేకపోవడంతో పనులు లేవని, అమరావతి నిర్మాణం నిలిచిపోవడంతో తామంతా రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో అతి కష్టం మీద మూడురోజులు మాత్రమే పని దొరుకుతోందని, మిగిలిన రోజుల్లో పస్తులుండాల్సి వస్తోందని చెప్పారు. మీరు అధికారంలోకి వచ్చాక ఇసుక ధరలు తగ్గించాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అనారోగ్యానికి గురైన కార్మికులను ఆదుకునే నాథుడు లేడన్నారు. రోజువారీ ఖర్చులకోసం అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. ఒక పక్క పనుల్లేక ఇబ్బంది పడుతుంటే జగన్ పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు మోయలేని భారంగా మారాయని తెలిపారు. లోకేష్ స్పందిస్తూ భవన నిర్మాణ కార్మికులు ధైర్యంగా ఉండాలని, రాబోయే ప్రభుత్వం కార్మికులను అన్ని విధాల అండగా నిలుస్తుందని అన్నారు. జగనోరా వైరస్ ను ఓటు ద్వారా తరిమికొడితేనే కార్మికులకు మళ్లీ చేతినిండా పని దొరుకుతుందని చెప్పారు. కార్మికులు, పేదలను కష్టాలనుంచి గట్టెక్కించేందుకే చంద్రబాబానాయుడు సూపర్-6 పథకాలను ప్రకటించారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన ఇసుక పాలసీని అమలుచేస్తామని, అమరావతి పనులు కొనసాగించి నిర్మాణరంగానికి గత వైభవం చేకూరుస్తామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

# పొత్తుల ముఠాతో యుద్ధం చేస్తున్నాం



**● పేదల రక్తం పీల్చే పసుపుపతిని ఎవరూ నమ్మొద్దు ● 2014లో ఈ పసుపుపతి మూడు పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడు ● కుర్చీ కోసం పసుపుపతి నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతున్నాడు ● ఇప్పుడు మరోసారి ఇదే డ్రామా చేస్తున్నారు ● పేదల రక్తం పీల్చేందుకు వస్తున్న ఈ పసుపుపతిని నమ్మకండి ● మదనపల్లె బహిరంగ సభలో సీఎం జగన్**

అన్నమయ్య జిల్లా నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికారం కోసం చంద్రబాబు పసువుపతిగా మారాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అరుంధతి సినిమాలో పశుపతిలా చంద్రబాబు బయటకొచ్చారని మండిపడ్డారు. పసువుపతి అయిదేళ్ల తరువాత వచ్చి వదల బొమ్మాళి అంటున్నారని దుయ్యబట్టారు. కుర్చీ కోసం పసువుపతి నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఆరో రోజు దిగ్విజయంగా కొనసాగుతోంది. అన్నమయ్య జిల్లాలో దారిపొడవునా సీఎం జగన్‌ను జనం నీరాజనాలు పలికారు. మంగళవారం మదనపల్లె బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ 2014లో ఈ పసువుపతి మూడు పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడని ప్రస్తావించారు. ముగ్గురి ఫొటోలతో ఉన్న హామీల పత్రాలను ఇంటింటికి పంపించారని, ఆ హామీలను ఒక్కటేనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ఇప్పుడు మరోసారి ఇదే డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.

***అన్నమయ్య జిల్లాలో సీఎం జగన్ కు జన నిరాజనాలు :*** వుసువు పతి ఐదేళ్ల తర్వాత లేచి వచ్చి వదల బొమ్మాళి వదల అంటూ పేదల రక్తం పీల్చేందుకు వస్తున్నాడు, కుర్చీ కోసం ఈ వుసువు పతి నోటకి వచ్చిన అబద్ధాలు చెబుతాడు. జగన్ ను నేరుగా దాడి చేయలేక అవ్వతాతలను ఇబ్బంది పెడుతున్నారు. పెత్తందారి భావజాలన్ని మరోసారి నిరూపించుకున్నారు. మదనపల్లిలో అన్నమయ్యజిల్లాలో ఇక్కడ కనిపిస్తా ఉన్న అభిమానం, జనసముద్రాన్నితలపిస్తా ఉంది. మళ్లీ మనందరి ప్రభుత్వం ఇంటి ఇంటికి మంచి చేస్తు ఉండాలనే ఆకాంక్షతో పేదల వ్యతిరేకులను, పెత్తందారులను, ప్రతిపక్ష కూటమి ఒడించాలని వచ్చిన నా ఆత్మ బంధువుల జన సముద్రం ఇది. ఈ చిరునవ్వుల మధ్య మీ ఆత్మవిశ్వాసం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది, ఇది చూస్తుంటే మరో ఆరువారాల్లో జరిగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో పేదల పక్షాన, పేదల భవిష్యత్తు కోసం గొప్ప గెలువు కళ్ల ముందే కనిపిస్తుంది మీ ఉత్సాహం మధ్య పేదవారి కోసం జరగబోయే ఈ యుద్ధంలో గెలువు కోసం నేను సిద్ధం.. మీరంతా కూడా సిద్ధమేనా? ఇంటి ఇంటి అభివృద్ధిని, ప్రతి ఊరి అభివృద్ధి, అవ్వాతాతల సంక్షేమాన్ని, పిల్లల భవిష్యత్తుని కాపాడుకునేందుకు మీరంతా సిద్ధమే. ప్రతి ఇంటికి మంచి చేశాం. 175175 ఎమ్మెల్యే స్థానాలు, 2525 స్థానాలు గెలుచుకునేందుకు మీరంతా సిద్ధమేనా!. 2019లో దేవుడు, మీరు ఇచ్చిన చారిత్రక తీర్పు తర్వాత మేనిఫేస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని, మేనిఫేస్టోని ఒక ఖురాన్ గా, బైబిల్ గా, భగవద్గీతగా భవిస్తు నేరవేర్చిన ప్రభుత్వంగా ప్రజలను ఒటు అడిగేందుకు అడుగులు వేశామంటే, విశ్వనీయతకు నిజమైన అర్థం ఇది. ఐదేళ్లు మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అందించిన తర్వాత, నేడు మీ ముందు నిలబడి సగర్వంగా సవినయంగా చెప్పగలగుతున్నందుకు నిజంగా చాలా సంతోషంగా ఉంది. ఇవాళ్ల ఈ రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా కూడా, నా దగ్గర నుంచి మన పార్టీ కార్యకర్తలు కానీ, నాయకులు కానీ, మన అభిమానులు కానీ, మన వాలంటీర్లు కానీ ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన 58 నెలల్లో మీకు మంచి జరిగి ఉంటే మీ జగన్ కు, మన ప్రభుత్వానికి, వైయస్ఆర్సీపీ ప్రభుత్వానికి అండగా తోడుగా నిలబడండి అని ఆత్మ విశ్వాసంతో అడగగులుగుతున్నారంటే మీ చల్లని దీవెనలతో ప్రతి గ్రామానికి మంచి చేయబట్టే. ఎన్నికలు వస్తున్నాయి అంటే, ప్రతిపక్షాలు విడి విడిగా రాలేపోతున్నారు. అధికారంకోసం గుంవులుగా తోడేళ్ళుగా జెండాలు జత కట్టి అబద్ధాలతో వస్తున్నారు. జెండాల జతకట్టడమే వారి పని, ప్రజల గుండెల్లో గుడి కట్టడమే మీ జగనే చేసిన పని. ఇంత మంచి చేశాము కాబట్టే ప్రతి గుండెల్లో మీ జగన్ ఉన్నడు, అందుకే ఒక్కడి మీద ఎంతమంది దాడి చేస్తున్నారో చూడండి, పచ్చమీడియా, దత్తపుత్రుడు, బీజేబీ, కాంగ్రెస్, కుట్రకుతంతాలతో ఇంత మంది ఏకమవుతున్నారంటే ఆలోచన చేయండి.. మీ జగన్ ప్రతి ఇంటికి మంచి చేయకపోయి ఉంటే, ఇన్ని కుట్రలు, ఇన్ని జెండాలు జత కట్టి రావటానికి కారణమేంటి. వాళ్లందరికి తెలియాని విషయం ఒకటి ఉంది. 99 మార్కులు తెచ్చుకున్న స్టూడెంట్ పరీక్షలకు భయపడతారా.. గతంలో వారు పరీక్షలు రాసినప్పుడు 10మార్కులు కూడా తెచ్చుకోని వారు పరీక్ష పాస్ అవుతారా. కనీసం 10శాతం మంచి చేయని బాబు, ఆయన కూటమీ మీ బిడ్డ ముందు నిలబడుతుందా? విలువలు, విశ్వనీయత లేని ఇలాంటి వారితో 30 పార్టీలు కలిసి వచ్చిన, ఇలాంటి పొత్తులు చూసి మన అభిమానులు, మన నాయకులు, మన వాలంటీర్లు, మనం మంచి చేసిన ఇళ్లలోని ఏ ఒక్కరైన భయపడతారా? ఎవరు భయపడరు. మీకు చెబుతున్న సమాధానం. మేమంతా సిద్ధం. ఐదేళ్ల పాలన తర్వాత జరుగుతున్న ఈ యుద్ధానకి ఎలా సిద్ధమైయ్యాము అంటే, కారణం.. ఇంటి ఇంటికి అందితేనే సంక్షేమమని చూపించాం కాబట్టి, గ్రామానికి మంచి చేసి చూపించాం కాబట్టి, మంచి చేసే ప్రక్రియలో ఎక్కడ కులం చూడలేదు, మతం, రాజకీయాలు, పార్టీలు చూడలేదు.. అర్హతే ప్రామాణికంగా మంచి చేశాం.

# కాంగ్రెస్ మేనిఫెస్టోలో కళాశాలల సమస్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్,డిగ్రీ కళాశాలల సమస్యలన్నింటినీ మేనిఫెస్టో కమిటీ తో చర్చించి ప్రభుత్వ పరంగా పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి,జాతీయ మానిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గాంధీభవన్ లోని మీటింగ్ హాల్ లో రాష్ట్ర తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల ల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన టిపిజెఎంఎ, టిపిడిఎంఎ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో టిపిసిసి మేధావుల ఫోరం చైర్మెన్ శ్యాంమోహన్,మాజీ ఎమ్మెల్సీ కమలాకర్,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్,పఫెసర్ జానయ్య, తదితరులు పాల్గొన్నారు సమావేశంలో జూనియర్ కళాశాల ల సమస్యలను రాష్ట్ర టిపిజెఎంఎ అధ్యక్షులు గౌరి సతీష్,ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర టిపిడిఎంఎ అధ్యక్షులు బాలక్రిష్ణా రెడ్డి లు సవివరంగా వివరించారు. అనంతరం సమస్యలను మంత్రి శ్రీధర్ బాబుకు నివేదించారు. విద్యారంగం గత తొమ్మిది సంవత్సరాలుగా ఎలాంటి సమీక్షలు లేకుండా విస్మరించబడిం దని,ప్రజాపాలన ను అందిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం మీ సమస్యల న్నింటినీ కూలంకషంగా పరిశీలించి,మీ అందరి భాగస్వామ్యంతో సమీక్షించి పరిష్కరించేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు.

# పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

## కెసిఆర్ పాలనలో అంతా డొల్లతనమే

- జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ వేదికగా విడుదల
- రాష్ట్రం కాంగ్రెస్‌కు, సోనియమ్మకు ప్రత్యేకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఈ నెల 6న తెలంగాణ జన జాతర సభ నిర్వహించనున్నామని, జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ వేదికగా విడుదల కాబోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రత్యేకం అని, తెలంగాణకు సోనియమ్మ కుటుంబం మరీ ప్రత్యేకం అన్నారు. తుక్కుగూడ లో ఏర్పాట్ల ను మంగళవారం పరిశీలించారు. ఆనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలన లో వందేళ్ల విధ్వంసం జరిగింది అని, సెప్టెంబర్ 17 న 2023లో ఆరు గ్యారంటీలను సోనియమ్మ విడుదల చేశారన్నారు. సోనియమ్మపై అభిమానంతో ప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు.. మిగతా హామీల ను ఎన్నికల కోడ్ తరువాత వందశాతం అమలు చేస్తాం అని చెప్పారు .

సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసి తీరుతాం, ఇప్పుడు ఇదే వేదికగా జాతీయ స్థాయి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసుకోబోతున్నాం అని ఆయన పేర్కొన్నారు. జాతీయ కార్యాచరణ ఇక్కడి నుంచే పిలువునివ్వడం అంటే మా కార్యకర్త కష్టాన్ని అధిష్టానం గుర్తించినట్లు.ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకు రాష్ట్రం నలుమూలల నుంచి జనజాతర సభకు తరలి రావాలి.ఆడబిడ్డలు పెద్ద సంఖ్యలో సభకు తరలి వచ్చి ఆశీర్వదించండి అని కోరారు.

**కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్:** కేసీఆర్ పొలం బాట పట్టడం సంతోషం అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. పదేళ్ల తరువాత తెలంగాణ రైతులున్నారని కేసీఆర్ కు గుర్తొచ్చినందుకు సంతోషం అని చెప్పారు. అధికారం పోకుండా ఉండి ఉంటే.. కిందపడి గాయం కాకుండా ఉంటే.. కూతురు జైలుకు వెళ్లకపోయి ఉంటే ఆయన ఎవరికీ దొరికే వారు కాదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని కేసీఆర్ అంటుండు.మేం అధికారంలోకి వచ్చిందే చలి కాలంలో.వర్షాకాలంలో అధికారంలో ఉన్నది వాళ్లే.కేసీఆర్ పాపాలకు వరుణ దేవుడు కూడా భయపడి పారిపోయాడు.కేసీఆర్.. నువ్వు చేసిన పాపాలను మాపై రుద్దాలని చూడొద్దు.మీ పాలనలో 20రోజులు వానలు పడకపోవడం వల్లే 24లో కరువు వచ్చింది.64లక్షల 75 వేల 581 మంది రైతు ఖాతాల్లో మా ప్రభుత్వం రైతు బంధు వేసింది. ఇంకా మిగిలింది 4 లక్షల ఖాతాలు మాత్రమే.ఎన్నికల కోడ్ ముగియగానే మిగతా రైతులకు రైతు బంధు చెల్లిస్తాం. మేం చెప్పిన లెక్కలు తప్పని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం. మేం చెప్పిన లెక్కలు వాస్తవమైతే తెలంగాణ రైతులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ పర్యటించిన రోజు సూర్యాపేటలో 30 సెకన్లు కూడా కరెంటు పోలేదు. సూర్యాపేట ప్రెస్ మీట్ లో కేసీఆర్ మైక్ జనరేటర్ కు కనెక్ట్ అయి ఉంది. నీ జనరేటర్ లో ఎవడు వుల్ల పెట్టాడో ఎవరికి తెలుసు. మీ పార్టీ ఖాతాలో 1500 కోట్లు ఉన్నాయి.

ఆ పాపవు సొమ్ము నుంచి 100 కోట్లు రైతులకు ఇచ్చి ఉంటే నీవు చేసిన పాపం కొంతైనా తగ్గేది. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కేసీఆర్ నక్కజిత్తుల వేషాలు. పొగ పెట్టగానే కలుగులోంచి ఎలుకలు బయటకు వచ్చినట్లు, ఎన్నికలు అనే పొగ పెట్టడంతో కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చాడు. ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూసి కేసీఆర్ నిప్పులు పోసుకుంటున్నారు. కేసీఆర్ పర్యటన చూస్తోంటే వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళ్లినట్లుంది. కేసీఆర్ రద్దైన వెయ్యి రూపాయల నోటు లాంటి వారు. ప్రతీ వారం కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత నేరవేర్చాలి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం. జూన్ 9న ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తుంది. రాంలీలా మైదానంలో ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులే. రేవంత్ రెడ్డి ఎక్కడ నిద్రపోతున్నావని కేసీఆర్ అంటుండు. రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ లోనో.. సినిమా వాళ్ల గెస్ట్ హౌసుల్లోనో పడుకోవడంలేదని కేసీఆర్ గ్రహించాలి. కేసీఆర్ , కేటీఆర్ వాళ్ల బాస్ మోదీ గెలవాలని.. కాంగ్రెస్ కు 40 రావాలని కోరుకుంటున్నారు.. కేసీఆర్ కు 48 గంటల సమయం ఇస్తున్నా. చనిపోయిన 200 మంది రైతుల వివరాలు ప్రభుత్వానికి ఇవ్వండి. నిజంగా రైతులు చనిపోయి ఉంటే వారిని ఆదుకునే బాధ్యత మాదిఅని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ సెక్యులర్ పార్టీ

- రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమే
- లోక్‌సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి అయిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలి
- మల్కాజిగిరిలో మనకు బీజేపీతోనే పోటీ అన్న కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం పక్కా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ విషయంపై ఆయన ఎందుకు స్పందించడం లేదు? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి జేబుదొంగల మాదిరి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతాడంట. మెడలో పేగులు వేసుకొని తిరిగేవాడు ముఖ్యమంత్రా? అని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొడితే మానవబాంబు అవుతానని అంటున్నాడు కానీ మాకు ఆ అవసరం లేదని ఆయన పక్కనే నల్గొండ, ఖమ్మం మానవబాంబులే కూలగొడతాయని హెచ్చరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అయిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని కోరుకుంటున్నామన్నారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలనీ నెరవేర్చాలన్నారు. రుణమాఫీ చేస్తా అన్న పొంకనాల రెడ్డి రేవంత్ రెడ్డి ఎక్కడ? అని ఎద్దేవా చేశారు. రుణమాఫీ అయినవాళ్లు కాంగ్రెస్కు ఓటు వేయండి మిగతావాళ్లు బీఆర్ఎస్ వేయాలని కోరారు. మహిళలకు రూ.2500 ఇస్తానని చెప్పాడని... కానీ ఎవరికైనా వచ్చాయా? అని ప్రశ్నించారు. రైతులు, ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని... రాష్ట్రంలో ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేదన్నారు..ఏప్రిల్ 1న గ్రూప్ 2 నోటిఫికేషన్ అన్నాడని.. అది కూడా ఇవ్వలేదన్నారు. అప్పుడే కరెంట్ కోతలు మొదలయ్యాయని బావుల వద్ద పడుకునే రోజులు మళ్లీ వచ్చాయన్నారు. ప్రజలు మోసపోవాలనే కోరుకుంటారని రేవంత్ రెడ్డి ముందే చెప్పాడని... కానీ మనమే తప్పు చేశామన్నారు. మనం చేసిన మంచి పనులను చెప్పుకునేంతగా చెప్పుకోలేదన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పు జరగకుండా చూసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. ఉద్యోగాలు కాదు... ఉద్యోగాలు ఇచ్చే వాళ్లు కావాలని అందరికి తెలియజెప్పాలన్నారు. ఎవరికి వారే అభ్యర్థిగా భావించి కష్టపడి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని పిలువునిచ్చారు.

**మనకు బీజేపీతోనే పోటీ:** మల్కాజ్గిరి పార్లమెంట్లో మనకు పోటీ కాంగ్రెస్తో కాదు బీజేపీతోనే అన్నారు. మల్లారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి ఎన్నో రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన నియోజకవర్గంలో 10 మున్సిపాలిటీలు ఉంటే అన్నింటికి అన్నీ గెలిచారన్నారు. మేడ్చల్లో బీఆర్ఎస్ బలమేందో తెలిసిపోయిందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సామాజిక సేవలు చేస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్లోని ప్రజలతో కలిసి మెలిసి ఉన్నారన్నారు. మనకు కాంగ్రెస్తో పోటీ లేదు... కేవలం డమ్మీ అభ్యర్థిని మన ప్రాంతంతో సంబంధంలేని వ్యక్తిని నిలబెట్టారన్నారు. చేవెళ్లలో రిజెక్ట్ చేస్తే ఇక్కడ బలవంతంగా నిలబెట్టారన్నారు.

# కేసీఆర్‌కు షాక్

## కల్వకుంట్ల కుటుంబంలో మరొకరు అరెస్ట్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :లోక్సభ ఎన్నికలకు గడువు సమీపిస్తోన్న కొద్దీ తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. 17 లోక్సభ నియోజకవర్గాలకు మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల కమిషన్. ఒకే విడతలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడుతాయి. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి అన్ని కోణాల నుంచీ ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అటు వలసలు, ఇటు అరెస్టులు ఆ పార్టీని చుట్టుముట్టాయి. ఉక్కిరిబిక్కిరి చేస్తోన్నాయి. సీనియర్ నాయకులు, సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం కేసీఆర్, ఆయన పార్టీకి గుడ్బై చెబుతున్నారు. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే ఆయన కుమార్తె, బీఆర్ఎస్ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్కు పాల్పడినట్లు ఆరోపణలను ఎదుర్కొంటోన్నారామె. ప్రస్తుతం దేశ రాజధానిలోని తీహార్ జైలులో ఉంటూ ఈడీ విచారణకు హాజరవుతున్నారు. అదే సమయంలో- కల్వకుంట్ల కుటుంబానికే చెందిన మరొకరు అరెస్ట్ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కేసీఆర్ అన్న కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వరరావు అలియాస్ కన్నారావు అరెస్ట్ అయ్యారు. ఆదిభట్ల పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ నుంచి బయటపడటానికి ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్ను కోర్టు కొట్టివేసింది. హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడ వద్ద రెండెకరాల స్థలాన్ని కబ్జా చేయడానికి కన్నారావు ప్రయత్నించినట్లు ఫిర్యాదులు అందడంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు మరో 38 మందిపై భూకబ్జా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. వారి



పేర్లను ఎఫ్ఐఆర్లో చేర్చినట్లు చెబుతున్నారు. ఆయనపై ఐపీసీ సెక్షన్లు 307, 447, 427, 436, 148, 149 కింద ఆదిభట్ల పోలీసులు ఈ కేసు నమోదు చేశారని సమాచారం. ముందస్తు బెయిల్ కోసం కన్నారావు చేసిన ప్రయత్నాలు కూడా విఫలం అయ్యాయి. ఆయనకు బెయిల్ మంజూరు చేయడానికి కోర్టు అంగీకరించలేదు.

# అన్నదాత పక్షపాతి కేసీఆర్

- నీటి యాజమాన్య పద్ధతులు తెలవని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తీవ్ర కష్టనష్టాలలో ఉన్న రైతన్నలతో కలిసి బీఆర్ఆర్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వారి న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.దండుగ అనుకున్న వ్యవసాయాన్ని ఆచరణలో పండుగ చేసి నిరూపించిన గొప్ప పాలనాదక్షులు, నాయకులు కేసీఆర్ అని ఆయన కొనియాడారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు తాతా మధు,రేగా కాంతారావు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,తాటి వెంకటేశ్వర్లు,మెచ్చా నాగేశ్వరరావు తదితరులతో



కలిసి ములకలపల్లి మండలం సర్పావురంలో మంగళవారం జరిగిన ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఇప్పటి పాలకులకు నీటి యాజమాన్య పద్ధతులు తెలియక సకాలంలో సాగునీరందిక పంటలు ఎండిపోవడానికి ప్రధాన కారకులయ్యారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన విషయాన్ని గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పాలకులు ఆచరణలో అమలు చేయలేకపోతున్నారని నిశితంగా దుయ్యబట్టారు.

తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన,ప్రజల న్యాయమైన హక్కుల కోసం లోకసభలో నిరంతరం గొంతువిప్పే నామ నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం నుంచి తిరిగి పోటీ చేస్తున్నారని, మనమందరం మరింత ఐకమత్యంతో భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామని ఎంపీ రవిచంద్ర పిలువునిచ్చారు.నామతో పాటు తెలంగాణలోని 10నుంచి 12సీట్లలో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమైందని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.

ఈ సమావేశంలో జెడ్పీటీసీలు వెంకట్ రెడ్డి,నాగమణి, ఎంపీపీలు శ్రీరామమూర్తి,మల్లె నాగమణి, పలువురు ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, నాయకులు, ప్రముఖులు, గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జై తెలంగాణ జైజై తెలంగాణ,వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి వర్ధిల్లాలి,జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్,కారు గుర్తుకే మన ఓటు,గెలిపిద్దాం గెలిపిద్దాం టీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపిద్దాంఅనే నినాదాలు హోరెత్తాయి.

# దశాబ్దాల సమస్యకు పరిష్కారం

- అయోధ్య సమస్య పరిష్కరించిన ఘనత మోడీదే
- రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలిచి మోడీ మూడోసారి ప్రధాని ఖాయం
- మల్కాజ్‌గిరిలో గెలిపించాలని ఈటల రాజేందర్ ఓటర్లకు విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిది: దేశంలో అతిపెద్ద పార్లమెంటరీ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి తనను గెలిపించాలని మల్కాజ్ గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కోనాయిపల్లి గ్రామవాసుల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు సంపాదించింది. బస్సులలో ఉచిత ప్రయాణం తప్ప ఇప్పటి వరకూ ఏ మహిళకూ మహాలక్ష్మీ పథకం ద్వారా రెండువేల ఐదువందల రూపాయల సాయం అందలేదన్నారు. ఏ రైతుకూ రుణమాఫీ జరగలేదు. ఆటో వాళ్లకు పన్నెండు వేల రూపాయల సాయం అందలేదు. ఇప్పటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచిపోయింది. అసెంబ్లీ ఎన్నికల ముందు బ్యాంకుల్లో రుణాలు లేని రైతులు వెంటనే రుణాలు తీసుకోమని, తమ ప్రభుత్వం రాగానే రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి హామీలు గుప్పించాడు. కానీ ఇంతవరకూ ప్రజలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదు. ఇప్పటికే మీకు చెప్పే మాటలకు, చేతలకు ఉన్న తేడా అర్థమయ్యే ఉంటుంది.కానీ బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు. 12 కోట్ల టాయిలెట్లు నిర్మించి, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడారు ప్రధాని మోదీ. కరోనా మహమ్మారి కాలంలో ప్రతీ ఒక్కరికీ తిండికి లోటు లేకుండా మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యం ఇచ్చారు మోదీ. రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజానీకానికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇప్పించారు మోదీ. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఉచితంగా కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేయలేకపోయాయి. అలాంటిది మనదేశం ఇతర దేశాలకు కూడా కరోనా వ్యాక్సిన్స్ అందించి ఆదుకుంది. గతంలో బ్యాంకులంటే తెలియని పేద ప్రజానీకానికి కూడా జన్ ధన్ ఖాతాల ద్వారా జీరో బ్యాలెన్స్ ఎకౌంట్లు ఓపెన్ చేయించారు ప్రధాని మోదీ. నేడు ప్రతీ చిన్న వ్యాపారులు కూడా డిజిటల్ పద్ధతిలో ఫోన్పే ద్వారా సులువుగా డబ్బు ట్రాన్స్ఫర్లు చేసుకుంటున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో వారినీ నిందితులుగా చేర్చాలి

- కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్, వెంకట్రామిరెడ్డి పేర్లనూ కేసులో చేర్చాలని డిమాండ్
- 2014 నుంచే విచారణ చేపట్టాలన్న రఘునందన్
- కోమటిరెడ్డి రాజగోపాలడ్డి ఎందుకు ఫిర్యాదు చేయలేదని రఘునందన్ రావు ప్రశ్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్రావు, కేటీఆర్, వెంకట్రామిరెడ్డి పేర్లనూ నిందితులుగా చేర్చాలని బీజేపీ నేత రఘునందన్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో రఘునందన్ మాట్లాడారు.

ఈ అంశంలో హరీశ్రావు నాటకాలను ప్రజలు నమ్మబోరని ఆయన వ్యాఖ్యానించారు. అసలు ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై 2014 నుంచే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో రూ.3.5 కోట్లు పట్టుకున్నా.. నాటి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాలడ్డి ఎందుకు ఫిర్యాదు చేయలేదని రఘునందన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఐపీఎస్ అధికారి స్టీఫెన్ రవీంద్ర చెప్పిన రూ. 30 కోట్లు ఎక్కడికి పోయాయని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తాను చేసిన ఫిర్యాదుపై పోలీసులు, ఉన్నతాధికారులు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు.

# కాంగ్రెస్ పార్టీనే మాదిగలకు న్యాయం చేయాలి

- హైకమాండ్ టికెట్ ఇస్తుందన్న నమ్మకం ఉంది
- ఏప్రిల్ 14న నిర్వహించే బ్లూ షర్ట్స్-బ్లూ మార్చ్‌కి కమిటీ నియామకం
- మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకపోవడం బాధాకరం
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు అధికార కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు.ఈ విధంగా మాదిగల నాయకత్వాన్ని బలపరచని కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగ సమాజం దూరమయ్యే అవకాశం ఉందని, మాదిగ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీ వెంటే ఉండాలంటే మాదిగలకు ప్రభుత్వంలో, పార్టీలో సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పై ఎంతైనా ఉందని అన్నారు. హైదరాబాదులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ సామాజిక వర్గానికి సముచితమైన ప్రాధాన్యత ఇవ్వాల్సిన చారిత్రాత్మకమైన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ టికెట్ కాంగ్రెస్ పార్టీ నాకే కేటాయిస్తుంది అనీ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ధీమా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 14న నిర్వహించే బ్లూ షర్ట్స్-బ్లూ మార్చ్ కి కమిటీ నియామకం భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి



సంవత్సరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిపే బ్లూ షర్ట్స్ బ్లూ మార్చ్ కార్యక్రమానికి కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బ్లూ షర్ట్స్ బ్లూ మార్చ్ కన్వీనర్ గా అంబేద్కర్ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు , మహిళా కన్వీనర్ గా కోటగిరి ఉషారాణి,కమిటీ సమన్వయకర్తలుగా తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య మాదిగ,మా మహా ఎంఆర్పిఎస్ నుండి ముత్యపాక నరసింహారావు, ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రహీం , బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనాథ్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి జోగారావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బొర్రెల్లి సురేష్, తెలంగాణ దళిత దండు ఉపాధ్యక్షులు మొగులయ్య,అదేవిధంగా ఈ కార్యక్రమంలో రవి కిరణ్, నక్క మహేష్, దేవరకొండ నరేష్, ఇతరులు పాల్గొన్నారు.

Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిల నుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **10.04.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 15.04.2024,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 56-11-4, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, బందర్ రోడ్, విజయవాడ-పటమట, కృష్ణా-520010 (కృష్ణా జిల్లా) (9017)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అవనిగడ్డ-(AP)(2511)- MHL- 1012, భవానీపురం- హైదరాబాద్ రోడ్డు(4150)- MML- 1328, గుడివాడ(0711)- MSL- 14445, 14447, ఇబ్రహీంపట్నం(AP)(2048)- MSL- 32943, జగ్గయ్యపేట(1023)- MHL- 1494, MSL- 11195, 11264, కంచికచెర్ల -(AP)(2656)- MHL- 1741, 1745, MSL- 13269, మచిలీపట్నం(1347)- AFL- 482, MSL- 23340, నందిగామ - (AP)(3753)- MHL- 2609, 2756, MSL- 24243, 24584, 24646, 24734, విజయవాడ - కేదారేశ్వరపేట(3829)- MBL- 5255, MSL- 29098, విజయవాడ - కృష్ణ లంక(3667)- MHL- 3808, విజయవాడ -M G దారి(1647)- MHL- 2674, విజయవాడ-గమయ తోప్పు(2118)- MHL- 3213, 3214,విజయవాడ-రామవరప్పాడ్(1454)- MSL- 40474, 40808, విజయవాడ వాడ -సింగ్ నగర్(1744)- MHL- 2878, 2896, MSL- 45189, 45212, 45240, 45279,

**2వ వేలం తేదీ : 15.04.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం: 22-4-23, లాలాపేట్, పాత బస్ స్టాండ్, నక్షత్ర ఫ్యాషన్స్ పక్కన, గుంటూర్-522003 (గుంటూర్ జిల్లా) (3489)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అమరావతి - (AP)(4548)- MSL- 7540, 7542, 7559, 7615, చిలకలూరి పేట(1059)- MSL- 32668, 33417, 33462, గుంటూరు - బృందావన్ గార్డెన్స్(4063)- MHL- 1976, MSL- 12667, గుంటూరు - నెహ్రూ నగర్ (AP)(3998)- MSL- 20613, గుంటూరు-ఏటుకూరు రోడ్డు(0637)- MSL- 35827, 36007, కాశిపాడు - (AP)(5093)- MHL- 853, MSL- 1410, 1438, సత్తెనపల్లి(0714)- MLM- 214, 215, MSL- 20641, 21100,

గమనిక:- వేలం వేసే తేదీ (10.04.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

Place : విజయవాడ
Date : 02.04.2024

దేశ సరిహద్దుల్లో శత్రు సైన్యం, చొరబాటు దారులు, ఉగ్రవాదుల చొరబాట్లను నిరోధించడానికి రక్షణశాఖ వినియోగించే విచక్షణారహిత, ప్రమాదకర, ప్రాణాంతక ఆయుధాలుగా మందుపాతరలకు పేరుంది. మందుపాతరల విధ్వంసానికి శత్రువులు మాత్రమే కాకుండా సామాన్య అమాయక ప్రజలు, సైనికులు కూడా ప్రాణాలు కోల్పోవడం, గాయపడడం, జీవనోపాధులను కోల్పోవడం అనాదిగా జరుగుతున్నది. గత రెండు దశాబ్దాలుగా "యూఎన్ మైన్స్ ఆక్షన్ సర్వీసెస్"విభాగం సామాన్య ప్రజలకు, పీస్‌కీపర్స్, హెల్పర్స్, గాయపడిన అభాగ్యులకు అవగాహనతో పాటు సహాయాన్ని అందజేస్తున్నది. మందుపాతరల భయంకర విధ్వంసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గాయపడిన లేదా చనిపోయిన కుటుంబాలకు చేయూతను ఇవ్వడాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో 2005లో ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానించి ప్రతి ఏట 04 ఏప్రిల్‌న ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ మందుపాతరల అవగాహన దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ మైన్ అవేర్‌నెస్"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది అంతర్జాతీయ మందుపాతరల అవగాహన దినం-2024 నినాదంగా "ప్రొటెక్టింగ్ లైవ్స్, బిల్డింగ్ పీస్" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు.

## జీవనోపాధులను హరిస్తున్న మందుపాతరలు !

యుద్ధ సమయాల్లో పాతిన మందుపాతరల వల్ల అక్కడి ప్రజలు కాలు మోపలేక, జీవనోపాధ సాగించలేక నరకయాతన పడుతున్నారు. ముఖ్యంగా దేశ సరిహద్దులు, ప్రచ్ఛన్న యుద్ధ సమయాల్లో ఆయా దేశాల సైనికులు శత్రుమూకలను మట్టుపెట్టడానికి మందుపాతరలు అమర్చడం దశాబ్దాలుగా కొనసాగుతున్నది. అవసరం లేని మందుపాతరలను తొలగించడం, గాయపడిన /ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు చేయూత ఇవ్వడం, సామావదన్య పౌరసమాజానికి మందుపాతరల పట్ల అవగాహన కల్పించడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతున్నది. మందుపాతరల పాతిన ప్రదేశాలు వ్యవసాయానికి, ఆవాసాలు ఏర్పరచుకోవడానికి, జీవనోపాధులు సాగించడానికి వీలు కాదని మనకు తెలుసు. ఆ ప్రదేశాల ప్రజలు/పిల్లలు కాలు కదపడానికి, నేలను వినియోగించుకోవడానికి భయపడుతుంటారు. ప్రపంచవ్యాప్తంగా 61 దేశాలు మందుపాతరలను వినియోగిస్తూ ఆయా ప్రదేశాల ప్రజల జీవితాలను, జీవనోపాధులను ప్రభావితం చేస్తున్నారు. 2016లో మందు-పాతరల పేలిన ఘటనల్లో 8,600 మంది ప్రాణాలు కోల్పోవడం, వేల మంది గాయపడడం నమోదు అయ్యింది. మందుపాతరలు అత్యధికంగా వినియోగించే దేశాల జాబితాలో ఈజిప్ట్, అఫ్ఘానిస్థాన్, సిరియా, అంగోల, కాంబోడియా, ఇరాక్, సోమాలియా, బోస్నియా, ఇథియోపియా, లిబియా, మొదాంబిక్, సూడాన్, ఇజ్రాయిల్, మయాన్మార్, రష్యా, బ్రెజిల్, ఉక్రెయిన్, కొలంబియా, కాంగో, యూకె, సౌథ్ ఆఫ్రికా, యూఎస్‌లు ఉన్నాయి.

పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ భూముల రక్షణ, ఆవాసాల శాంతి, అభివృద్ధి బాటన నడవడం, ప్రాణాలు కోల్పోయిన/గాయపడిన కుటుంబాలకు చేయూత ఇవ్వడం, ప్రజలను రక్షించుకోవడం లాంటి చర్యలను తీసుకుంటూ మందుపాతరల విధ్వంసాన్ని పరిమితం చేద్దాం, ప్రజల ప్రాణాలను కాపాడుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కూటమి విజయానికి బీటలు వేస్తున్న నిరసన స్వరాలు

- స్వయంకృతాపరాధంతో తడబడుతున్న టీడీపీ
- చంద్రబాబు అపరచాణక్యంపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- రోడ్డెక్కి నిరసన తెలుపుతున్న మండల ఇన్చార్జిలు, నాయకులు
- జనసేనలో పెచ్చురిల్లుతున్న అసమ్మతి స్వరం
- తప్పటగులు సరిచేసుకుంటున్న వైసీపీ

టి.వి.ఆర్. మూర్తి
9441567516



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమయం ఆసన్నమవుతున్న తరుణంలో ఎన్డీయే కూటమిలో జడలువిప్పుతున్న అసమ్మతి స్వరాలు కూటమి విజయానికి బీటలు వేస్తున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మరోసారి అధికారమే లక్ష్యంగా వైసీపీ అధినేత జగన్ పావులు కదుపుతుంటే, రాజకీయ అపరచాణుక్యునిగా పేరుగాంచిన టీడీపీ అధినేత స్వయంకృతాపరాధంతో తప్పటడుగులు వేస్తూ తడబడుతున్నట్లు పరిస్థితులు సుస్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్న చోట అభ్యర్థుల ఎంపికలో అతి జాగరూకతతో కూడిన నిర్లక్ష్యం దెబ్బతీస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాంతో తెలుగుదేశం పార్టీలో అసమ్మతి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. వేరొక వైపు ఎన్డీయే కూటమిలో భాగమైన జనసేనలో కూడా అసమ్మతి స్వరం ఊపందుకుంటుండటంతో మొదటికే మోసం కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. టీడీపీకి ఒకనాడు కంచుకోటగా వెలుగొందిన ఉత్తరాంధ్రలో ఆ పరిస్థితులు పునరావృతం అయ్యే అవకాశం కనిపిస్తున్నప్పటికీ, టీడీపీ అధిష్టానం అనాలోచిత నిర్ణయాలు వాటిని కాలదన్నేలా ఉన్నాయని ఆ పార్టీ నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. విజయనగరం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన చీపురుపల్లిలో టీడీపీ అసమ్మతి బట్టబయలైంది. చీపురుపల్లి అసెంబ్లీ టికెట్ ఆశించిన కిమిడి నాగార్జునకు అవకాశం దక్కకపోవడంతో ఆయన విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త పదవికి, చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పదవికి రాజీనామా చేశారు. ఆయనకు సంఘీభావంగా ఆ నియోజకవర్గ పరిధిలోని మండల ఇన్చార్జిలు, నాయకులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. నెల్లిమర్ల టికెట్ ను జనసేనకు కేటాయించడంతో గుర్రుగా ఉన్న టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు విజయనగరం ఎంపీ టికెట్ పై ఆశలు పెట్టుకున్నారు. అదికూడా దక్కకపోవడంతో నెల్లిమర్ల నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్నట్టు ప్రకటించారు. విజయనగరం జిల్లాలో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతి రాజు, పతివాడ నారాయణ స్వామి నాయుడు, కె.ఎ. నాయుడు, మీసాల గీత తదితరుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో ఆ పార్టీపై తీవ్ర ప్రభావం చూపనుంది. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం టికెట్ తనకు లభించకపోవడంతో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ తన అనుచరులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు టికెట్ తనకు కేటాయించకపోవడంతో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి వర్గం పెద్ద ఎత్తున నిరసన తెలిపింది. అవసరమైతే ఈశ్వరిని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దింపుతామని హెచ్చరించారు. గుంతకల్లు టికెట్ గుమ్మనూరు జయరాంకు కేటాయించడంతో అక్కడ మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ వర్గం పెద్దయెత్తున నిరసన తెలిపింది. వేరొక వైపు తనకు టికెట్ కేటాయించకపోవడంతో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహేంద్రవాడలో ఇంటిటికీ వెళ్లి 'న్యాయం కోసం నల్లమిల్లి' పేరిట ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. జనసేన పార్టీలో టికెట్ దక్కని నేతలు బహిరంగంగానే తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. టికెట్ దక్కని నేతలు ఒక్కొక్కరు ఆ పార్టీని వీడుతున్నారు. పవన్ వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు చేస్తూ జనసేన నాయకులు పార్టీ నుంచి బయటకు వచ్చేస్తున్నారు. పార్టీలో మొదటి నుంచి ఉన్న నాయకులకు సైతం టికెట్ దక్కడం లేదు. పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ టికెట్ దక్కకపోవడంతో కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్ధ సమయాన్ని, దనాన్ని వెచ్చించాను, నాకు పోటీ చేసే అవకాశం ఇవ్వలేదు, కనీసం పిలిచి మాట్లాడలేదంటూ తన బాధను బయటపెట్టారు. ఇప్పటికే పరుచూరి భాస్కరరావు జనసేన నుంచి బయటకు వచ్చేశారు. జనసేన కీలక నేతల్లో పితాని బాలకృష్ణ కూడా ఒకరు. ఆయన గత సార్వత్రిక ఎన్నికల్లో మామ్మిడివరం నియోజకవర్గం నుంచి జనసేన తరుఫున పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో మామ్మిడివరం టికెట్ పితానికే అంటూ గతంలో పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. దీంతో నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఆయనకు ఎన్నికల ముందు గట్టి షాక్ తగిలింది. పొత్తులో భాగంగా మామ్మిడివరం టికెట్ టీడీపీకి దక్కింది. ఆ పార్టీకి చెందిన దాట్ల బుచ్చిబాబును అసెంబ్లీ అభ్యర్థిగా ఖరారు చేయడంతో పితానికి నిరాశ ఎదురైంది. పవన్ కల్యాణ్ తనని మంత్రిని చేస్తానని హామీ ఇచ్చారని.. కానీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని పితాని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయన జనసేనను వీడాలని నిర్ణయించుకున్నారు. గత కొన్ని రోజులుగా జనసేనపై అసంతృప్తితో ఉన్న పితాని వైసీపీలో చేరడానికి సిద్ధమైయ్యారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డితో పితాని భేటీ అయ్యారు. ఆయన ఈ నెల 30న జగన్ సమక్షంలో వైసీపీలో చేరడానికి రెడీ అవుతున్నారు. ఆయనతో పాటు భారీ ఎత్తున జనసేన కార్యకర్తలు కూడా వైసీపీలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. వేరొక వైపు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు. సర్వేల్లో, ప్రజల్లో బలమున్న నేతలకే టికెట్లు కేటాయించారు. దాదాపు 50 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరించారు. మరికొందరికి స్థానచలనం కల్పించారు. మరోవైపు జగన్ ఓటమే లక్ష్యంగా ప్రతిపక్షాలు కూటమి కట్టగా.. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన వైసీపీదే గెలుపు అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం తమ దగ్గరున్న అన్ని అస్త్రాలను బయటకు తీస్తోంది అధికార పార్టీ. ఈ నేపథ్యంలో జగన్ ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. రాయలసీమలో వైసీపీ బలంగా కనిపిస్తున్నప్పటికీ .. కోస్తాతో పాటు ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కొంత ప్రతికూలత వ్యక్తం అవుతోంది. దీంతో ఆయా జిల్లా నేతలను పిలిచి వారితో సీఎం జగన్ నేరుగా మాట్లాడుతున్నారు. గత ఎన్నికల్లో మెజార్టీ తగ్గిన స్థానాలపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టిని సారించారు. 2019 ఎన్నికల్లో దాదాపు 44 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 10లోపు మెజార్టీ రావడం జరిగింది. ఈ 44స్థానాలను కాపాడుకోకపోతే అధికారానికి దూరం కావడం ఖాయమని జగన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఆ 44తో పాటు, మరికొన్ని నియోజకవర్గాలపై సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టినట్టుగా కనిపిస్తోంది. మొత్తం 68 నియోజకవర్గాలపై సీఎం జగన్ రివ్యూ నిర్వహించినట్టుగా సమాచారం అందుతోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆ నియోజకవర్గాల్లో తిరిగి విజయం సాధించడంతో పాటు, మెజార్టీ కూడా భారీగా రావాలని ఆ నియోజకవర్గ అభ్యర్థులకు జగన్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై నియోజకవర్గ పరిశీలకులతో మాట్లాడిన సీఎం జగన్..అక్కడ చేపట్టాల్సిన కార్యక్రమాలతో పాటు, పార్టీ బలోపేతం చేయడానికి సంబంధించిన అంశాల గురించి వారితో చర్చించినట్టుగా తెలుస్తోంది. అదేసమయంలో కూటమిలో చోటుచేసుకుంటున్న నిరసన స్వరాలను ఒక కంటితో కనిపెడుతూ, అందులో ఉన్న విజయావకాశాలను అందిపుచ్చుకొనే ప్రయత్నాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నట్లు సుస్పష్టం అవుతోంది.

# బహుజనులు ఎటువైపో తేల్చుకోవాల్సిన తరుణం ఇది

- ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో అదే సామాజిక వర్గం వారికి టికెట్లు
- ఐదు శాతం లోపు ఉన్న కమ్మ, రెడ్డి సామాజిక వర్గాలకు ఎక్కువ సీట్లు
- ఓట్లు కొల్లగొట్టడానికి ఓబీసీలు, మైనారిటీలకు ఎరలు
- బడుగు బలహీన వర్గాలు, ఆదివాసీలు మీ పల్లకీలు మోయడానికేనా?
- తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ల నియామకం

డా. యం. సురేష్ బాబు
9989988912



ఆచారం చెప్పిన హరిదాసు అదే కూటికి ఎగబడినట్లు, సాధారణ ఎన్నికలు నోటిఫికేషన్ జారీ అయింది, ఇప్పటికే అన్ని పార్టీల టికెట్ ఖరారైంది. వైఎస్ఆర్ పార్టీ రెడ్డి సామాజిక వర్గానికి ఎక్కువ సీట్లు కేటాయిస్తే , కేవలం రెండు శాతం ఉన్న కమ్మ సామాజిక వర్గానికి తెలుగుదేశం ముప్పై శాతం పైగా సీట్లు కేటాయించారు. డా బి ఆర్ అంబెడ్కర్ పుణ్యమా అని ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో అదే సామాజిక వర్గం వారికి టికెట్లు ఇచ్చారు. శ్లేష్మంలో పడ్డ ఈగలాగా వెనుకబడిన కులాలు, కాపులు, మైనారిటీల పరిస్థితి. దేశ వ్యాప్తంగా సామాజిక కుల గణన అనేది చేపడితే ఎవరు ఎక్కువగా నష్టపోతున్నారో తెలుస్తుంది. ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టడానికి ఓబీసీలను, మైనారిటీలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని ఒకరంటే, బీసీ కులాలంటే బ్యాక్వర్డ్ కమ్యూనిటీ కాదు బ్యాక్ బోన్ కమ్యూనిటీ అని ఇంకొకరు. ఓబిసిలల్లో రాజకీయ చైతన్యం లేకపోవడం ఉత్పత్తి కులాల వారు పలు విధాలుగా చీలిక పేలికలై ఉండటం సంఘటితంగా లేకపోవడం, ఆర్థికంగా సామాజికంగా బలంగా లేకపోవడం లాంటి బలహీనతలు అగ్రవర్ణాలకు బలంగా మారాయి. రాష్ట్రంలో నిరుద్యోగం, ఉపాధి లేక యువత తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. ప్రయివేటు కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున సహకారం అందిస్తూ విద్యా వ్యాపారాన్ని పోషిస్తూ బహుజనులకు విద్యను దూరం చేసి సర్వనాశనం చేశారు. సామాజిక చలనశీలత , సామూహిక సమీకరణ, సామాజిక ఉద్యమాల ప్రక్రియలు ముఖ్యమైన కొనసాగింపు అనుసంధానంతో సామాజిక పురోగతి సాధ్యపడుతుంది. కొన్ని సమయాల్లో, ఈ ప్రక్రియల్లో ఒకటి మరొకటి పొడిగింపుగా మారుతుంది లేదా మరొక దాని ఆవిర్భావానికి మార్గం సుగమం చేస్తుంది. సామాజిక పురోగతి యొక్క ప్రతిబింబ నిరంతర ప్రపంచీకరణ పెరుగుతున్న సామాజిక - సాంస్కృతిక విచ్ఛిత్తి నేపథ్యంలో భారతదేశంలో గ్రామీణ సమాజం సామాజిక చలనశీలత విభజన , మినహాయింపు ఆధిపత్యం , కొత్త ఆసక్తులు గుర్తింపుల ఉచ్చారణలు , సంఘర్షణలు, ప్రతిఘటన సామూహిక సమీకరణ అట్టడుగు మూలాల్లో సామాజిక ఉద్యమాల యొక్క కొత్త రూపాల యొక్క అభివ్యక్తి. కమ్మ, రెడ్డి కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలమైనవి. ఐదు శాతం లోపు జనాభా ఉన్న కమ్మ, రెడ్డి సామాజిక వర్గాలు రాజ్యాధికారాన్ని చేతిలో పెట్టుకుని, మిగిలిన సామాజిక వర్గాలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకున్నాయనేది వాస్తవం. బడుగు బలహీన వర్గాలు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలన్నీ తమ పల్లకీలు మోయడానికే ఉన్నట్టు అహంకారపూరితంగా వ్యవహరిస్తుండడం వల్లే సామాజిక సమగ్రత దూరమవుతున్నారనేది వాస్తవం. శాంతియుత వాతావరణంలో బతుకుతున్న రాష్ట్ర ప్రజలను మత, కుల గజ్జి కొలిమిలో లాగాలనే కుట్రలు జోరందుకున్నాయి. అధికారమే పరమావధిగా ప్రజలను వేరే చేసేందుకు విభజన రాజకీయాలు పాల్పడుతున్నారు. ఎలాగైనా సరే అధికార పీఠాన్ని అధిరోహించాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు చైతన్యంతో ఏకతాటిపై నడవాలి. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పూర్తి నిర్లక్ష్య ధోరణి లో ఉంది. దేశవ్యాప్తంగా ఒకే రకమైన అజెండాను అమలు చేయడానికి అణగారిన వర్గాలకు అన్యాయం చేయాలని చూస్తోంది. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయింది. తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అట్టడుగు స్థానానికి పడిపోయింది. దీనికి కారణం ఇప్పటికే మద్యం రేట్లు పెంచి లక్ష కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్మి పేద, మధ్యతరగతి జేబులు ఖాళీ చేశారు. పన్నులు, ధరలు, ఛార్జీలు పెంచి ప్రజల సంపాదన గుంజుకున్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేదు. రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో రాష్ట్రం నిలిచింది. 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయలేదు. ఏటా జనవరి 1వ తేదీన జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి చేయలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.47 వేల కోట్లు దారి మళ్లించారు. పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు పారిపోయాయి. ఈ కారణాల వల్ల రాష్ట్రంలో పేదరికం తారాస్థాయికి పెరిగింది. పేదిరకం లేని సమాజాన్ని స్థాపించాలన్న ఆశయానికి జగన్ రెడ్డి గండికొట్టారు. జగన్ రెడ్డిని గద్దె దింపి పేదరికం లేని సమాజం, ఆర్థిక అంతరాలు తగ్గించే పరిపాలన అందించడమే. ఎంతో ఆర్భాటంగా బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్ల పాలక మండళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి నాలుగు సంవత్సరాలవుతుంది. మొత్తం 139 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు సృష్టించి 728 చైర్మన్, డైరెక్టర్ల పదవులను ఎవరి కుల పరిధిలో వారికి ఇవ్వడం జరిగింది . బీసీ కులాల అభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రకటన గుప్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఆచరణలో ఈ కులాల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది. సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకు విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు-చేతివృత్తులు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారప డిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ-కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్-, ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులు మరుగున పడ్డాయి. జేసీబీలు, హిటాచీ మెషిన్ తో వడ్డెర బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు-సా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడంతో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు, హేర్ కటింగ్ సెలూన్ల రాకతో మంగళి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయలరీ షాపులతో విశ్వ బ్రాహ్మణుల వృత్తులు దెబ్బతిన్నాయి. నాలుగేళ్లుగా కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు. దీంతో దరఖాస్తు చేసుకోవడానికి లక్షల మంది ఎదురు చూస్తున్నారు. బీసీ కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. కులాల సమస్యలపై అవగాహన ఉన్న వారు తమకు కావలిసిన పథకాలను డిజైన్ చేయగలరు, కానీ కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ల నియామకం అస్తవ్యస్తంగా తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి ఇచ్చారు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరిన స్పందించడం లేదు. కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కింది స్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. బహుజనులు మైనారిటీలు కలిసికట్టుగా సంఘటితమై ఈ జాతి రాజ్యాంగ విలువలు, ధర్మాలు పరిరక్షించేందుకు, రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలి

# కొనసాగుతున్న యెమెన్ సంక్షోభం

- 2015లో ప్రారంభమైన అంతర్యుద్ధం
- జనాభాలో సగం మందిలో పేదరికం
- పోషకాహార లోపంతో సంక్షోభంతో మరింత తీవ్రతరం
- శరణార్థులకు సోమాలియా, ఇథియోపియా ఆతిథ్యం
- ఇప్పటికీ దొరకని స్థిరమైన రాజకీయ పరిష్కారం
- అంతర్జాతీయ సంస్థల నుంచి మరిన్ని విరాళాలు అవసరం

యెమెన్ దేశంలో అంతర్గత సంక్షోభం పదవ సంవత్సరంలోకి అడగుపెట్టింది. యెమెన్ పశ్చిమాసియాలోని ఒక దేశం. 2023 నాటికి దేశ జనాభా 34.7 మిలియన్లుగా ఉంది. ప్రపంచంలో అతిపెద్ద మానవతా సంక్షోభాలలో యెమెన్సం క్షోభంఒకటి. యెమెన్ అంతర్యుద్ధం 2015లో ప్రారంభమైంది. లక్షలాది మంది తమ ఇళ్లను విడిచిపెట్టేలా చేసింది. ప్రస్తుత సంక్షోభానికి ముందు జనాభాలో సగం మంది పేదరికం ఉండేది. తాగడానికి మంచినీరు కూడా తగినంత అందుబాటులో లేదు. పోషకాహారలోపం కూడా ఎక్కువగా ఉండేది. ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్న పోషకాహార లోపం సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. కరువు, హింస, అందుబాటులో లేని సేవలు, ప్రజల స్థానభ్రంశం యెమెన్‌లో అతిపెద్ద సవాళ్లు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు, వరదలు వాతావరణ ప్రేరిత సంఘటనలు కూడా జనాభా స్థానభ్రంశాన్ని పెంచుతున్నాయి. 2015 నుండి యెమెన్ దేశంలో 4.5 మిలియన్ల మంది ప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందుతూనే ఉన్నారు. వారి కొద్దిపాటి వనరులను అతి కష్టం వినియోగిస్తూ కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇంకా సంఘర్షణ ఉన్నప్పటికీ యెమెన్ 97,000 కంటే ఎక్కువ మంది సోమాలియా, ఇథియోపియా శరణార్థులకు ఆతిథ్యం ఇస్తూ వస్తుంది. దేశం లోని సగానికి పైగా జనాభాకు సహాయం అవసరం. యెమెన్‌లో 21.6 మిలియన్ల మందికి మానవతా సహాయం రక్షణ సేవలు అవసరం. వారిలో 50% మంది పిల్లలు. ఏప్రిల్ 2022 నుండి సంఘర్షణ తగ్గుదల పౌర ప్రాణనష్టం తగ్గుముఖం పట్టినప్పటికీ స్థిరమైన రాజకీయ పరిష్కారం లేకపోవడం వలన పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. యెమెన్ యొక్క జాతీయ సామాజిక ఆర్థిక వ్యవస్థలు పతనం అంచున ఉన్నాయి. అనేక సంవత్సరాల సంఘర్షణ కష్టాలు దుఃఖం వలన లక్షలాది మంది ప్రజల మానసిక ఆరోగ్యం బాగాలేదు. తొమ్మిదేళ్ల సుదీర్ఘ సంఘర్షణ దేశాన్ని ఆర్థిక పతనం అంచుకు నెట్టి వేయడమే కాకుండా ఆర్థిక వ్యవస్థను సగానికి పైగా కుదించింది. జాతీయ సామాజిక ఆర్థిక వ్యవస్థలు మొత్తం పతనం అంచున ఉన్నాయి. సంఘర్షణ పెద్ద ఎత్తున స్థానభ్రంశం పునరావృతమయ్యే వాతావరణ షాక్‌లు కుటుంబాలు అంటువ్యాధుల వ్యాప్తికి హాని కలిగిస్తున్నాయి.సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి వేలాది మంది పిల్లలు చంపబడడమో, వైకల్యానికి గురి కావడమో కాకుండా వేల మంది పిల్లలు పోరాటంలో చేర్చబడ్డారు. దాదాపు 2.7 మిలియన్ల మంది పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 9.8 మిలియన్ల పిల్లలకు మానవతా సహాయం అవసరం. లక్షలాది మంది పిల్లలను రక్షించడంలో నేటి వరకు ఉన్నత స్థాయి మానవతా ప్రతిస్పందన చాలా ప్రభావవంతంగా ఉన్నప్పటికీ దేశం యొక్క సంఘర్షణకు సమగ్ర రాజకీయ పరిష్కారం లేకపోవడం వల్ల పిల్లలు, వారి కుటుంబాల అవసరాలు పెరుగుతూనే ఉన్నాయి. పిల్లలకు సురక్షితమైన నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత సేవలు అందుబాటులో లేవు. దేశంలో కలరా, మీజిల్స్, డిప్తీరియా వంటి ఇతర టీకాతో నివారించగల వ్యాధుల క్రమం తప్పకుండా వ్యాప్తి చెందుతూనేఉన్నాయి. అత్యవసరంగా చికిత్స చేయకపోతే ప్రాణాపాయస్థితి. పాఠశాలలు, ఆసుపత్రులు మూసివేత విద్య, ఆరోగ్య సేవలకు అంతరాయం కలిగించింది. పాఠశాల వయస్సులో ఉన్న 4.5 మిలియన్ల కంటే ఎక్కువ మంది పిల్లలు పాఠశాలలకు హాజరుకావడం లేదు. పాఠశాలకు వెళ్లే వారికి రద్దీగా ఉండే తరగతి గదులు, ఉపాధ్యాయుల లేమి దర్శనమిస్తున్నాయి. వీటి వలన కొంత మంది పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారు. హింస లేదా హత్యలలో పాల్గొంటున్నారు. యెమెన్ అంతటా అధికారులు మహిళల స్వేచ్ఛను అడ్డుకుంటున్నారు. ఆంక్షలు మహిళల పని, విద్య ఆరోగ్య సంరక్షణను పొందగల సామర్థ్యాన్ని దెబ్బతీశాయి మరియు ఇది ఒక రకమైన వివక్ష. 30 శాతం మంది బాలికలు 18 ఏళ్ల లోపే వివాహాలు జరుగుతున్నాయి. మహిళలు మరియు బాలికలు అమానవీయ హింసకు , శారీరక మరియు మానసిక వేధింపులకు మరియు దోపిడీకి గురవుతున్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రపంచ ఆహారం, ఇంధన ధరలను పెంచింది. ప్రధానమైన ఆహారాలు ప్రాథమిక వస్తువుల సరఫరా గొలుసులకు అంతరాయం కలిగించింది. ప్రస్తుతం అపూర్వమైన ఆకలిని అనుభవిస్తున్న యెమెన్లో గోధుమలు, ధాన్యం ధరలుకు రెక్కలొచ్చాయి. గత సంవత్సరం భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు యెమెన్‌లో కొత్త స్థానభ్రంశానికి ప్రధాన కారణం. సంఘర్షణ అన్నింటినీ నాశనం చేసింది. అనేక ఆరోగ్య సౌకర్యాలు మూతపడ్డాయి. అంటువ్యాధులు వ్యాపించాయి. పోలియో, కలరా వంటి వ్యాధులు తిరిగి వచ్చాయి. పిల్లలు పోలియో, మీజిల్స్, పెర్టుసిస్ డిప్తీరియా వంటి వ్యాధులకు గురవుతున్నారు. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో సగం మంది పిల్లలు మధ్యస్థం నుండి తీవ్రమైన కుంగుబాటుతో బాధపడుతున్నారు. పిల్లల జీవితాలను రక్షించడానికి, సంఘర్షణల ప్రభావాన్ని ఎదుర్కోవడంలో వారికి సహాయం చేయడానికి, వారి బాల్యాన్ని పునరుద్ధరించడానికి యునిసెఫ్ పాటుపడుతుంది. అవ సరమైన చికిత్సా ఆహారం, వైద్య సామాగ్రిద్వారా తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్స చేయడంలో సహాయం చేస్తోంది.దెబ్బతిన్న పాఠశాలలను పునరుద్ధరిస్తున్నారు. సురక్షితమైన అభ్యాస స్థలాలను ఏర్పాటు చేస్తున్నారు. యెమెన్‌లో యునిసెఫ్ ప్రజల ప్రాణాలను రక్షించే ఎన్నో మానవతా కార్యక్రమాలను చేపడుతోంది. ఐదులక్షల మంది పిల్లల ఎత్తుకు తగ్గ బరువు లేని వారికి చికిత్సను, విటమిన్ ఎ సప్లమెంట్లను, వ్యాక్సీన్లను అందిస్తుంది. శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ (యుఎన్‌హెచ్‌సిఆర్) దేశ వ్యాప్త శరణార్ధులతో పాటుగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులకు ఆహారం, ఔషధం, అత్యవసర ఆశ్రయం, పరుపులు, దుప్పట్లు, స్లీపింగ్ మ్యాట్‌లు, కిచెన్ సెట్‌లు, సోలార్ ల్యాంప్స్ ప్రధా న ఉపశమన వస్తువులను కొనుగోలు చేయడానికి నగదు సహాయాన్ని అందిస్తుంది.2024లో యెమెన్‌లోని మానవతా సంక్షోభానికి ప్రతిస్పందించడానికి పిల్లలు,కుటుంబాల అవసరాలను తీర్చడానికి యునిసెఫ్కి142 మిలియన్ల అమెరికన్ డాలర్లు అవస రమవుతాయి. ఒకవేళ నిధులు కొరత వస్తే కీలక సేవల కొనసాగింపునకు రాజీపడి పిల్లల జీవితాలు, శ్రేయస్సు ప్రమాదంలో పడతాయి. అలాగే వనరులపై ఒత్తిడి ఉన్నప్పటికీ సుమారు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో 270 కంటే ఎక్కువ కేంద్రాలలో పోషకాహార సేవలను అందిస్తుంది. 2023లో ప్రసూతి, నవజాత శిశువుల సంరక్షణకు కావలసిన మందులు, సామాగ్రి, ఆరోగ్య సంరక్షణ పరికరాలను అందించింది. గత 5 సంవత్సరాలలో దేశానికి ప్రపంచ ఆరోగ్య సంస్థకి నిధులు గతంలో కంటే 45 శాతంతగ్గాయి.

జనక మోహన రావు దుంగ , 8247045230




## 3 రోజుల వరుస లాభాలకు బ్రేక్..

● సెన్సెక్స్ 111 పాయింట్లు ● నిఫ్టీ 8 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల లాభాల జోరుకు బ్రేక్ పడింది. మూడు రోజుల పాటు వరుసగా లాభపడిన సూచీలు.. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో నష్టాలు చవిచూశాయి. మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలు, గరిష్ఠాల వద్ద మదుపరులు లాభాల స్వీకరణకు దిగడం వంటివి ఇందుక్కారణం. అమెరికాలో తాజాగా వెలువడిన గణాంకాలు వడ్డీ రేట్ల కోత ఆలస్యం కావొచ్చన్న ఆందోళనలు పెంచాయి. ఈ ప్రభావం ఐటీ స్టాక్స్‌పై పడింది. సెన్సెక్స్ 74,022.30 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమై తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 73,743.77 – 74,099.78 మధ్య చలించింది. చివరికి 110.64 పాయింట్లు కోల్పోయి 73,903.91 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 8.70 నష్టపోయి 22,453 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.39గా ఉంది. సెన్సెక్స్‌లో కోటక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయాయి.

## గుంటూరులో శ్రీ సిమెంట్ ఇంటిగ్రేటెడ్ సిమెంట్ ప్లాంట్ ప్రారంభం



భారతదేశంలోని అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారుల్లో ఒకటైన శ్రీ సిమెంట్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, దాచేపల్లి గ్రామంలో తమ కొత్త ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌ను షెడ్యూల్‌కు ఆరు నెలలకు ముందుగానే ప్రారంభించింది. ఈ కొత్త ప్లాంట్ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 3 ఎంటిపిఏ. ఈ కొత్త ప్లాంట్, శ్రీ సిమెంట్ యొక్క తయారీ సామర్థ్యాన్ని 56.4 ఎంటిపిఏకి పెంచటం తో పాటుగా, సిమెంట్ పరిశ్రమలో కీలక సంస్థగా దాని స్థానాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది.రూ. 2,500 కోట్ల పెట్టుబడితో నిర్మించబడిన గుంటూరు ప్లాంట్, దేశంలో శ్రీ సిమెంట్ యొక్క ఆరవ ఇంటిగ్రేటెడ్ ఉత్పత్తి కేంద్రంగా నిలిచింది, కర్ణాటకలోని కోడ్లా తర్వాత దక్షిణ భారత దేశంలో రెండవ ప్లాంట్‌గా గుర్తింపు పొందింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ల అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్, ఈ ప్రాంతం యొక్క ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఈ కొత్త యూనిట్ దాదాపు 700 ప్రత్యక్ష ఉద్యోగాలు, 1300 పరోక్ష ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా శ్రీ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరి మాట్లాడుతూ, మేము బాధ్యతాయుతంగా ఎదగడానికి కట్టుబడి ఉన్నాము. గుంటూరు ప్లాంట్ తయారీ కార్యక్రమాల వల్ల వెలువడే ఉద్గారాల నియంత్రణ కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది, సమర్థవంతంగా విద్యుత్‌ను ఉపయోగించడం ద్వారా అధిక నాణ్యత గల సిమెంట్‌ను అందిస్తుంది. ఈ ప్లాంట్ ఉపాధి అవకాశాలు, స్థానిక కమ్యూనిటీలతో భాగస్వామ్యం ద్వారా ఈ ప్రాంతంలో ఆర్థికవృద్ధి, శ్రేయస్సుకు కూడా తోడ్పడనుంది. ప్రజలు, సరఫరాదారులు, కస్టమర్లు మరియు కమ్యూనిటీలకు సేవ చేయడంపై మా దృష్టి ఉంటుంది, సమగ్ర విలువ సృష్టిని లక్ష్యంగా చేసుకున్నాము అని అన్నారు.

## ఆహాలో 'మై డియర్ దొంగ' సాంగ్ రిలీజ్



మస్తు షేడ్స్ ఉన్నై రా చిత్రంలో అభినవ్ గోమతం కనిపించి తనదైన పెర్ఫార్మెన్స్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. తాజాగా అతని అప్ కమింగ్ మూవీ మై డియర్ దొంగ త్వరలో ఆహాపై డైరెక్ట్ రిలీజ్ కానుంది. ఇప్పటికే మార్చి 4వ తేదీ న విడుదలైన టీజర్ అందరినీ ఆకట్టుకోగా ఏప్రియల్ 2న ఈ చిత్రానికి సంబంధించిన పాటను విడుదల చేసింది చిత్ర యూనిట్ ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో అభినవ్ గోమతం సరసన షాలిని కొండేపూడి నటించింది. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ రొమ్మాన్మి రచయిత కూడా షాలిని కొండేపూడి. బి. ఎస్. సర్వజ్ఞ కుమార్ మై డియర్ దొంగకు దర్శకత్వం వహించగా, మహేశ్వర్ రెడ్డి గోజాలా దీనిని నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్, క్యామ్ ఎంటర్టైన్మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి అనుబంధంగా ఉన్నాయి. త్వరలో విడుదల తేదీ కూడా వచ్చే అవకాశం ఉంది.

## వాటర్ సేవింగ్ సొల్యూషన్స్ ఆవిష్కరించిన ఆక్వా ప్రో



దేశంలోని తక్షణ నీటి కొరత సవాళ్లకు ప్రతిస్పందనగా, భారతదేశం యొక్క ప్రముఖ బాత్‌వేర్ బ్రాండ్ అయిన హింద్‌వేర్ 'ఆక్వా ప్రో వాటర్ సేవింగ్ సొల్యూషన్స్'ను ప్రారంభించింది. ఈ శ్రేణి నీటి వినియోగ అలవాట్లను మార్చే లక్ష్యంతో 98% వరకు నీటి పొదుపు అందించే డ్యూయల్ మోడ్ నాజిల్, 96% వరకు నీటిని సంరక్షించే డోమ్ మోడ్ నాజిల్; నీటి వాడకాన్ని 85% వరకు తగ్గించడానికి రూపొందించబడిన స్ప్రే మోడ్ నాజిల్ అనే మూడు అధునాతన నాజిల్లను పరిచయం చేసింది. 'ఆక్వా ప్రో వాటర్ సేవింగ్ సొల్యూషన్స్' కింద ఈ విప్లవాత్మక నాజిల్లను మార్కెట్‌లోకి తీసుకురావడానికి స్వీడిష్ ఇన్నోవేషన్ కంపెనీ అయిన ఆల్టర్డ్‌హింద్వేర్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, ఆల్టర్డ్ యొక్క పేటెంట్ టెక్నాలజీ హింద్‌వేర్‌కు అందుబాటులోకి రావడంతో తన స్వంత ప్లాంట్‌లో ఈ అద్భుతమైన నీటి–పొదుపు నాజిల్ల తయారీని ప్రారంభించింది.

ఈ వినూత్న పరిష్కారాలను మరింత మందికి సరసమైన ధరకు అందుబాటులో ఉంచడమే దీని లక్ష్యం. ఈ ప్రారంభం గురించి, ఆఫ్ బాత్ అండ్ టైల్స్, హింద్వేర్ లిమిటెడ్ సిఇవో సుధాంశు పోఖ్రియాల్, మాట్లాడుతూ, ఆక్వా ప్రో వాటర్ సేవింగ్ సొల్యూషన్స్ కింద ఈ సరసమైన ధర గల నాజిల్లను ప్రవేశపెట్టడం ద్వారా, దేశవ్యాప్తంగా మిలియన్ల మందికి నీటిని ఆదా చేయు ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతూ భారతదేశంలో సుస్థిరమైన నీటి సంరక్షణ ప్రయత్నాలకు గణనీయమైన సహకారం అందించడమే మా లక్ష్యం. అన్నారు.

## విటమిన్ సిపై అబాట్ సర్వే




హైదరాబాద్ : ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరుగుతోంది. మహమ్మారి తర్వాత జీవనశైలిలో మార్పులు చేసుకోవడానికి ఎక్కువ ఇష్టపడుతున్నారు. ప్రజల అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య అవసరాలను మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడానికి, భాగస్వామ్యంతో అంతర్జాతీయ ఆరోగ్యసంరక్షణ కంపెనీ అయిన అబాట్, తన దేశవ్యాప్త సర్వే, హెల్తీ లివింగ్: ది రోల్ ఆఫ్ విటమిన్ సి. యొక్క ఫలితాలను వెల్లడించింది.10 మంది వినియోగదారులలో దాదాపు 7 మంది రోగనిరోధక శక్తి, అధిక శక్తి స్థాయిలు, రోజువారీ కార్యకలాపాలను ఇబ్బంది లేకుండా చేసుకోగలగడంతో మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉన్నారని ఈ సర్వే చాటి చెప్పింది. చాలా మంది ప్రజలు మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం తగినంత స్థాయిలో విటమిన్ సిని తీసుకు నేందుకు ప్రయత్నిస్తారు. విటమిన్ సి అనేది అనేక శరీర విధులను నిర్వహించడానికి అవసరమైన సూక్ష్మ పోషకం, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ప్రజలు తమ రోజువారీ దినచర్యలో విటమిన్ సిని ఎలా గ్రహిస్తారు, ఎలా చేర్చుకుంటారు అనే దానిపై ఈ అధ్యయనాలు వివిధ దృక్పథాలను వెలికి తీశాయి. అబాట్ ఇండియా మెడికల్ అఫైర్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కార్తిక్ పీతాంబరన్ మాట్లాడుతూ, విటమిన్ సి శరీరం యొక్క రోగనిరోధక రక్షణ యంత్రాంగానికి దోహదం చేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. విటమిన్ సి సప్లిమెంట్ తీసుకోవడం శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారించడం, నయం చేయడం తెలిసిందే. దీంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మంచి ఆరోగ్యంలో విటమిన్ సి పాత్రపై అవగాహనను మా సర్వే చాటిచెబుతుంది అని అన్నారు.

## అద్భుతమైన ఆఫర్లతో వండర్ లా 8వ వార్షికోత్సవం




హైదరాబాద్ : భారతదేశంలో అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్క్ చైన్, వండర్ లా హాలిడేస్ లిమిటెడ్, తమ వండర్ లా హైదరాబాద్ పార్క్ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్ను ప్రవేశపెట్టింది. సందర్శకులు ఇప్పుడు తమ పార్క్ టిక్కెట్లను 2024 ఏప్రిల్ 4 నుండి 7వ తేదీ వరకు గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.1008 కు బుక్ చేసుకోవచ్చు.ఈ పరిమిత టిక్కెట్ ఆఫర్ ఆన్‌లైన్ బుకింగ్లకు మాత్రమే వర్తిస్తుంది. రంజాన్ పండుగ సందర్భంగా, వండర్ లా అనేక ఆఫర్లను ప్రకటించింది. దీనిలో భాగంగా సందర్శకులు పార్క్ టిక్కెట్లు, ఫుడ్ కాంబో ప్యాకేజీలను రూ.999 నుండి పొందవచ్చు. ఈ పరిమిత టిక్కెట్ ఆఫర్ ఏప్రిల్ 11వ తేదీ నుండి 14 ఏప్రిల్ 2024 వరకు ఆన్‌లైన్ బుకింగ్‌లకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది, సందర్శకులు తమ టిక్కెట్లను ఏప్రిల్ 3 నుండి బుక్ చేసుకోవచ్చు. అంతేనా , వండర్ లా హాలిడేస్ ఇప్పుడు తమ హాల్ టికెట్ ఆఫర్ ను తిరిగి తీసుకువచ్చింది . హాల్ టిక్కెట్ ఆఫర్ అనేది 2023–2024 విద్యా సంవత్సరానికి 10వ, 11వ, 12వ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రత్యేకమైన తగ్గింపు ఆఫర్. తమ ఒరిజినల్ పరీక్ష హాల్ టిక్కెట్లను సమర్పించడం ద్వారా, విద్యార్థులు వండర్ లా పార్క్ ఎంట్రీ టిక్కెట్లపై 35% తగ్గింపును పొందవచ్చు. ఈ ఆఫర్‌ను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలోనూ క్లెయిమ్ చేయవచ్చు, అయితే విద్యార్థులు పార్క్ లో ప్రవేశించడానికి ముందు తమ ప్రస్తుత సంవత్సర హాల్ టిక్కెట్‌ను ధృవీకరించుకోవాల్సి ఉంటుంది. అలాగే, కళాశాల విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందటానికి, విశ్రాంతి తీసుకోవడానికి ఒక ప్రత్యేక కాంబో ఆఫర్‌ను వండర్ లా ప్రకటించింది. ఇది 6 ఏప్రిల్ 2024 నుండి అందుబాటులో ఉంటుంది. పార్క్ ప్రవేశం యొక్క ఈ ప్రత్యేక కాంబో టిక్కెట్ ధర రూ. 1,550 నుండి ప్రారంభమవుతుంది. ఇది ఆ ఆఫ్‌లైన్ బుకింగ్లలో అందుబాటులో ఉంటుంది. 16 – 24 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు ఈ ఆఫర్ను పొందవచ్చు. పార్క్ ప్రవేశ సమయంలో ఆఫర్ను పొందేందుకు తమ కళాశాల్యా కార్డ్ని తీసుకెళ్లాల్సి ఉంటుంది. వండర్ లా హైదరాబాద్ 8 సంవత్సరాలను పూర్తి చేసుకోవడం మాకు ఒక ముఖ్యమైన మైలురాయి. మా అభిమానులతో కలిసి ఈ వేడుకలను జరుపుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. మా సందర్శకులు అందిస్తున్న నిరంతర మద్దతు, ప్రేమ కు నేను హృదయపూర్వకంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను సాధించగలమని ఆశిస్తున్నాము. మా వాటర్ స్లైడ్‌ల నుండి ఉరికే జలపాతాల చుక్కల నుండి హృదయాన్ని గిలిగింతలు పెట్టె మా రోలర్ కోస్టర్ల ట్విస్ట్ అండ్ టర్న్ వరకు, మీరు మరచిపోలేని సాహసాలను వండర్ లా వాగ్దానం చేస్తుంది! అని వండర్ లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె చిట్టిలపిల్లి అన్నారు.

## గ్రీన్ వాషింగ్ ప్రమాదాలపై అప్రమత్తం




సహజ వజ్రాల పరిశ్రమ పారదర్శకత ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతోంది. సుస్థిరత అనేది వినియోగదారులకు కీలక అంశంగా మారడంతో, సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయాలు తీసుకోవడానికి ఖచ్చితమైన సమాచారం యొక్క అవసరానికి ప్రాధాన్యత. ఇటీవలి మెకిన్సే సర్వే ప్రకారం 60% వినియోగదారులు స్థిరమైన ప్యాకేజింగ్ ఉన్న ఉత్పత్తులకు ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది పర్యావరణ బాధ్యతాయుతమైన ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రదర్శిస్తుంది. ఇటీవలి సంవత్సరాలలో గ్రీన్ వాషింగ్ అనే భావన పరిశ్రమలో పెరుగుతున్న ఆందోళనగా మారింది. గ్రీన్ వాషింగ్ అనేది ఉత్పత్తుల యొక్క పర్యావరణ ఆధారాల గురించి వినియోగదారులను తప్పుదోవ పట్టించడానికి తప్పుడు సమాచారం లేదా లోపభూయిష్ట డేటాను ఉపయోగించే అభ్యాసాన్ని సూచిస్తుంది. ముఖ్యంగా ప్రయోగశాలలో పండే వజ్రాల విషయంలో వినియోగదారులు ఇలాంటి ఎత్తుగడల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

సహజ వజ్రాల పరిశ్రమ కూడా సుస్థిరత దిశగా ప్రయత్నాలు చేస్తోందని దీనిని అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉదాహరణకు, డి బీర్స్ గ్రూప్ 2030 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. రియో టింటో 2050 నాటికి నికర–సున్నా ఉద్గారాలను సాధించడానికి కృషి చేస్తోంది. సహజ వజ్రాల కంపెనీలు కార్బన్‌ను గ్రహించడానికి వినూత్న పద్ధతులను కూడా పరిశోధిస్తున్నాయి. అంటే కింబర్‌లైట్ రాయి యొక్క ఖనిజీకరణ ద్వారా వజ్రాలను తిరిగి పొందుతారు. వజ్రాల పరిశ్రమలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి వినియోగదారులకు ఎంపికలు చేయడానికి సాధికారత కల్పించడానికి ఖచ్చితమైన సమాచారాన్ని అందించడానికి ప్రయత్నాలు దిశానిర్దేశం చేయబడ్డాయి. ఎన్‌డిసి యొక్క డైమండ్ ఫ్యాక్ట్స్ రిపోర్ట్ గ్రీన్ వాషింగ్ ఒక క్రియాశీల సమస్యగా ఆవిర్భవించడం గురించి లోతుగా వెళుతుంది. థర్డ్ పార్టీ ఆడిట్‌ల ద్వారా దీనిని నియంత్రించడానికి తీసుకున్న కొన్ని చర్యలను హైలైట్ చేస్తుంది. దీంతో వజ్రాల కొనుగోళ్లు చేసేటప్పుడు వినియోగదారులు మరింత అప్రమత్తంగా ఉండేందుకు వీలవుతోంది.

## కొత్త సంవత్సరంలో అమెజాన్ ఉగాది షాపింగ్ స్టోర్




పూజా అవసరాలు నుండి, సంప్రదాయబద్ధమైన దుస్తులు, జ్యూవెలరీ నుండి, సౌందర్య అవసరాలు, ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు, హోమ్ డెకార్, యాక్సరీస్, స్నాక్స్, జ్యూసెస్, ఇంకా ఎన్నో వాటి కోసం అమెజాన్ ప్రత్యేకంగా రూపొందించిన ఉగాది షాపింగ్ స్టోర్‌పై విస్తృత శ్రేణి ఉత్పత్తులపై ఆఫర్లను అందించి కస్టమర్ల వైవిధ్యభరితమైన షాపింగ్ అవసరాలను తీరుస్తున్న నేపథ్యంలో పండుగ స్ఫూర్తిని ఆలింగనం చేసుకుని, కొత్త ఆరంభాల వేడుకలను చేసుకోండి. ఎథ్నిక్ వేర్, గ్రోసరీ, ఎలక్ట్రానిక్స్, అప్లయెన్సెస్, హోమ్ డెకోర్, ఫ్యాషన్, సౌందర్యసాధనాలు, యాక్సెసరీలు, ఇంకా బోలెడన్ని సామాగ్రుల పై కస్టమర్లు అద్భుతమైన ఆఫర్లను పొందవచ్చు. షాపింగ్ స్టోర్ 15 ఏప్రిల్ 2024 వరకు లైవ్‌గా ఉంటుంది. ప్రత్యేకంగా రూపొందించిన ఈ స్టోర్, అగ్రశ్రేణి బ్రాండ్‌లైన ఫిలిప్స్, సామసంగ్, ఎంఐ, వన్ ప్లస్, రియల్‌మీ, బీబా, డబ్ల్యూ, జనస్య, అమెజాన్, లైఫ్‌లాంగ్ వంటి వాటిపై అవిశ్వసనీయమైన డీల్స్‌ను అందిస్తోంది.

శుభ్‌కార్ట్ నిత్య కాపర్ కలశ్: ఉత్తమ–నాణ్యత కలిగిన రాగి నుండి తయారుచేయబడిన ఈ కలశాన్ని మీ ఇంచికి శుభాలను, సత్‌శక్తిని తీసుకువచ్చేందుకు గాను రూపొందించటం జరిగింది. సాంప్రదాయబద్ధమైన ఈ డిజైన్, సునిశితమైన పనితనం, దైవపూజకు ఉద్దేశించిన కార్యక్రమాలు, పూజాపునస్కారాలకు బాగా అనువైనవి రూ 349లకు పొందగలరు. పూజ కోసం ప్యూర్ సోర్స్ ఇండియా డైమండ్ కట్ బ్రాస్ లోటా: సునిశితమైన నైపుణ్యంతో రూపొందించిన ఈ కలశంను, శోభను, ఠీవిని అందించే అత్యుత్తమమైన పదార్థాలతో తయారుచేయటమైనది. పూజాది కార్యక్రమాలకు లేదా అలంకరణకు ఉపయోగపడే వస్తువుగా ఉండేందుకు అనువైన ఈ కలశం, కార్యక్రమాల స్ఫూర్తిని ఇనుమడింపజేస్తుంది. రూ 893లకు పొందండి పూజ ఎన్ పూజారి బ్రాస్ పూజా కలశ్ లోటా పూజ కోసం పూజా సామాగ్రి: పూజ ఎన్ పూజారిచే అందంగా తయారుచేయబడిన ఈ కంచు కలశం ఒక సమకాలీన డిజైన్‌ను కలిగి ఉండి, పూజామందిరానికి ఒక సానుకూల శక్తిని అందిస్తుంది రూ360లకు.

### తొలిసారి స్టాక్ మార్కెట్‌లోకి వచ్చే ఇన్వెస్టర్ల కోసం

## మొట్టమొదటి ఇన్వెస్టింగ్ యాప్ లెమన్

peepalco

లెమన్ అనేది పీపల్ కో యొక్క సరికొత్త ఉత్పత్తి. ఆశిష్ సింఘాల్, విమల్ సాగర్ తివారీ, గోవింద్ సోనీ స్థాపించిన హౌస్ ఆఫ్ ఫిన్టెక్ ఉత్పత్తుల సంస్థే ఈ పీపల్ కో. సంపదను సృష్టించడమే కాదు ఆ సంపద ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడాలనే కృత నిశ్చయంతో పీపల్ కో సంస్థను ఏర్పాటు చేశారు ఆశిష్ సింఘాల్, గోవింద్ సోనీ, విమల్ సాగర్ తివారీ. ఇప్పుడు ఈ సంస్థ నుంచి సరికొత్తగా స్టాక్ ఇన్వెస్టింగ్ యాప్ లెమన్స్‌ను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారు. ఇది కొత్తగా స్టాక్ మార్కెట్ లోకి వచ్చే వారి కోసం ఉద్దేశించబడింది. దీనిద్వారా మార్కెట్‌లోకి రావాలి అనుకునే వారు సరికొత్తగా నేర్చుకునేందుకు, తెలివిగా పెట్టుబడులు పెట్టేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులను సంబంధించి కొత్త యాప్‌ని ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా పీపల్ కో గ్రూప్ సహ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ ఆశిష్ సింఘాల్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.., అందరికీ డబ్బును సమానంగా సంపాదించేలా చేయడం, అందుకోసం సరైన ఉత్పత్తులతో భారతదేశాన్ని మరింతగా శక్తివంతం చేయడమే మా లక్ష్యం. లెమన్ వినియోగదారులు వారి పోర్ట్‌ఫోలియోను విభిన్నంగా నిర్వహించుకోవడానికి, భారతదేశ వృద్ధి కథలో పాల్గొనడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మిలియన్ల మంది భారతీయులు స్టాక్ మార్కెట్లను నేటికీ చాలా తక్కువగా ఫాలో అవుతున్నారు. మహమ్మారి తర్వాత వృద్ధి ఉన్నప్పటికీ, కేవలం 6% భారతీయులు మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెడుతున్నారు. స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ఆకర్షణీయంగా, సమాచారంగా, అప్రయత్నంగా చేయడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు ఆయన.

## ఐక్యూ ఓఓ నాల్గవ వార్షికోత్సవం ఆఫర్



న్యూఢిల్లీ, తన నాల్గవ వార్షికోత్సవాన్ని స్టైల్లో గుర్తుచేసుకుంటూ,ఐక్యూ ఓఓ అధిక–పనితీరు గల స్మార్ట్ఫోన్ బ్రాండ్, ఐక్యూ ఓఓ 12 వార్షికోత్సవ ఎడిషన్ను డెసర్ట్ రెడ్ యొక్క శక్తివంతమైన రంగులో ఆవిష్కరించింది.

పరిశ్రమ–ప్రముఖ స్నాప్ డ్రాగాన్ 8 జెన్ 3 మొబైల్ ప్లాట్ఫారమ్ను కలిగి ఉన్న దేశంలోని మొట్టమొదటి స్మార్ట్ఫోన్లలో ఒకటిగా, 12 సరికొత్త 4 ఎన్ఎం సాంకేతికతను ఉపయోగించి తయారు చేయబడిన కొత్త ప్రాసెసర్ ఆర్కిటెక్చర్ యొక్క పనితీరు ప్రయోజనాలను ఉపయోగిస్తుంది.

గేమ్లో పనితీరు, వేగవంతమైన మెమరీ మరియు మెరువు–శీఘ్ర ఫ్లాష్ స్టోరేజ్ను మరింత మెరుగుపరిచే అనుకూల సూపర్కంప్యూటింగ్ చిప్ క్యూ1తో జతచేయబడింది.

12జిబి +25 జిబి కి రూ 52,999 (సమర్థవంతమైన ధర రూ 49,999) మరియు 16 జిబి+512 జిబి వేరియంట్ కోసం రూ57,999 (సమర్థవంతమైన ధర: 54,999) ధర. 12 డెసర్ట్ రెడ్ ఎడిషన్ ఏప్రిల్ 9, 2024 నుండి ఐక్యూ ఓఓ ఈ స్టోర్, అమెజాన్ లో 12 నుండి కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది. అదనంగా, స్మార్ట్ఫోన్ మరో రెండు రంగు లెజెండ్ మరియు ఆల్ఫా. లో లభిస్తుంది.





### కియా ఇండియా నుంచి

## 6–సీటర్ రిఫఫ్డ్ 2024 కేరెన్స్

న్యూఢిల్లీ దేశపు ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా, యు2 1.5 విజిటి ఇంజన్ వేరియంట్లో కొత్త 6–స్పీడ్ 1.5 డీజిల్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో2024 రిఫఫ్డ్ కేరెన్స్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త జోడింపు ట్రిమ్ లైనప్‌ను ఆకట్టుకునే 30 ఎంపికలకు విస్తరించింది, విభిన్న శ్రేణి ట్రిమ్లను అందించడంలో సెగ్మెంట్ లీడర్‌గా కేరెన్స్ స్థానాన్ని పటిష్ఠం చేస్తుంది. కియా ఇండియా చీఫ్ సేల్స్, బిజినెస్ ఆఫీసర్ మ్యుంగ్–సిక్ సోహ్నా మాట్లాడుతూ మేము కేరెన్స్ కొత్త ట్రిమ్‌లను పరిచయం చేయడానికి సంతోషిస్తున్నాము. 2022లో ప్రారంభమైనప్పటి నుండి, కేరెన్స్ 1.5 లక్షలకు పైగా వ్యక్తిగత మొబిలిటీ ఎంపికగా మారింది. కుటుంబాలు, సౌలభ్యం, విశ్వసనీయత, లగ్జరీని కలిగి ఉంటాయి. మేము 6–సీటింగ్ ఎంపిక కోసం భారీ సామర్థ్యాన్ని చూశాము, విలాసవంతమైన, సౌకర్యవంతమైన రైడ్లను కోరుకునే మరిన్ని కుటుంబాల కోసం మొబిలిటీ ప్రాధాన్యతలను మార్చడానికి కేరెన్స్‌ని రిఫష్ చేయాలని నిర్ణయించుకున్నాము. అని వివరించారు.

### ఆర్థిక ఏడాది 23లో

## ఆడి ఇండియా 33% వృద్ధి



ముంబయి : జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి, 23–24 ఆర్థిక ఏడాదిలో 7,027 యూనిట్లను రిటైల్ చేసి మొత్తం 33% వృద్ధిని నమోదు చేసింది. ఈ బ్రాండ్ తొలి తృతీయం 2024లో 1,046 యూనిట్లను రీటైల్ చేసింది, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, ప్రధానంగా సరఫరా గొలుసు అంతరాయాల కారణంగా అమ్మకాలలో చెప్పుకోదగ్గ సవాళ్లను ఎదుర్కొంది. ఆడి ఇండియా హెడ్ శ్రీబల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, వైవిధ్యమైన పోర్ట్ ఫోలియో నేపథ్యంలో మేం 23–24 ఆర్థిక ఏడాదిలో 33% బలమైన వృద్ధిని సాధించాం. మా ఉత్పత్తి పోర్ట్ ఫోలియో బలమైన డిమాండ్ను కొనసాగిస్తోంది. మేం సవాళ్లను అధిగమించడానికి సిద్ధంగా ఉన్నాం. 2023లో రికార్డు స్థాయి విక్రయాల నేపథ్యంలో విలాసవంతమైన మార్కెట్లో వృద్ధి కొనసాగుతోంది. 2024లో 50,000 కార్లను అధిగమించే అవకాశం ఉందని మేం విశ్వసిస్తున్నాం అని అన్నారు.

## ఫెవిక్విక్ నుంచి నాలుగు కొత్త వేరియంట్ల విడుదల




ఇన్ స్టంట్ జిగురు సొల్యూషన్స్ ప్రముఖ బ్రాండ్ అయిన ఫెవిక్విక్ పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నుండి వినూత్నమైన కొత్త ఉత్పత్తులు, ఫెవిక్విక్ ప్రెసిషన్ ప్రో, ఫెవిక్విక్ జెల్, ఫెవిక్విక్ అడ్వాన్స్, ఫెవిక్విక్ క్రాఫ్టలను విడుదల చేసినట్లు ప్రకటించింది. కొత్త ఉత్పత్తులను ప్రారంభించడం వివిధ వినియోగ సందర్భాల్లో వినియోగదారులకు మరమ్మత్తు అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాంశు వాట్స్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా, ఫెవిక్విక్ ఇన్ స్టంట్ జిగురు విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉంది. వివిధ మరమ్మతు సందర్భాల్లో నిరంతరం అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా కొత్త వేరియంట్లు కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రతి వేరియంట్ నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. మెరుగైన పనితీరును అందిస్తుంది, లైనప్ అంతటా బలమైన జిగురు లక్షణాన్ని కొనసాగిస్తూ మొత్తం మరమ్మతు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. నిరంతరం అంచనాలను అధిగమించి కొత్త పరిశ్రమ బెంచ్ మార్క్‌లను నెలకొల్పడమే మా లక్ష్యం అని అన్నారు.

### 'మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్'కు

## ఫుట్‌బాల్ లెజెండ్ బైచుంగ్ భూటియా మద్దతు

న్యూఢిల్లీ – ఈ–సిగరెట్లు, వేప్‌లు, ఎలక్ట్రానిక్ నికోటిన్ డెలివరీ సిస్టమ్‌లు, హీట్ వంటి న్యూ–ఏజ్ పొగాకు పరికరాల ప్రమోషన్‌పై పోరాడుతున్న , 'మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్', సంబంధిత తల్లుల ఐక్య వేదిక –నాట్–బర్న్ ఉత్పత్తులు, ఇ–హుక్కాలు, భారతీయ పిల్లలు, యువతలో ఇలాంటి పరికరాలు, భారతీయ ఫుట్‌బాల్ టార్చ్ బేరర్‌గా గౌరవించబడే బైచుంగ్ భూటియా వారి క్లిష్టమైన కారణానికి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. బైచుంగ్ భూటియా ఆమోదం మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్ కారణానికి గణనీయమైన బరువును జోడిస్తుంది. దేశం యొక్క యువతలో పెరుగుతున్న కొత్త–యుగం పొగాకు పరికరాల వినియోగంపై మరింత వెలుగునిస్తూ, కారణం యొక్క ప్రభావాన్ని విస్తరించడానికి అతని ప్రమేయం ఊహించబడింది. ఈ పరికరాల ప్రమాదాల నుండి యువతరం యొక్క శ్రేయస్సును రక్షించడానికి అవగాహన పెంచడం, మద్దతు పొందడం మరియు సమిష్టి కృషిని ప్రోత్సహించడం ఈ సహకారం లక్ష్యం. ఫుట్‌బాల్‌లో తన అద్భుతమైన షూటింగ్ నైపుణ్యం కారణంగా సిక్కిమీస్ స్నిపర్‌గా పేరు పొందిన బైచుంగ్ భూటియా పిల్లలలో వాపింగ్, ఇ–సిగరెట్ల ముప్పును హైలైట్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడుతూ, నేను భవిష్యత్తులో ఫుట్‌బాల్ ప్రతిభను పెంపొందించడానికి పిల్లలతో కలిసి పని చేస్తున్నాను, ఇది మైదానంలో వారి స్ఫూర్తిని చూడడం గొప్ప అనుభూతి. కాబట్టి పిల్లలు, యువకులు ఈ హానికరమైన అలవాట్లకు బలైపోవడం నాకు చాలా నిరుత్సాహకరం. మన పిల్లలు వారి కలలు, ఆకాంక్షలను పెంపొందించే వాతావరణంలో మునిగిపోవాల్సిన వయస్సులో, ఈ కొత్త–యుగం పొగాకు పరికరాలు వారి ఆరోగ్యం, చివరికి వారి జీవితాలను నాశనం చేస్తున్న వినాశనాన్ని చూడటం విచారకరం. ఈ వైస్ గురించి అవగాహన పెంచడంలో మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్ చేస్తున్న ప్రయత్నాలు నిజంగా అభినందనీయం, మా యువ తరం యొక్క శ్రేయస్సు మరియు భవిష్యత్తు సురక్షితంగా ఉండటానికి నేను వారికి హృదయపూర్వకంగా నా మద్దతును అందిస్తాను. అని అన్నారు.

# బీజేపీ నేత రఘునందన్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదయింది. బీఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసు నమోదయింది. మాజీ మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు. ఈ మేరకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. హైదరాబాద్లోని ఈసీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్ను కలిసి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పెద్దల అండతో రాధాకిషన్ రావు అరాచకాలు చేశాడు. నా ఫోన్ కూడా ట్యాప్ చేశాడు: డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు. తనపై పీడీ యాక్ట్ కేసు పెడతానని బెదిరించినట్లు వెల్లడి తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ పెద్దల అండతో రాధాకిషన్ రావు అరాచకాలు చేశారని, తన ఫోన్ను కూడా ట్యాపింగ్ చేశారని చికోటి ప్రవీణ్ కుమార్ మంగళవారం డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ... తనపై పీడీ యాక్ట్ కేసు పెడతానని బెదిరించారని ఆరోపించారు. తన ఫోన్ను ట్యాపింగ్ చేసి తన కదలికలపై నిఘా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాధాకిషన్ రావు చాలామంది జీవితాలను నాశనం చేశాడన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ నివేదికలో కీలక అంశాలను పోలీసులు పొందుపరిచారు. వారిద్దరూ తమ నేరాలను అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అలాగే విచారణలో ప్రణీత్ రావు కీలక వివరాలు వెల్లడించినట్లు పోలీసులు వెల్లడించారు.

# అసలు అదేం భాష



- రాహుల్ గాంధీపై మోడీ ఆగ్రహం
- కాంగ్రెస్ యువరాజు మాటలు ప్రజాస్వామ్యయుతంగా లేవు
- దేశాలకు వెళ్లినా దేశ ప్రతిష్ఠను దిగజారుస్తున్న రాహుల్
- 60 ఏళ్ల పేదరికానికి కాంగ్రెస్ పాలనే కారణం..
- దేశమంతా ఒకే కుటుంబ భావనతో మేమున్నాం
- ఉత్తరాఖండ్ రాష్ట్రం రుద్రపుర్లో జరిగిన ర్యాలీలో ప్రధాని

రుద్రపుర్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై ప్రధాని నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశం అట్టుడుకుతుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రధాని ఖండించారు. అసలు అదేం భాష అని విమర్శించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం రుద్రపుర్లో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే.. దేశం అట్టుడికిపోతుందని కాంగ్రెస్ యువరాజు వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని 70 ఏళ్లు పాలించిన ఆ పార్టీ పదేళ్ల కిందట అధికారాన్ని కోల్పోయింది. వారు ఇప్పుడు ఇలాంటి మాటలు అంటున్నారు. వాటిని మీరు అంగీకరిస్తారా..? అలాంటి భాష ఆమోదయోగ్యమా..? అవి ప్రజాస్వామ్యయుతమైన మాటలేనా..? అని మోదీ తీవ్రంగా స్పందించారు. దేశమంతా ఒకే కుటుంబ భావనతో బీజేపీతో ఉందని, కాంగ్రెస్ మాత్రం దేశం కంటే తమ కుటుంబమే పెద్దదని భావిస్తోందని మోదీ అన్నారు. దేశ కీర్తిని పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తుంటే, కాంగ్రెస్ మాత్రం ఎప్పుడు విదేశాలకు వెళ్లినా దేశ ప్రతిష్ఠను దిగజారుస్తూ వస్తోందని మండిపడ్డారు. మోదీ పుట్టింది ఎంజాయ్ చేయడానికి కాదని, కష్టించి పనిచేయడానికి తెలిపారు. గత పదేళ్లలో ఎంతో చేశామని, అది కూడా ఒక ట్రయిలర్ మాత్రమేనని అన్నారు. స్వాతంత్ర్యానంతరం 60 ఏళ్ల పాటు దేశం పేదరికంలో మగ్గడానికి కాంగ్రెస్సే కారణమని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ కారణంగానే సాంకేతికత, రక్షణ సామాగ్రి కోసం ఇతర దేశాలపై భారత్ ఆధారపడాల్సి వచ్చిందన్నారు. మన సాయుధ బలగాలను ఎన్నడూ ఆత్మనిర్భర్గా మార్చలేదని, కాంగ్రెస్ పాలనలో ఆయుధాల దిగుమతిలో అతిపెద్ద దిగుమతిదారుగా భారత్ నిలిచిందని చెప్పారు. అందుకు భిన్నంగా ఇప్పుడు బీజేపీ హయాంలో ఆయుధాల ఎగుమతిదారుగా భారత్ నిలిచిందన్నారు . ఏక్తా యాత్ర గురించి మాట్లాడిన ప్రధాని మోదీ.. ఏక్తా యాత్రకు సంబంధించిన రెండు లక్ష్యాలు నెరవేరాయన్నారు. ఇందులో ఒకటి శ్రీనగర్లోని లాల్ చౌక్లో త్రివర్ణ పతాకం గర్వంగా ఎగురుతుండడం కాగా, మరోకటి ఆర్టికల్ 370 రద్దు అని తెలిపారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో.. ఆదివారం ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో జరిగిన ప్రతిపక్ష ఇండియా బ్లాక్ లోక్తంత్ర బచావో ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ఐపీఎల్ మ్యాచ్లు జరుగుతున్నాయి. అంపైర్లపై ఒత్తిడి చేసి.. ఆటగాళ్లను కొనుగోలు చేసి.. కెప్టెన్లను బెదిరించి మ్యాచ్లు గెలవవచ్చు. దీనిని క్రికెట్లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటారు. మన ఎదుట లోక్సభ ఎన్నికలు ఉన్నాయి. అంపైర్లను ప్రధాని మోదీ ఎన్నుకొన్నారు. మ్యాచ్కు ముందే మా జట్టులోని ఇద్దరు ఆటగాళ్లను అరెస్టు చేశారు. ఈవీఎంలు, మ్యాచ్ ఫిక్సింగ్, సోషల్ మీడియా, పత్రికలపై ఒత్తిడి లేకుండా వారు 180కి మించి స్థానాలు గెలవడం అసాధ్యం. ఈ ఫిక్సింగ్ ఎన్నికల్లో భాజపా గెలిచి, రాజ్యాంగాన్ని మారిస్తే.. ఈ దేశం మొత్తం అట్టుడుకుతుంది. గుర్తుంచుకోండి అని భాజపాపై రాహుల్ విమర్శలు చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్, ఈవీఎంలు, సోషల్ మీడియా, మీడియాపై ఒత్తిడి లేకుండా బీజేపీ 180 కంటే ఎక్కువ స్థానాలు గెలవడం సాధ్యంకాదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపైనే బీజేపీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది.

# ఛత్తీస్గఢ్లో భారీ ఎన్కౌంటర్

- 8 మంది నక్సల్స్ మృతి
- కోర్చి అటవీ ప్రాంతంలో చోటుచేసుకున్న ఎన్కౌంటర్
- భద్రతా బలగాలపై కాల్పులు జరిపిన మావోయిస్టులు
- అత్యాధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్న జవాన్లు



దండకారణ్యంలో మావోయిస్టుకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలు అణువణువునా గాలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మావోలు, పోలీస్ బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా, ఛత్తీస్గఢ్లో మరోసారి భద్రతా బలగాలు, మావోయిస్ట్ల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. బీజాపూర్ జిల్లా కర్చోలి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్కౌంటర్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ వర్గాలను టార్గెట్ చేసుకుని నక్సల్స్ చర్యలకు పాల్పడుతున్నట్లు నిఘా వర్గాలు ముందుగానే గ్రహించాయి. దీంతో దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేతకు పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా జల్లెడ పడుతున్నాయి. వారం రోజుల్లోనే సుమారు 20 మంది మావోయిస్టులను మట్టుబెట్టారు. బీజాపూర్ ఎస్పీ వి. వైష్ణవ్ తెలిపిన వివరాల ప్రకారం.. గంగలూరు అటవీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున డీఆర్జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు ఎదురుపడిన మావోయిస్టులు.. కాల్పులకు తెగబడ్డారని చెప్పారు. ఈ దాడిని తిప్పికొట్టిన దళాలు.. ఎదురు కాల్పులు జరపడంతో ఎనిమిది మంది మావోయిస్టు మృతి చెందినట్లు పేర్కొన్నారు. వారిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో అత్యాధునిక ఆయుధాలు, పేలు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతోందని ఎస్పీ అన్నారు.

# కోర్టుకు ట్రంప్ రూ.1,460 కోట్ల బాండ్

- బ్యాంకులు, బీమా సంస్థలను మోసం చేశారన్న కేసు
- 175 మిలియన్ డాలర్ల జరిమానా విధించిన కోర్టు



న్యూయార్క్: అమెరికా అధికార పీఠాన్ని రెండోసారి దక్కించుకునేందుకు బరిలోకి దిగిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ) తాజాగా కోర్టులో 175 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1,460 కోట్లు) బాండ్ సమర్పించారు. తద్వారా తనకు విధించిన 454 మిలియన్ డాలర్ల జరిమానా విషయంలో తదుపరి చర్యలు తీసుకోకుండా కోర్టు ఆదేశాల మేరకు నడుచుకొన్నారు. దీంతో ప్రభుత్వం ఆయన ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉండదు. ట్రంప్ తన ఆస్తుల మొత్తాన్ని వాస్తవిక విలువ కంటే అధికంగా చూపి బ్యాంకులు, బీమా సంస్థలను మోసం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కొన్నేళ్ల పాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలపై కేసు నమోదైంది. న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమోక్రాట్ నేత లెటిటియా జేమ్స్ ఈ దావా వేశారు. దీనిపై రెండున్నర నెలల పాటు విచారణ జరిపిన కోర్టు 454 మిలియన్ డాలర్ల జరిమానా విధిస్తూ ఫిబ్రవరిలో తీర్పు వెలువరించింది. దీనిపై అప్పీల్కు వెళ్తామని.. జరిమానాను రద్దు చేయాలని ట్రంప్ న్యాయవాదుల బృందం కోరింది. అప్పటి వరకు ఆస్తుల జప్తు వంటి కఠిన చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన కోర్టు హామీ కింద 175 మిలియన్ డాలర్లు కోర్టులో సమర్పించాలని ఆదేశించింది. ఒకవేళ పైకోర్టులో ట్రంప్ దోషిగా తేలితే.. తాజాగా దాఖలు చేసిన 175 మిలియన్ డాలర్ల బాండు ఆయనకు తిరిగి రాదు. అలాగే 454 మిలియన్ డాలర్ల మొత్తాన్ని వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ నిర్దోషిగా తేలితే ఆయన బాండును తిరిగి ఇచ్చేస్తారు. దీనిపై సెప్టెంబరులో వాదనలు జరగనున్నాయి. తనపై వచ్చిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని ట్రంప్ తొలి నుంచి వాదిస్తూ వస్తున్నారు. వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్తో తలపడేందుకు సిద్ధమైన ట్రంప్ను పలు న్యాయపరమైన వివాదాలు వెంటాడుతున్నాయి. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత క్యాపిటల్ హిల్ ఘటనలో ఆయన పాత్రపై ఇప్పటికే కోర్టులో విచారణ కొనసాగుతోంది. మరోవైపు రచయిత జీన్ కరోల్పై లైంగిక ఆరోపణల కేసులో ఆయన ఇప్పటికే కోర్టుకు 97 మిలియన్ డాలర్లు విలువ చేసే మొత్తాన్ని బాండు, నగదు రూపంలో సమర్పించారు. పులిట్జర్ పురస్కారం పొందిన పాత్రికేయులపై కేసు నమోదు చేసిన వ్యవహారంలో వారికి న్యాయపరమైన ఖర్చుల కింద కోర్టు ఆదేశాల మేరకు 3,92,638 డాలర్లు చెల్లించారు. మరోవైపు ఓ కంపెనీపై తప్పుడు కేసు విషయంలో బ్రిటిష్ కోర్టు ఆదేశాల మేరకు 3,82,000 డాలర్లు లీగల్ ఫీజుల కింద ఇవ్వాల్సి వచ్చింది.

## పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే హక్కు కేసీఆర్ బృందానికి లేదు

- ఫోన్ టాపింగ్పై అవసరం అయితే సిబిఐ విచారణ జరిపించండి
- రాష్ట్రపార్టీ అధికార ప్రతినిధి శ్రీనివాసులు నాయుడు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేసీఆర్ పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడుతున్నారని, కేసీఆర్, కేటీఆర్, హరీశ్వర్రావు ఏదేతే పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడుతున్నారో అది దయ్యాలు వేదాలు మాట్లాడినట్టుగా ఉందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి శ్రీనివాసులు నాయుడు విమర్శించారు . కేసీఆర్ను ఈ వేదిక నుంచి సూటిగా ప్రశ్నిస్తున్నది ఏమిటంటే గురిగింజవు నలువు గురిగింజకు తెలియదన్నట్లు ఈరోజు మీరు చేస్తున్న వ్యవహారం, మాట్లాడే తీరు అలా ఉందన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుంచి గతంలో మీరు కొనుక్కున్నప్పుడు, మీరు వలసలు తీసుకున్నప్పుడు ఆరోజు లేని సిగ్గు, లజ్జ.. ఎదుటివారు చేస్తుంటే ఈ రోజు ఎందుకు బాధపడుతున్నారు? నీవు నేర్పిన విద్యయే కదా నీరజాక్షా. అయ్యా కేసీఆర్.. మీకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకుల ఉసురు కొట్టి ఈ రోజు నువ్వు ఈ దుస్థితికి వచ్చావు. హ్యాట్రిక్ కొడతా అన్న నీవు.. హ్యాండ్ స్టిక్ పట్టుకునే స్టేజికి వచ్చావు. అయ్యా కేసీఆర్ నీవు చేసుకున్న పాపం నీ చుట్టూ తిరుగుతున్నది. నీవు, నీ బిడ్డను డాన్ లిక్కర్గా తయారు చేశావు. తెలంగాణ సమాజం ఈరోజు మహిళలందరూ సిగ్గుపడే పరిస్థితికి తెచ్చావు. దేశంలోని మహిళలందరూ తలదించుకునే పరిస్థితికి నీ బిడ్డను నీవు తయారు చేశావు. ఈ రోజు నీ బిడ్డను తీహార్ జెలులో పెట్టేలా చేశావు. సిగ్గు లేకుండా బయటికి వచ్చి మాట్లాడుతున్నావు. నువ్వు మా దగ్గర నుంచి తీసుకున్న ఎమ్మెల్యేలను మంత్రులుగా చేశావు. వారందరూ ఆ రోజు నీకు ఆత్మబంధువులయ్యారు. ఈ రోజేమో వారిని కుక్కలు, నక్కలు అని దరిద్రవు భాషను వాడుతున్నావు. ప్రజలచేత ఎన్నికైన శాసనసభ్యుల గురించి మాట్లాడుతున్నావు. నీకు ఇంగితజ్ఞానం, మతిస్థిమితం పోయింది. మీకు దాదావు 75 సంవత్సరాలు వస్తున్నాయి. ఇక రిటైర్మెంట్ తీసుకుని, పెన్షన్ తీసుకుని హాయిగా బ్రతకకుండా ఎందుకయ్యా నీకు ఈ దరిద్రవు రాజకీయాలు. నోరు విప్పితే అన్నీ అబద్ధాలు ఆడుతున్నావు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి గానీ, స్కామ్ల గురించి గానీ మాట్లాడకుండా.. ఎమ్మెల్యేల గురించి మాట్లాడుతున్నావు. మీ పార్టీలోకి తీసుకున్న ఎంత మంది ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించావు? ప్రతి పక్షాలను లేకుండా చేయాలని చూశావు. నీవు రాజ్యం ఏలుతున్న రోజుల్లో ప్రతిపక్షం ఉందా? నీవు ప్రతిపక్షాలను ఉంచావా? తెలంగాణ తెలుగుదేశం పార్టీకి టులెట్ బోర్డు పెట్టుకోవాల్సివస్తుంది.

దేవుడున్నాడు. వరి నాటితే వరే వస్తదని అంటారు కదా! కన్నతల్లి లాంటి తెలంగాణ తెలుగుదేశం పార్టీకి ఏ రోజైతే నీవు టులెట్ బోర్డు పెట్టాలని అన్నావో దేవుడు ఈ రోజు బీఆర్ఎస్ పార్టీకి టులెట్ బోర్డు పెట్టే స్థితికి తీసుకొచ్చాడు. నీ కర్మకు నువ్వే బాధ్యుడువి. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయించాలి. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అధికారులే కాకుండా బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఆ బీఆర్ఎస్ నాయకుల పేర్లను బయటపెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నాం. డిజిపినీ కూడా డిమాండ్ చేస్తున్నాం. ఎందుకు మీరు బీఆర్ఎస్ నాయకుల పేర్లను దాచిపెడుతున్నారు? మీకు చేతకాకపోతే సిబిఐకి ఇచ్చి విచారణ చేయించాలి. అంతేకాని ఎవరినీ వదిలిపెట్టవొద్దు. ఇంకొకరు ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే భయపడే విధంగా చర్యలు తీసుకోవాలి అని ముఖ్యమంత్రి ని శ్రీనివాసులు నాయుడు డిమాండ్ చేశారు.

## నీలం మధు ముదిరాజ్ను గెలిపించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధును అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలువునిచ్చారు ఈ మేరకు మంగళవారం నీలం మధు తన గెలువు కోసం బీసీలంతా సహకరించాలని విద్యానగర్లోని బీసీ భవన్ కు చేరుకొని ఆర్ కృష్ణయ్య కు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేసిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు నీలం మదును బీసీలంతా పార్టీలకతీతంగా గెలిపించుకోవాలని కృష్ణయ్య పిలువునిచ్చారు తెలంగాణలో పోటీ చేస్తున్న బీసీ బిడ్డలను పార్టీలకతీతంగా గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా బీసీలకు అన్యాయం చేస్తున్న పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని కృష్ణయ్య పిలువునిచ్చారు.

# ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమరయ్య

- ఉద్యమ స్ఫూర్తి కొమరయ్య కీర్తి అంటూ పేర్కొన్న ముఖ్యమంత్రి
- నేడే జయంతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు, ఆత్మ గౌరవ పతాకను ఎగురవేసేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. ఈనెల మూడవ తేదీన బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన త్యాగాన్ని, ఆయన ఉద్యమ స్ఫూర్తిని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన నుంచి విముక్తి పొంది ప్రజా పాలన ఏర్పడేందుకు దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ సాయుధ పోరులో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం చిర స్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, ఈ క్రమంలోనే పేద కుటుంబాలకు రెండొందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సంక్షేమ పథకాలు, రాయితీలు అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సాయుధ పోరాటం, సాయుధ పోరాట యోధుల నుంచి స్ఫూర్తిని పొంది వారి ఆశయమైన ప్రజా పాలన సాగిస్తున్నామని, ప్రతి ఒక్కరి అభిప్రాయాలకు విలువనిస్తూ, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కల్పించామని, మంత్రివర్గం మొదలు అన్ని నియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

# కడప పార్లమెంట్ స్థానానికి షర్మిల పోటీ

- ఏపీలో కాంగ్రెస్ లోక్సభ, అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితా
- విడుదల చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్లో ఐదు లోక్సభ, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మంగళవారం విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.

లోక్సభ అభ్యర్థులు వీరే..

కడప– వైఎస్ షర్మిల
కాకినాడ – పల్లం రాజు
బాపట్ల – జేడీ శీలం
రాజమహేంద్రవరం – గిడుగు రుద్రరాజు
కర్నూలు – రామ్ పుల్లయ్య యాదవ్


అసెంబ్లీ అభ్యర్థులు వీళ్లే..!

ఇచ్ఛాపురం– ఎం.చక్రవర్తిరెడ్డి
పలాస– మజ్జి త్రినాథ్బాబు
పాతపట్నం– కొప్పురోతు వెంకటరావు
శ్రీకాకుళం– పైడి నాగభూషణావు
ఆమదాలవలస – సన్నపాల అన్నాజీరావు
ఎచ్చెర్ల – కరిమజ్జి మల్లేశ్వరరావు
నరసన్నపేట – మంత్రి నరసింహమూర్తి
రాజాం (ఎస్సీ) – కంబాల రాజవర్ధన్
పాలకొండ (ఎస్టీ)– సరవ చంటిబాబు
పార్వతీపురం (ఎస్సీ)– బత్తిన మోహనరావు
సాలూరు (ఎస్టీ)– మువ్వల పుష్పారావు
చీపురుపల్లి – తుమ్మగంటి సూరినాయుడు
గజపతినగరం – గడవు కూర్మినాయుడు
విజయనగరం – సుంకరి సతీశ్ కుమార్
విశాఖ తూర్పు – గుత్తుల శ్రీనివాసరావు
మాడుగుల – బీబీఎస్ శ్రీనివాసరావు
పాడేరు (ఎస్టీ) – శటక బుల్లిబాబు
అనకాపల్లి – ఇల్లా రామ గంగాధరరావు
పెందుర్తి – పిరిడి భగత్
పాయకరావుపేట(ఎస్సీ)– బోని తాతారావు
తుని– జి.శ్రీనివాసరావు
ప్రత్తిపాడు– ఎన్వీవీ సత్యనారాయణ
పిఠాపురం– ఎం. సత్యానందరావు
కాకినాడ రూరల్– పిల్లి సత్యలక్ష్మి
పెద్దాపురం – తుమ్మల దొరబాబు
అనపర్తి– డా. యెల్ల శ్రీనివాసరావు
కాకినాడ సిటీ – చెక్క నూకరాజు
రామచంద్రపురం – కోట శ్రీనివాసరావు
ముమ్మిడివరం– పాలెపు ధర్మారావు
అమలాపురం (ఎస్సీ) – ఐతాబత్తుల సుభాషిణి
రాజోలు (ఎస్సీ) – ఎస్.ప్రసన్నకుమార్
కొత్తపేట – రౌతు ఈశ్వరరావు
మండపేట – కామన ప్రభాకరరావు
రాజానగరం – ముండ్రు వెంకట శ్రీనివాస్
రాజమండ్ర సిటీ – బోడ లక్ష్మి వెంకట ప్రసన్న
రాజమండ్ర రూరల్ – బాలేపల్లి మురళీధర్.
జగ్గంపేట – మారోతి వీవీ గణేశ్వరరావు
కొవ్వూరు (ఎస్సీ) – అరిగెల అరుణ కుమారి
నిడదవోలు – పెద్దిరెడ్డి సుబ్బారావు
పాలకొల్లు – కొలకలూరి అర్జునరావు
నరసాపురం – కానూరి ఉదయ భాస్కర కృష్ణప్రసాద్
భీమవరం – అంకెం సీతారాము
ఉండి – వేగేశ వెంకట గోపాలకృష్ణమ్
తణుకు – కడలి రామారావు
తాడేపల్లిగూడెం – మర్నీది శేఖర్
ఉంగుటూరు – పాతపాటి హరి కుమారరాజు
దెందులూరు – ఆలపాటి నర్సింహమూర్తి
పోలవరం (ఎస్టీ) – సృజన దువ్వెల
చింతలపూడి (ఎస్సీ) – పున్నమట్ల ఎలీజ
తిరువూరు (ఎస్సీ) – లాం తాంతియా కుమారి
నూజివీడు– మరీదు కృష్ణ
గుడివాడ – వడ్డాది గోవిందరావు
కైకలూరు– బొడ్డు నోబెల్
పెడన – శొంటి నాగరాజు
మచిలీపట్నం – అబ్దుల్ మతీన్
అవనిగడ్డ – అందే శ్రీరామమూర్తి
పామర్రు (ఎస్సీ) – డీవై దాస్
పెనమలూరు– ఎలిశాల సుబ్రహ్మణ్యం
మైలవరం – బొర్రా కిరణ్
నందిగామ (ఎస్సీ)– మందా వజ్రయ్య
పెదకూరపాడు – పమిడి నాగేశ్వరరావు
తాడికొండ (ఎస్సీ) – చిలకా విజయ్కుమార్
పొన్నూరు– జక్కా రవీంద్రనాథ్
వేమూరు (ఎస్సీ)– బూర్గా సుబ్బారావు
ప్రత్తిపాడు (ఎస్సీ)– కె.వినయ్ కుమార్
గుంటూరు తూర్పు – షేక్ మస్తాన్ వలీ
చిలకలూరిపేట – మద్దుల రాధాకృష్ణ
నరసరావుపేట –షేక్ మహబూబ్ బాషా
వినుకొండ – చెన్నా శ్రీనివాసరావు
గురజాల – టి.యలమందరెడ్డి
మాచర్ల – వై. రామచంద్రరెడ్డి
దర్శి – పొట్లూరి కొండారెడ్డి
అద్దంకి – అడుసుమిల్లి కిశోర్బాబు
ఒంగోలు – బి. రమేశ్ బాబు అలియాస్ బీఆర్ గౌస్
కందుకూరు – సయీద్ గౌస్ మొహిద్దీన్
కొండపి (ఎస్సీ) – శ్రీపతి సతీష్
మార్కాపురం – షేక్ సైదా
గిద్దలూరు – పగడాల పెద్ద రంగస్వామి
కనిగిరి – కదిరి భవాని
ఆత్మకూరు – చెవూరు శ్రీధరరెడ్డి
కొవ్వూరు –ఎన్.మోహన్
నెల్లూరు రూరల్ – షేక్ ఫయాజ్
సర్వేపల్లి – పూల చంద్రశేఖర్
గూడూరు (ఎస్సీ) – వేమయ్య చిల్లకూరి
సూళ్లూరుపేట (ఎస్సీ) – గాది తిలక్బాబు
ఉదయగిరి – సోము అనిల్ కుమార్రెడ్డి
బద్వేల్ (ఎస్సీ) – నీరుగట్టు దొర విజయజ్యోతి
కోడూరు (ఎస్సీ) – గోసాల దేవి
రాయచోటి – షేక్ అల్లాబక్ష్
నందికొట్కూరు (ఎస్సీ)– తొగురు ఆర్థర్
నంద్యాల – గోకుల కృష్ణారెడ్డి
కోడుమూరు (ఎస్సీ) – పరిగెళ్ల మురళీకృష్ణ
రాయదుర్గ్ – ఎంబీ చిన్న అప్పయ్య
ఉరవకొండ – వై.మధుసూదన్ రెడ్డి
గుంతకల్ – కావలి ప్రభాకర్
తాడిపత్రి – గుజ్జల నాగిరెడ్డి
శింగనమల (ఎస్సీ) – సాకె శైలజానాథ్
రాప్తాడు – ఆది ఆంధ్రా శంకరయ్య
మడకశిర (ఎస్సీ) – కరికెర సుధాకర్
హిందూపురం – వి.నాగరాజు
పెనుకొండ – నరసింహప్ప
పుట్టపర్తి – మధుసూదన్ రెడ్డి
కదిరి – కేఎస్ షానవాజ్
తంబళ్లపల్లి – ఎం.ఎన్. చంద్రశేఖర్రెడ్డి
పీలేరు – బి. సోమశేఖర్ రెడ్డి
మదనపల్లి – పవన్ కుమార్ రెడ్డి
పుంగనూరు –డా.జి.మురళీ మోహన్ యాదవ్
చంద్రగిరి – కనుపర్తి శ్రీనివాసులు
శ్రీకాళహస్తి – డా. రాజేశ్నాయుడు పోతుగుంట
సత్యవేడు (ఎస్సీ) – బాలగురువం బాబు
నగరి – పోచారెడ్డి రాకేశ్ రెడ్డి
చిత్తూరు – జి.తికారామ్
పలమనేరు – బి. శివశంకర్
కుప్పం – ఆవుల గోవిందరాజులు (ఆవుల గోపి)

## బీఆర్ఎస్ నేతల చిట్టాలన్నీ నా దగ్గరున్నాయి

# బయట పెడితే తట్టుకోలేరు

- ఇటీవలే కూతురుతో కలిసి కాంగ్రెస్లో చేరిన కడియం
- తనపై విమర్శలు చేస్తున్న వారి చరిత్ర తనకు తెలుసని హెచ్చరిక
- కేసీఆర్పై తనకు గౌరవం ఉందని, ఆయనపై విమర్శలు చేయబోనని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ నేతలందరి చిట్టాలు తన వద్ద ఉన్నాయని, వాటిని బయటపెడితే తట్టుకోలేరని కడియం శ్రీహరి వార్నింగ్ ఇచ్చారు. తాను పార్టీ మారడంపై విమర్శలు చేస్తున్న వారి చరిత్ర తనకు తెలుసన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ను వీడటం బాధగానే ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరక తప్పలేదని వివరించారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పై తనకు గౌరవం ఉందని, ప్రత్యేకంగా ఆయనపై ఎలాంటి విమర్శలు చేయదలుచుకోలేదని అన్నారు.

**నాపై మాత్రమే విమర్శలు ఎందుకు? :** ఎంతోమంది నేతలు పార్టీ మారుతున్నా ఎవరిపైనా స్పందించని బీఆర్ఎస్ నేతలు తనను మాత్రం ఎందుకు టార్గెట్ చేసినట్లు మాట్లాడుతున్నారని అడిగారు. తన విషయంలో వారు మాట్లాడే పద్ధతి బాగోలేదన్నారు. జిల్లా స్థాయి నేతలు కూడా తనపై అనవసర కామెంట్స్ చేయడాన్ని కడియం ప్రస్తావించారు.

**ఎర్రబెల్లి, పల్లా, రసమయిలపై ఫైర్ :** పాలకుర్తి ప్రజలు చీకొట్టినా ఎర్రబెల్లి దయాకర్ కు బుద్ధి రాలేదని, ఆయన ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియదని కడియం ఎద్దేవా చేశారు. అహంకారవు మాటలు తగ్గించుకుంటే ఆయనకే మంచిదని హితవు పలికారు. బీఆర్ఎస్కు ఇలాంటి దుస్థితి రావడానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి వంటి నేతలే కారణమని కడియం ఆరోపించారు. తనపై ఆయన చేసినవన్నీ అసత్య ఆరోపణలేనని కొట్టిపారేశారు. పల్లా ఆరోపణలకు ఆధారాలు చూపిం చకుంటే ఆయనను జనగామలో బట్టలు ఊడదీసి నిలబెడతానని కడియం శ్రీహరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్కు కూడా కడియం వార్నింగ్ ఇచ్చారు. మానుకొండూరు ప్రజలు చిత్తుగా ఓడించినా బుద్ధి లేకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

**బీజేపీని అడ్డుకోవడం కాంగ్రెస్ కే సాధ్యం :** బీజేపీని అడ్డుకునే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. సీబీఐ, ఈడీలను ప్రయోగించి విపక్షాల నేతలను లొంగదీసుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీలో చేరితే ఎలాంటి నేతలైనా సరే పునీతులు అవుతారని, అదే కాంగ్రెస్ లో చేరితే అవినీతిపరులు అవుతారని అన్నట్లు బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని నాలుగు వందల సీట్లలో గెలిపిస్తే వారు రాజ్యాంగాన్నే మార్చేస్తారని కడియం ఆందోళన వ్యక్తం చేశారు.



# అందుకే కడప నుంచి పోటీ చేస్తున్నా

● చిన్నాన్నను చంపిన వ్యక్తికి జగనన్న అండ.. తట్టుకోలేక పోతున్నా ● గత ఎన్నికల్లో వివేకా హత్యను వైసీపీ రాజకీయ కోసం వాడుకుంది ● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ఇడుపులపాయ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వివేకానందరెడ్డిని హత్య చేసిన వాళ్లకే జగన్ మోహన్ రెడ్డి కడప ఎంపీ టికెట్ ఇచ్చారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరవున ఎన్నికల్లో పోటీ చేసే లోక్సభ, అసెంబ్లీ అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటించిన అనంతరం ఇడుపులపాయలో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తరవున కడప పార్లమెంట్కి పోటీ చేస్తున్నా. నేను తీసుకున్న ఈ నిర్ణయం అంత సులువైంది కాదని తెలుసు. నేను పోటీలో ఉంటే మా కుటుంబం నిట్ట నిలువునా చీలిపోతుందని తెలిసే నిర్ణయం తీసుకున్నా. గత ఎన్నికల ముందు షర్మిల నా చెల్లెలు కాదు. నా బిడ్డ అని జగన్ అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నన్ను పూర్తిగా విస్మరించారు. నా అనుకున్న వాళ్లను జగన్ నాశనం చేశారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించారు. హంతకులు తప్పించుకొని తిరుగుతున్నా శిక్ష పడకుండా జగన్ వారిని కాపాడుతున్నారు. చిన్నాన్నను హత్య చేయించిన అవినాష్రెడ్డికి జగన్ వైసీపీ టికెట్ ఇవ్వడం తట్టుకోలేక పోయా. గత ఎన్నికల్లో వివేకా హత్యను వైసీపీ రాజకీయ కోసం వాడుకుంది. హత్య చేయించిన వారికి టికెట్ ఇస్తే ప్రజలు హర్షించరని తెలిసినా అతనికే టికెట్ ఇచ్చారు. వివేకా చివరి కోరిక నేను కడప ఎంపీగా పోటీ చేయాలి. ఆయన కోరిక నెరవేర్చడానికే కడప ఎంపీగా బరిలో దిగుతున్నా. సునీత కోర్టుల చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం పోరాడుతోంది.

# కాంగ్రెస్ లోక్సభ... అసెంబ్లీ అభ్యర్థులు వీరే

● కడప లోక్సభ నుంచి నుంచి షర్మిల పోటీ ● శింగనమల అసెంబ్లీ బరిలో మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ● గుంటూరు తూర్పు నుంచి షేక్ మస్తాన్ వలీ ● ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ టికెట్లు ● నందికొట్కూరు నుంచి ఆర్థర్ ● చింతలపూడి నుంచి ఎలిజా ● కాకినాడ లోక్సభ నుంచి పల్లం రాజు



కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో ఐదు లోక్సభ, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మంగళవారం విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.

**లోక్సభ అభ్యర్థులు వీరే :** కడప– వైఎస్ షర్మిల, కాకినాడ – పల్లం రాజు, బాపట్ల – జేడీ శీలం. రాజమహేంద్రవరం – గిడుగు రుద్రరాజు. కర్నూలు – రామ్ పుల్లయ్య యాదవ్ పోటీ చేయనున్నారు.

**అసెంబ్లీ అభ్యర్థులు వీరే :** ఇచ్ఛాపురం– ఎం.చక్రవర్తిరెడ్డి, పలాస– మజ్జి త్రినాథ్బాబు, పాతపట్నం– కొప్పురోతు వెంకటరావు, శ్రీకాకుళం– పైడి నాగభూషణరావు, ఆమదాలవలస – సన్నపాల అన్నాజీరావు, ఎచ్చెర్ల – కరిమజ్జి మల్లేశ్వరరావు, నరసన్నపేట – మంత్రి నరసింహమూర్తి, రాజాం (ఎస్సీ) – కంబాల రాజవర్ధన్, పాలకొండ (ఎస్టీ)– సరవ చంటిబాబు, పార్వతీపురం (ఎస్సీ)– బత్తిన మోహనరావు, సాలూరు (ఎస్టీ)– ముచ్చల పుష్పా రావు, చీపురుపల్లి – తుమ్మగంటి సూరినాయుడు, గజపతినగరం – గడవు కూర్మినాయుడు, విజయనగరం – సుంకరి సతీశ్ కుమార్, విశాఖ తూర్పు – గుత్తుల శ్రీనివాసరావు, మాడుగుల – బీబీఎస్ శ్రీనివాసరావు, పాడేరు (ఎస్టీ) – శతక బుల్లి బాబు, అనకాపల్లి – ఇల్లా రామ గంగాధరరావు, పెందుర్తి – పిరిడి భగత్, పాయకరావుపేట(ఎస్సీ)– బోని తాతారావు, తుని– జి.శ్రీనివాసరావు, ప్రత్తి పాడు– ఎన్వీవీ సత్యనారాయణ, పిఠాపురం– ఎం. సత్యానందరావు, కాకినాడ రూరల్– పిల్లి సత్యలక్ష్మి, పెద్దాపురం – తుమ్మల దొరబాబు, అనపర్తి– డా. యెల్ల శ్రీనివాసరావు, కాకినాడ సిటీ – చెక్క నూకరాజు, రామచంద్రపురం – కోట శ్రీనివాసరావు, ముమ్మిడివరం– పాలెపు ధర్మారావు, అమలాపురం (ఎస్సీ) – ఐతాబత్తుల సుభాషిణి, రాజోలు (ఎస్సీ) – ఎస్.ప్రసన్నకుమార్, కొత్తపేట – రౌతు ఈశ్వరరావు, మండపేట – కామన ప్రభాకరరావు, రాజానగరం – ముండ్రు వెంకట శ్రీనివాస్, రాజమండ్రి సిటీ – బోడ లక్ష్మి వెంకట ప్రసన్న, రాజమండ్రి రూరల్ – బాలేపల్లి మురళీధర్, జగ్గంపేట – మారోతి వీవీ గణేశ్వరరావు, కొవ్వూరు (ఎస్సీ) – అరిగెల అరుణ కుమారి, నిడదవోలు – పెద్దిరెడ్డి సుబ్బారావు, పాలకొల్లు – కొలకలూరి అర్జునరావు, నరసాపురం – కానూరి ఉదయ భాస్కర కృష్ణప్రసాద్, భీమవరం – అంకెం సీతారాము, ఉండి – వేగేశ వెంకట గోపాలకృష్ణమ్, తణుకు – కడలి రామారావు, తాడేపల్లిగూడెం – మర్నీది శేఖర్, ఉంగుటూరు – పాతపాటి హరి కుమారరాజు, దెందులూరు – ఆలపాటి నర్సింహమూర్తి, పోలవరం (ఎస్టీ) – సృజన దువ్వెల, చింతలపూడి (ఎస్సీ) – వున్నమట్ల ఎలీజ, తిరువూరు (ఎస్సీ) – లాం తాంతియా కుమారి, నూజివీడు– మరీదు కృష్ణ, గుడివాడ – వడ్డాది గోవిందరావు, కైకలూరు– బొడ్డు నోబెల్, పెడన – శొంటి నాగరాజు, మచిలీపట్నం – అబ్దుల్ మతీన్, అవనిగడ్డ – అందే శ్రీరామమూర్తి, పామర్రు (ఎస్సీ) – డీవై దాస్, పెనమలూరు– ఎలిశాల సుబ్రహ్మణ్యం, మైలవరం – బొర్రా కిరణ్, నందిగామ (ఎస్సీ)– మందా వజ్రయ్య, పెదకూరపాడు – పమిడి నాగేశ్వరరావు, తాడికొండ (ఎస్సీ) – చిలకా విజయ్కుమార్, పొన్నూరు– జక్కా రవీంద్రనాథ్, వేమూరు (ఎస్సీ)– బూర్గా సుబ్బారావు, ప్రత్తిపాడు (ఎస్సీ)– కె.వినయ్ కుమార్, గుంటూరు తూర్పు – షేక్ మస్తాన్ వలీ, చిలకలూరిపేట – మద్దుల రాధాకృష్ణ, నరసరావుపేట –షేక్ మహబూబ్ బాషా, వినుకొండ – చెన్నా శ్రీనివాసరావు, గురజాల – టి.యలమందరెడ్డి, మాచర్ల – వై. రామచంద్రరెడ్డి, దర్శి – పొట్లూరి కొండారెడ్డి, అద్దంకి – అడుసుమిల్లి కిశోర్బాబు, ఒంగోలు – బి. రమేశ్ బాబు అలియాస్ బీఆర్ గౌస్, కందుకూరు – సయీద్ గౌస్ మొహిద్దీన్, కొండపి (ఎస్సీ) – శ్రీపతి సతీష్, మార్కాపురం – షేక్ సైదా, గిద్దలూరు – పగడాల పెద్ద రంగస్వామి, కనిగిరి – కదిరి భవాని, ఆత్మకూరు – చెవూరు శ్రీధరరెడ్డి, కొవ్వూరు –ఎన్.మోహన్, నెల్లూరు రూరల్ – షేక్ ఫయాజ్, సర్వేపల్లి – పూల చంద్రశేఖర్, గూడూరు (ఎస్సీ) – వేమయ్య చిల్లకూరి, సూళ్లూరుపేట (ఎస్సీ) – గాది తిలక్బాబు, ఉదయగిరి – సోము అనిల్ కుమార్రెడ్డి, బద్వేల్ (ఎస్సీ) – నీరుగట్టు దొర విజయజ్యోతి, కోడూరు (ఎస్సీ) – గోసాల దేవి, రాయచోటి – షేక్ అల్లాబక్ష్, నందికొట్కూరు (ఎస్సీ)– తొగురు ఆర్థర్, నంద్యాల – గోకుల కృష్ణారెడ్డి, కోడుమూరు (ఎస్సీ) – పరిగెళ్ల మురళీకృష్ణ, రాయదుర్గ్ – ఎంబీ చిన్న అప్పయ్య, ఉరవకొండ – వై.మధుసూదన్ రెడ్డి, గుంతకల్ – కావలి ప్రభాకర్, తాడిపత్రి – గుజ్జల నాగిరెడ్డి, శింగనమల (ఎస్సీ) – సాకె శైలజానాథ్, రాప్తాడు – ఆది ఆంధ్రా శంకరయ్య, మడకశిర (ఎస్సీ) – కరికెర సుధాకర్, హిందూపూరం – వి.నాగరాజు, పెనుకొండ – నరసింహప్ప, పుట్టపర్తి – మధుసూదన్ రెడ్డి, కదిరి – కేఎస్ షానవాజ్, తంబళ్లపల్లి – ఎం.ఎన్. చంద్రశేఖర్రెడ్డి, పీలేరు – బి. సోమశేఖర్ రెడ్డి, మదనపల్లి – పవన్ కుమార్ రెడ్డి, పుంగనూరు –డా.జి.మురళీ మోహన్ యాదవ్, చంద్రగిరి – కనుపర్తి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి – డా. రాజేశ్ నాయుడు పోతుగుంట, సత్యవేడు (ఎస్సీ) – బాలగురువం బాబు. నగరి – పోచారెడ్డి రాకేశ్ రెడ్డి. చిత్తూరు – జి.తికారామ్. పలమనేరు – బి. శివశంకర్. కుప్పం – ఆవుల గోవిందరాజులు (ఆవుల గోపి) పోటీ చేయనున్నారు.



## జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్తో నేతల భేటీ

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో విజయవాడ వెస్ట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పిఠాపురంలో వీరు సమావేశం అయ్యారు. ఆయనతో పాటు కైకలూరు నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కూడా ఉన్నారు. అలాగే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో పిఠాపురం టీడీపీ ఇంఛార్జి వర్మ , పెద్దాపురం ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప సమావేశమయ్యారు.

ఎన్నికల ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ను పరిశీలించిన

## స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా



ఏలూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ను పరిశీలించేందుకు మంగళవారం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా ఏలూరు విచ్చేసారు. తొలుత కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ మీడియా కంట్రోల్ రూమ్ ను సందర్శించా రు. తొలుత మీడియా కంట్రోల్ రూమ్ నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా లో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అందుకు సంబందించిన వివరాలను తెలియజేస్తూ మీడియా లో వచ్చే ప్రతికూల వార్తలు,పిర్యాదులకు సంబందించి వివరాలు కంట్రోల్ రూం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు చేరవేయబడుతుందని పిమ్మట అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అనంతరం సోషల్ మీడియా లో వచ్చే అంశాలపై స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా ఏ విధంగా వాటిని పరిష్కరిస్తున్నదీ సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సోషల్ మీడియాకు సంబంధించి పేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, మాధ్యమాలలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలు, సంబంధిత అంశాలను పరిశీలించి వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపడం ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం సి విజిల్ పర్యవేక్షక విభాగాన్ని స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా పరిశీలించారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీం లు, ఫ్లైయింగ్ సర్వేలెన్స్ టీం లు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబంధించి ఆయా వాహనాలకు అమర్చిన జి. పి ఎస్. విధానం ద్వారా ఆయా వాహనాలు ఎక్కడ ఉన్నది,ఆయా నిఘా బృందాల కదలికలను పరిశీలించే కంట్రోల్ రూమ్ నిర్వహణా తీరును ఆయన పరిశీలించారు. అనంతరం ఎన్నికల కమిషన్ కు రోజూవారీ నివేదికలు పంపే విభాగాన్ని ఆయన సందర్శించారు. అనంతరం జిల్లాలో ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్,జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా కు వివరించారు. తొలుత జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా తిలకించారు. తొలుత స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా కు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి స్వాగతం పలికారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి ఎం. సూర్యతేజ, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, డి అర్ వో డి.పుష్పమణి, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్ కె. ఖాజావలి, ఎం. సూర్యతేజ, వై. భవాని శంకరి, కె. అద్దయ్య,ఎం. ముక్కంటి పలువురు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మతీన్

మచిలీపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ మతీన్ పేరును ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఆయన 1999 నుండి కాంగ్రెస్ లో కొనసాగుతున్నారు. మచిలీపట్నం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ గా, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ గా, రెండు పర్యాయాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా, పెడన నియోజకవర్గ పరిశీలకునిగా ఆయన సేవలందించారు. మతీన్ అభ్యర్థిత్వం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మకూరు అభివృద్ధికి మేనిఫెస్టో విడుదల

### నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి



ఆత్మకూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి రూపొందించిన ప్రత్యేక మేనిఫెస్టో ను నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి, పార్టీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఇతర ముఖ్యనేతలతో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈ మేరకు ఆత్మకూరులో పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మేనిఫెస్టోలోని పొందుపరిచిన అంశాలకు వివరిస్తూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పురాతన మసీదులు, దేవాలయాలు పునరుద్ధరిస్తామని, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్లు నిర్మిస్తామని అన్నారు. సంగం, ఎఎస్ పేట, చేజర్ల, మర్రిపాడు మండల కేంద్రాల్లో బస్టాండులు, కళ్యాణ మండపాలు, షాదీ మంజిల్, కమ్యూనిటీ హాల్లు నిర్మాణం, పాలిటెక్నిక్/ ఐటిఐ కాలేజీలు నిర్మాణం చేపడతామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మెట్టు/ మాగాని పంటలు నిల్వ చేసుకునేందుకు మద్దతు ధర పొందేందుకు కోల్డ్ స్టోరేజీలు నిర్మిస్తామని, మౌలిక సదుపాయాలు కల్పించి, స్మశాన వాటికలు నిర్మాణం చేపడతామని అన్నారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్, విశ్రాంతి గదులు, సైడ్ కాలువలు, ట్రాఫిక్ సంకేత బోర్డులు మొదలగు అదనపు మౌలిక సదుపాయాలు సంగం మండలం దువ్వూరు జాతీయ రహదారి 67 నండి మర్రిపాడు మండలం బాట వరకు ఏర్పాటు. నిరుద్యోగ యువతకోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి పోటీ పరీక్షలు సిద్ధం చేయడం, నియోజకవర్గంలో 5వేల మంది నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆత్మకూరులో జూనియర్, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాలు, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నిర్మాణం చేపడతామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి విజయసాయి రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియెజక వర్గం వైఎస్సార్సీపీకి కంచుకోటని, మేకపాటి కుటుంబం నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజాసేవలోనే ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విక్రమ్ రెడ్డిని, ఎంపీగా తననూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలించిన 5 సంవత్సరాల కాలంలో సంక్షేమం అభివృద్ధి అందించడంలో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయికి పరిపాలన తెచ్చి గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించేందుకు వాలంటీర్ వ్యవస్థ తెచ్చారని అన్నారు. మధ్యవర్తులు, దళారుల వ్యవస్థ సమూలంగా రూపుమాపేందుకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ కింద లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం వంటి వినూత్న సంస్కరణలు తెచ్చి దేశంలో మరే ఇతర రాష్ట్రంలో, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు అందించి సుపరిపాలనలో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీ, ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధిలో ప్రగతి పథంలో నడిపించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

**బీజేపీలో కలిసిపోనున్న టీడీపీ, జనసేన :** ఎన్నికల్లో ఓటమి అనంతరం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ బీజేపీలో కలిసిపోతాయని, టీడీపీకి ఇవే చివరి ఎన్నికలని అన్నారు. కేవలం కొద్ది సీట్లతో ఆ కూటమి ప్రతిపక్షంలో కూర్చుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చామని అది కూడా బయటనుంచి అంశాల వారీగా మాత్రమే మద్దతు ఇచ్చామని అన్నారు, కేవలం దురుద్దేశంతోనే చంద్రబాబు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. చంద్రబాబు సంపద సృష్టిస్తానని చెబుతున్నాడని, అయితే ఆయన సృష్టించిన సంపద ఆయన కుటుంబం కోసం, తన సామాజిక వర్గం కోసం మాత్రమేనని, రాష్ట్రంలోని పేద, బుడుగు, బలహీన వర్గాల కోసం కాదని అన్నారు. చంద్రబాబు 5 కేసుల్లో ఏ1గా ఉన్నాడని, 2 నెలల పాటు జైల్లో ఉన్నాడని, వేల కోట్లు ప్రజాధనం దోచుకొని విదేశాలకు తరలించాడని అన్నారు. బుడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.

**ప్రాణం ఉన్నంత వరకూ వైఎస్ కుటుంబంతోనే :** వైఎస్ కుటుంబంతో తనది 40 సంవత్సరాల అనుబంధమని, చార్టెడ్ అకౌంటెంట్ పూర్తి చేసిన అనంతరం వైఎస్ రాజారెడ్డి వద్ద పనిచేశానని, అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్ద పనిచేశానని అన్నారు. ఆ కుటంబం ఆశీస్సులతో రాజకీయాల్లోకి ప్రవేశించానని అన్నారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కోసం పనిచేస్తున్నానని అన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు వైఎస్ కుటుంబంతోనే ఉంటానని అన్నారు. **పరిశ్రమ తెస్తాం :** ఆత్మకూరు, ఉదయగిరి మండలాలు అభివృద్ధికి, ఈ ప్రాంతంలో ఉద్యోగాల కల్పనకు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు వెలిగొండ టన్నెల్ నిర్మాణం పూర్తి చేసానని మాట్లాడుతున్నాడని, అయితే ఆయన కేవలం రెండు కిలోమీటర్ల మేర మాత్రమే పూర్తి చేయగలిగాడని, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రాజక్టు పూర్తి చేసి జగన్మోహన్ రెడ్డి జాతికి అంకితం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. **పార్టీకి కార్యకర్తలే మూలస్థంబాలు :** ఏ రాజకీయ పార్టీ అయినా సంతోషంగా ఉండేందుకు కార్యకర్తలే మూల స్థంబాలని, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలను ఇప్పటికీ నిర్లక్ష్యం చేయదని, పుకార్లను తిప్పికొట్టాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో, 200 కార్పొరేషన్ పదవుల్లో, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఇతర పదవుల్లో సామాజిక న్యాయం పాటించిందని అన్నారు. అంతకు ముందు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టో పొందుపరిచిన అభివృద్ధి అంశాలను వివరించారు. ఆత్మకూరు నుంచి వైఎస్ఆర్సీపీ కి అత్యధిక మెజారిటీ బహుమతిగా ఇవ్వాలని కోరారు. అంతకు ముందు సంగం జంక్షన్ నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లకూరు ఆదిశేషయ్య, చేజర్ల మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, అనంతసాగరం మండల అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, కన్వీనర్లు మల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, బుర్ర సుబ్బిరెడ్డి, చిట్టమూరు జితేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్టర్డ్ పార్టీగానే జనసేన

● ఫ్రీ సింబల్గా గాజు గ్లాసు గుర్తు ● గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల జాబితా విడుదల చేసిన ఈసీ ● గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో వైసీపీ, టీడీపీ ● వైసీపీకి ఫ్యాన్, టీడీపీకి సైకిల్ గుర్తులు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలు, గుర్తింపు లేని పార్టీల జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం ఏపీ సీఈవో పార్టీల జాబితాను విడుదల చేశారు. గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీల జాబితాలో వైసీపీ, టీడీపీ ఉన్నాయి. వైసీపీకి ఫ్యాన్ గుర్తు, టీడీపీకి సైకిల్ గుర్తును కేటాయించారు. రిజిస్టర్డ్ పార్టీల జాబితాలో జనసేన ఉంది. జనసేన గుర్తు గాజు గ్లాసును ఫ్రీ సింబల్స్ జాబితాలో ఈసీ ఉంచింది. ఇది జనసేనను కలవరపాటుకు గురి చేస్తోంది. ఈ అంశంపై న్యాయ నిపుణల సలహా తీసుకోవాలని భావిస్తోంది.

## పింఛన్ల రద్దుకు చంద్రబాబు కుట్ర

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : సామాజిక పింఛన్లను రద్దు చేసేందుకు తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు కుట్ర చేస్తున్నారని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ విమర్శించారు. ప్రజలకు ఇంటి వద్దనే సేవలందిస్తున్న వాలంటీర్ల పై కక్షతోనే చంద్రబాబు పెన్షన్ల పంపిణీకి అడ్డుపడి వృద్ధుల ఉసురు పోసుకుంటున్నారని ఘాటుగా ధ్వజమెత్తారు. ప్రతినెల ఒకటో తేదీని ఇంటికి వచ్చి తలుపు తట్టి పింఛన్లు అందజేసే వాలంటీర్లపై తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కక్షగట్టాయని విమర్శించారు. కొత్త ప్రభుత్వం వచ్చేదాకా దాదాపు మూడు నెలల పాటు ఇంటి వద్ద పెన్షన్లు అందుకోలేక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, రోగగ్రస్తులు, ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడేలా చంద్రబాబు అండ్ కో చేశారని ఆకుల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ వెనుక ఉన్న నిమ్మగడ్డ రమేష్ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి అని, ఆ సంస్థ ద్వారా కేంద్ర ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేసి వాలంటీర్ ద్వారా పింఛన్లు పంపిణీ ఆపు చేయించారని వివరించారు. సకాలంలో పింఛన్లు రావనే బాధతో చిత్తూరు జిల్లా వెంకటగిరిలో ఒకరు, కాకినాడ రూరల్ లో ఒకరు పెన్షనర్లు మృతి చెందారని,ఈ మరణాలకు కారణం చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.

## గురుకుల అడ్మిషన్లకు దరఖాస్తు గడువు పెంపు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును 31-03-2024 నుండి 05-04-2024 వరకు పొడగించినట్లు ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్. నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో 5,6,7, 8 తరగతులలో మిగిలిపోయిన సీట్లు(బ్యాక్ లాగ్ సీట్లు), ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన -2024, ∫ా -2024 లకు దరఖాస్తు గడువును ఈ నెల 5వ తేదీ వరకు పొడగించినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు ఏప్రియల్ 5 లోపు వెబ్ సైట్లో దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా పంపించాలని నరసింహారావు కోరారు.

## సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టండి

● పారశెల్లి, తెలగవలస పంచాయతీల్లో జన జాతరలా క్రిష్ణదాస్ ఎన్నికల ప్రచారం ● రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్




నరసన్నపేట బ్యూరో ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీ ఓటుతో మద్దతు పలకాలని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మంగళవారం నరసన్నపేట మండలం పారశెల్లి, తెలగవలస పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్లలో పేద ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.

పేద ప్రజలకు మేలు చేసిన జగనన్నకు, దాసన్నకు అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో క్రిష్ణదాస్ కు, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడులకు బ్రహ్మ రథం పట్టారు. ఇంటింటా నుదుట కుంకుమ తిలకాలు, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలన కావాలంటే అందరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచారం లో మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు ప్రచార రథం ముగ్గు డాన్సులు చేశారు. ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కి, మరో ఓటు మన ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ కి వేయాలని కోరారు.

# ఎవర్నడిగినా సైకిల్ అంటున్నారు

● వైసీపీ గుర్తు గురించి ప్రజలకు తెలియదు ● పార్టీ గుర్తు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలి ● మంత్రి ధర్మాన ప్రసాద రావు కీలక వ్యాఖ్యలు



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ గుర్తు ఫ్యాన్ గురించి ప్రజలకు పెద్దగా తెలియదని ధర్మాన ప్రసాదరావు చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఏ పార్టీకి ఓటు వేస్తానంటే ఫ్యాన్ గురించి చెప్పడం లేదని ఆయనంటున్నారు. ఎవరికి ఓటేస్తారని ఎవరిని అడిగినా కూడా టీడీపీ అధినేత చంద్రబాబుకే అంటున్నారన్నారు. ఏ గుర్తుకు ఓటేస్తారు అంటే సైకిల్, హస్తం గుర్తు పేర్లే చెబుతున్నారని, వైసీపీ గుర్తు ఫ్యాన్ గురించి ఎవరూ చెప్పడం లేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ పార్టీ గుర్తు తెలియటం లేదని పార్టీ సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. శ్రీకాకుళం రూరల్ మండలం బెండివానిపేటలో ధర్మాన ప్రసాదరావు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ గుర్తు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లండని పార్టీ కార్యకర్తలను ధర్మాన ప్రసాద రావు కోరారు. పార్టీ గుర్తు ఏంటో కూడా ఓటర్లకు తెలియడంలేదని ధర్మాన చేసిన కామెంట్స్ చర్చనీయాంశమయ్యాయి. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎన్నికల సమయం వచ్చేసినా ఇంకా ఓటర్లకు వైసీపీ గుర్తు తెలియకపోవడమేంటని వైసీపీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆయన ఫ్యాన్ గుర్తుపైనే గత ఎన్నికల్లో గెలిచారు. ధర్మాన ప్రసాదరావు ఇటీవలి కాలంలో ఇంతే వివాదాస్పదంగా మాట్లాడుతున్నారు. ఏదైనా సమావేశం పెడితే ఎవరికి ఓటేస్తారని సభకు వచ్చిన వారిని అడుగుతారు. వారు ఫ్యాన్ గురించి తప్ప మిగతా గుర్తుల గురించి చెబుతారు. దీంతో ఆయన పలుమార్లు అసహనానికి గురయ్యారు మగవాళ్లు పోరంబోకులని ఓ సారి వ్యాఖ్యానించారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఆచీతూచి పద్ధతిగా మాట్లాడే ధర్మాన ఇప్పుడు నోరు జారుతున్నారు. ఆసరా సభల నుంచి మహిళలు బయటకు వెళ్లకుండా గేట్లకు తాళాలు వేయించడం, వారి కోసం వచ్చిన ఆటోలు తీయవద్దని చెప్పడం ధర్మాన స్టైల్ కానేకాదు. పెద్దసభ జరిగినవుడు కొంతమంది మధ్యలోనే వెళ్లిపోతారని, అంతమాత్రాన పెద్దగా చూడాల్సిన అవస రం లేదని, తన నియోజకవర్గంలో మనుషులు కాబట్టి తాను చనువుగా మాట్లాడానని ధర్మాన చెప్పుకొచ్చారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో కీలక నేతల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం నియోజక వర్గం నుంచి పోటీ చేస్తూ వస్తున్నారు. గత నాలుగు ఎన్నికల్లో మూడు సార్లు ఆయన విజయం సాధించారు. కానీ ఎప్పుడూ ఆయన మెజార్టీ పది వేల ఓట్ల దరిదావుల్లోకి రాలేదు. గత ఎన్నికల్లో ఐదు వేల ఓట్ల తేడాతో గెలిస్తే జనసేన పార్టీకి ఏడున్నర వేల ఓట్లు వచ్చాయి. జనసేన ఓట్లు చీల్చబట్టి గత ఎన్నికల్లో ధర్మాన బయటపడ్డారు. లేకపోతే వరుసగా రెండో సారి ఓడిపోయేవారు. కానీ జనసేన పుణ్యమా అని ఆయన గెలవడతో పాటు రెండో టర్మ్ లో అయినా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.





# ఎన్నికల రణక్షేత్రంలో ఆ ఐదుగురు

## జగన్‌ని ధీటుగా ఎదుర్కొనే ప్రయత్నాలు

## ఎవరికి వారు అవకాశాలు వెతుక్కునే యత్నాలు

**సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలు వైసీపీ, తెలుగుదేశం, జనసేన(), బీజేపీ ప్రచార రంగంలోకి దూకుతున్నాయి. ఆయా పార్టీల అధ్యక్షులు సుడిగాలి పర్యటనలకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు బుధవారం రాష్ట్రవ్యాప్త ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులు అర్పించాక.. మేమంతా సిద్ధం పేరిట జగన్ బస్సుయాత్రను ప్రారంభిస్తారు. 21 రోజుల పాటు ప్రతి లోక్సభ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ స్థానాల గుండా ఈ యాత్ర సాగుతుంది. చంద్రబాబు ప్రధాని మోదీ, జనసేనాని పవన్ కల్యాణ్తో కలిసి ఈ నెల 17న చిలకలూరిపేటలో ప్రజాగళం పేరిట ఉమ్మడి సభతో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ప్రజాగళం పేరిటే చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో పర్యటించనుండగా.. పవన్ 30న పిఠాపురం నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు.**

### జగన్ మేము సైతం సిద్ధం సభలు


జనంలో జగన్ అజేయుడనే ముద్ర బలపడుతోంది. అసాధారణ పరిస్థితులు ఏర్పడితే తప్ప ఒకటి రెండు టర్మ్ లకు ఢోకా లేదని రాజకీయ పరిశీలకులు కూడా ఒప్పుకుంటున్నారు. అసాధారణ పరిస్థితులు ఉత్పన్నం కాకుండా కేంద్రం పెద్దలతోనూ ముఖ్యమంత్రి సయోధ్యగానే ఉంటున్నారు. ప్రజల్లో బలం లేని ప్రతిపక్షాలను ఆయన పెద్దగా పట్టించుకోవడం లేదు. విపక్షాలను దీటుగా ఎదుర్కొనే బాధ్యతను ద్వితీయశ్రేణి నాయకులపై పెట్టేశారు. ప్రతిపక్ష నాయకులపై ఆరోపణలు, విమర్శలు, తిట్లు, దూషణల బాధ్యతను తన మంత్రులకు అప్పగించేశారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలకు ముఖ్యమంత్రిగా తాను బదులు చెప్పాల్సిన అవసరమే లేదన్న భావనకు వచ్చేశారు. స్థానిక ఎన్నికల్లో అడుగు బయటపెట్టకుండా విపక్షాలను నిర్వీర్యం చేసేశారు. ఇంతటి ప్రజాబలం ఉన్నప్పటికీ ఇంటి పోరు ఇరకాటంగా మారుతోంది. ఈ క్రమంలోనే ఆయన సిద్ధం సభలలో ప్రచారం ఆరంభించారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు బహిరంగ సభలో ప్రసంగిస్తుంబటం సాయంత్రం ఆరులోగానే ప్రచారం ముగించడం చూస్తుంటే ముమ్ముందు ఎన్నికల నిబంధనలు అతిక్రమణ జరగకుండా చూసేందుకేనని అనిపిస్తోంది. సభ అనంతరం రాత్రికి అక్కడ బసచేయటంతో పాటు ఎన్నికల వ్యూహాలను స్థానిక నేతలతో చర్చిస్తూ వైనాటట్ 175 అంటూ భరోసా ఇచ్చేలా చూస్తున్నట్టు సమాచారం అందుతోంది. కాగా.. సభలకు డ్వాక్రా మహిళలను తరలించాలని మెప్మాలో పనిచేస్తున్న సీవోలు, ఆర్పీలు వాట్సాప్ మెసేజ్లు పంపిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అలాగే పించన్ల పంపిణీలో తమ పాత్ర వద్దన్నందుకు నిరసనగా వాలంటీర్లతో పదవులకు రాజీనామాలు చేయించి మరీ ప్రాచరానికి వాడుకోవాలని జగన్ వ్యూహం బాగానే పనిచేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రత్యేకంగా సభలో డ్వాక్రా రుణాలు మాఫీ చేసి, సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చి మహిళలను జగనన్న ఆదుకున్నారని.. ఆ రుణం తీర్చుకునేందుకు డ్వాక్రా మహిళలకు అవకాశం అంటూనే రాజకీయంగా అనేక అంశాలపై లబ్ది పొందేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలూ లేక పోలేదు.

### జనంలోకి షర్మిల



ఏపీ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ క్రియాశీలక పాత్రకు సిద్ధమవుతోంది. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేనివిధంగా ఆ పార్టీ నాయకుల్లో ఇప్పుడు నూతనోత్సాహం కనిపిస్తోంది. దానికి ప్రధాన కారణం.. వైఎస్షర్మిల. ఆమెను పార్టీలోకి తీసుకుని పీసీసీ పగ్గాలను అధిష్ఠానం అప్పగించడంతో ఇప్పటి వరకు స్తబ్ధుగా ఉన్న కేడర్ అంతా యాక్టివ్ మోడ్లోకి వచ్చింది. విభజన అనంతరం కాంగ్రెస్పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత 2014 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిది. అప్పటి వరకూ అధికారంలో ఉన్న పార్టీ ప్రజాతీర్పుతో ఒక్కసారిగా అథఃపాతాళానికి పడిపోయింది. బహుశా దేశ రాజకీయ చరిత్రలో అధికారంలో ఉన్న పార్టీ తర్వాత ఎన్నికల్లో ఒక్క సీటూ దక్కించుకోకుండా ఘోర పరాభవాన్ని మూటగట్టుకోవడం అదే తొలిసారి కావొచ్చు. ఆ దెబ్బతో కాంగ్రెస్ శ్రేణులు చెల్లా చెదురయ్యాయి. కొంతమంది వైఎస్ జగన్ సారథ్యంలోని వైసీపీలోకి వెళ్లగా.. మరికొంతమంది టీడీపీ చెంతకు చేరారు. కాంగ్రెస్కు ప్రధాన బలమైన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు, వైఎస్ అభిమానులు వైసీపీ జెండా కిందకు చేరుకున్నారు. దాంతో ఆ పార్టీ బలోపేతమైంది. అదే సమయంలో కాంగ్రెస్ నిర్వీర్యమవుతూ వచ్చింది. మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, శైలజానాథ్ వంటి నేతలు పీసీసీ పగ్గాలు చేపట్టినప్పటికీ ఏమాత్రం ఫలితం లేకపోయింది. ఒకానొక దశలో రఘువీరారెడ్డి అస్త్ర సన్యాసమే చేశారు. పార్టీ వ్యవహారాలు విడిచిపెట్టి సొంత ఊరిలో వ్యవసాయ, వ్యక్తిగత పనులు చక్కబెట్టుకుంటూ ఉండిపోయారు. దళిత సామాజిక వర్గానికి చెందిన శైలజానాథ్ కొన్నాళ్లు పార్టీని నడిపించే ప్రయత్నం చేసినా ఉపయోగం లేకుండా పోయింది. ఆ తర్వాత అమలాపురం ప్రాంతానికి చెందిన గిడుగు రుద్రరాజు అధ్యక్ష బాధ్యతలు చేపట్టినా పేరుకే ఆయన ఆ పదవిలో కొనసాగారు . మూడేళ్ల క్రితం తెలంగాణలో వైఎస్సార్టీపీ పేరిట రాజకీయ పార్టీని స్థాపించి ఆ రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని ప్రకటించిన షర్మిల.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్కు మద్దతు ప్రకటించారు. కొన్నాళ్ల క్రితం ఎన్నికల్లో తప్పకుండా వైఎస్సాఆర్టీపీ పోటీ చేస్తుందని, కేసీఆర్ను గద్దె దింపడమే తమ లక్ష్యమని చెప్పిన ఆమె, వైఎస్సార్టీపీ విలీనం ఖాయమని.. అధికారిక ప్రకటనే తరువాయి అని అంతా భావించారు.కానీ తెలంగాణ కాంగ్రెస్లోని ఓ వర్గం షర్మిల రాకను వ్యతిరేకించింది. ముఖ్యంగా సీఎం రేవంతడ్డి వర్గం నుంచి ప్రతిఘటన ఎదురైనట్లు ప్రచారం జరిగింది. తీరా ఆమె పిసిసి అధినేత్రిగా ఏపి వచ్చేసరికి జగన్కి మాత్రం మింగుడు పడలేదన్నది యదార్ధం. తాజాగా అభ్యర్ధుల లిస్టు ప్రకటించాక ఆమె ఎన్నిక రణ రంగంలోకి దిగనుండటం విశేషం.

### పవన్ ఎన్నికల ప్రచారం



పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. పొన్నాడ, మూలపేటలో పాదయాత్ర చేసుకుంటూ ప్రచారంలో పాల్గొన్నారు. అక్కడి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు నియోజకవర్గంలోని బషీర్ బీబీ ఔలియా దర్గా, బాప్టిస్ట్ చర్చిలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు నాల్గో రోజు పిఠాపురం పర్యటనలో భాగంగా నేడు స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా భార్య క్రిస్టియన్ అని గుర్తుచేశారు.. అయితే, నేను ఎన్నికల కోసం చర్చికి రాలేదని స్పష్టం చేశారు. తనను తాను తగ్గించుకునువాడు హెచ్చించును అన్నారు. ఇక, మా కుటుంబంలో సర్వ మతాలను గౌరవించేవారు.. అన్ని మతాలను నేను గౌరవిస్తాను అన్నారు. అంతేకాదు.. జీసస్ నడిచిన బెత్లెహేముకి కూడా నేను వెళ్లానని తెలిపారు జనసేనాని పవన్ కల్యాణ్.

మరోవైపు, ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనల తర్వాత యు. కొత్తపల్లి మండలం పొన్నాడలో బషీర్ బీబీ దర్గాకు బయలుదేరారు పవన్ కల్యాణ్.. ఆ తర్వాత ఉప్పాడ కొత్తపల్లిలో మహిళలతో సమావేశం కానున్నారు జనసేనాని.. ఇక, నేటితో పవన్ కల్యాణ్ పిఠాపురం పర్యటన ముగియనుండగా.. రేవు తెనాలిలో పర్యటిస్తారు.. 4న నెల్లిమర్ల, 5న అనకాపల్లి, 6న యలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించనున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.

### బాబు ప్రజాగళం

ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం సాగిస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి గోదావరి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఆయన కొత్తపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు కోనసీమ ముఖద్వారమైన రావులపాలెంలో చంద్రబాబు పర్యటన ఏర్పా ట్లను కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు, జోన్-2 ఇన్చార్జి సుజయ కృష్ణరంగారావు, పొలిట్బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, అమలాపురం లోక్సభ అభ్యర్థి గంటి హరీశ్మాధుర్, జనసేన కొత్తపేట ఇన్చార్జి బండారు శ్రీనివాస్, బీజేపీ పదాధికారి తమలంపూడి రామకృష్ణారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ సోమవారం పరిశీలించారు. రావులపాలెం కెనాల్ రోడ్డులో బహిరంగ సభా స్థలి ప్రదేశం, మల్లాయిదొడ్డిలో హెలిపాడ్ ఏర్పాటు, అక్కడకు సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్ హాలులో ముఖ్య నేతలతో మాట్లాడేందుకు వీలుగా ఉన్న కల్యాణ మండపాన్ని పరిశీలించారు. రావులపాలెం సభ అనంతరం రామచంద్రపురం పర్యటనకు చంద్రబాబు హెలికాప్టర్లో వెళతారని సమాచారం.రామచంద్రవపురం నియోజకవర్గ పరిధిలోని ద్రాక్షారామలో బుధవారం సాయంత్రం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం నుంచి రాత్ర వరకు రెండు నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటన కొనసాగుతుందని టీడీపీ నేతలు పేర్కొంటున్నారు. రాత్రికి రామచంద్రపురంలో బస చేసే అవకాశం ఉంది.ఈ మేరకు నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, గోపాలవురం ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4వ తేదీ గురువారం పర్యటి స్తారు.గోపాలవురం నియోజకవర్గం నల్లజర్లలో భారీ బహిరంగ సభ నిర్వహించను న్నారు. ఈ మేరకు సోమవారం స్థల సేకరణ పనిలో టీడీపీ నాయకులు నిమగ్నమ య్యారు. నల్లజర్లలో లేదంటే గోపాలవురం,దేవరపల్లి మండలాల్లో బహిరంగ ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. కొవ్వూ రులోనూ ఏర్పాట్లు చేస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు,పాలకొల్లు నియోజకవర్గాల్లో 5వ తేదీన పర్యటించనున్నారు. ఇప్పటికే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా పరిధిలోని పిఠాపురంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆయన రాకతో రాజకీయం వేడెక్కింది. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా రానుండడంతో కూటమిలో మరింత జోష్ పెరగనుంది.ఈ నెల 5 నుంచి రాజ మహేంద్రవరం ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి బరిలో దిగనున్నారు.

### పురందేశ్వరి ఎన్నికల ప్రచారం



బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి . ప్రచార షెడ్యూల్పై ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.. తాజాగా బీజేపీ ఆంధ్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా ఎన్నికల ప్రచారంపై ఫోకస్ పెడుతున్నారు. ఇప్పటికే ప్రచారాన్ని ఎలా సాగించాలన్న అంశంపై పార్టీ నేతలతో చర్చలు కూడా చేస్తున్నట్లు సమాచారం . రాజమండ్ర నుంచి ప్రారంభమై రాష్ట్రమంతా సాగే పార్టీ ప్రచార సభల్లో కేంద్రమంత్రులు, జాతీయ నాయకులు కూడా హాజరయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ నేతలు, కేంద్ర మంత్రులు అందుబాటులో ఉండే సమయానికి అనుగుణంగా సభలు, ర్యాలీలు నిర్వహించేలా చూస్తున్నారు. అంతేకాకుండా కూటమి సభ్య పార్టీ నేతలతో కూడా కలిసి సంయుక్తంగా ర్యాలీలు, సభలు కూడా నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. కూటమిలో భాగంగా తమకు కేటాయించిన అన్ని స్థానాల్లో గెలిచేలా బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. అందులో భాగంగానే ప్రచారాన్ని గట్టిగా చేయాలని పార్టీ పెద్దలు కూడా నిశ్చయించుకున్నారని సమాచారం. రాజమండ్ర నుంచి దగ్గుబాటి పురందేశ్వరి ప్రచారం ప్రారంభించనున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేస్తున్న 10 అసెంబ్లీ, ఆరు లోక్సభ సీట్లకు అభ్యర్థుల ఎంపిక ఇప్పటికే జరగటంతో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, సోము వీర్రాజు... ఆ పార్టీ ఏపీ ఎన్నికల ఇన్చార్జులు అరుణ్ సింగ్, సిద్ధార్థ నాథ్తో భేటీ అయ్యారు. పొత్తు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై చర్చించారు. ఏపీలో 10 అసెంబ్లీ, ఆరు లోక్సభ స్థానాల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల జాబితాను హైకమాండ్కు అందించినట్టు తెలిసింది. తిరుపతి, అనకాపల్లి, అరకు, రాజమండ్ర, నరసాపురం, విజయనగరం లోక్సభ స్థానాల్లో పోటీ చేయాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలిసింది. బీజేపీ ప్రకటించే ఐదో జాబితాలో ఏపీ నుంచి ఆరుగురు లోక్సభ అభ్యర్థుల పేర్లు ఉండే అవకాశముంది.



## హార్దిక్ క్యాచ్ మిస్.. రోహిత్ రియాక్షన్ వైరల్

ఐపీఎల్–2024 సీజన్లో ముంబై ఇండియన్స్ ఇంకా బోణీ కొట్టలేదు. వరుసగా మూడు మ్యాచ్లో ఓటమిపాలైంది. సొంతమైదానంలో అయినా విజయం సాధిస్తుందనుకుంటే ముంబై అభిమానులకు పూర్తిగా నిరాశే మిగిలింది. వాఖండే వేదికగా రాజస్థాన్ రాయల్స్తో నిన్న జరిగిన మ్యాచ్లో ముంబై ఆరు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. ఈ సీజన్లో హోమ్గ్రౌండ్లో ఓడిన రెండో జట్టుగా ఆర్సీబీ సరసన ముంబై నిలిచింది.తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 125 పరుగులు చేసింది. చాహల్ (3/11), బౌల్ట్ (3/22), బర్గర్ (2/32) బంతితో చెలరేగడంతో ముంబై బ్యాటర్లు బ్యాట్లెత్తేశారు. బౌల్ట్ ధాటికి రోహిత్ శర్మ, నమన్, బ్రెవిస్ గోల్డెన్ డక్ అయ్యారు. మరోవైపు ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 15.3 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. రియాన్ పరాగ్ (54★; 39 బంతుల్లో) తన ఫామ్ను కొనసాగిస్తూ మరో అర్ధశతకం సాధించాడు. ఛేజింగ్కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. మఫాక తొలి ఓవర్లోనే జైస్వాల్ (10; 6 బంతుల్లో) ఔట్ చేశాడు. అయితే నాలుగో ఓవర్లో రాజస్థాన్ మరో వికెట్ కోల్పోవాల్సి ఉంది. కానీ హార్దిక్ పాండ్య క్యాచ్ను జారవిడిచాడు. బుమ్రా వేసిన బంతిని బట్లర్ మిడాఫ్ మీదుగా షాట్కు యత్నించాడు. హార్దిక్ ఎడమవైపు జరిగి క్యాచ్ పట్టుకోవడానికి ప్రయత్నించాడు. కానీ బంతిని హార్దిక్ నియంత్రించలేక జారవిడిచాడు.ఛేదన ప్రారంభంలో మరో వికెట్ కోల్పోతే రాజస్థాన్ ఒత్తిడిలోకి వెళ్లేది. ముంబై తిరిగి పోటీలోకి వచ్చేది. దీంతో కీలక సమయంలో హార్దిక్ క్యాచ్ను మిస్ చేయడంలో ముంబై డగౌట్లో ఉన్న ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది నిరాశచెందారు. మరోవైపు క్యాచ్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన హార్దిక్కు రోహిత్ శర్మ మద్దతుగా నిలిచాడు. గొప్ప ప్రయత్నం అంటూ క్లాప్స్తో ప్రోత్సహించాడు. హిట్మ్యాన్ రియాక్షన్తో రోహిత్–హార్దిక్ మధ్య ఎలాంటి గొడవలు లేవని స్పష్టమవుతోందని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

# ఫ్యాన్స్‌కు హార్ట్ బ్రేక్.. ధోనీ దూరం!



వైజాగ్లో 'వింటేజ్ ధోనీ'ని చూసి అభిమానులు మురిసిపోయారు. రెగ్యులర్ క్రికెట్కు దూరమైనా, గాయంతో బాధపడుతూ కూడా 42 ఏళ్ల ధోనీ తన ఫ్యాన్స్కు మాత్రం ఫుల్ మీల్స్ అందించాడు. ఢిల్లీ క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో ధనాధన్ ఇన్నింగ్స్తో అలరించాడు. నాలుగు బౌండరీలు, మూడు భారీ సిక్సర్లు బాది 16 బంతుల్లో అజేయంగా 37 పరుగులు సాధించాడు.

అంతకుముందు తొలి రెండు మ్యాచ్లో ధోనీ బ్యాటు పట్టకుండానే చెన్నై సూపర్ కింగ్స్ గెలిచింది. కానీ ఢిల్లీ మ్యాచ్లో ధోనీ బ్యాటర్గా బరిలోకి దిగాడు. ఇప్పటికీ తాను ప్రపంచ అత్యుత్తమ ఫినిషర్నే అన్నట్లుగా చెలరేగాడు. ఈ క్రమంలో శుక్రవారం జరగనున్న సన్రైజర్స్ హైదరాబాద్–సీఎస్కే మ్యాచ్పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. అంతేగాక ఈ ఐపీఎల్ సీజన్లో హైదరాబాద్లో ధోనీని చూసే అవకాశం ఇదే ఆఖరిసారి కావడంతో - మ్యాచ్ టిక్కెట్ల కోసం సీఎస్కే అభిమానులు విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే మ్యాచ్కు ధోనీ అందుబాటులో ఉండట్లేదని తెలుస్తోంది. సన్రైజర్స్ మ్యాచ్కు ధోనీకి విశ్రాంతి ఇవ్వనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్లో ధోనీ కాలికి పట్టి ఉన్న ఫొటోలు వైరల్గా మారిన సంగతి తెలిసిందే.గత సీజన్లో మోకాలి గాయంతోనే బరిలోకి దిగిన ధోనీ శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ సీజన్ కోసం కొన్ని నెలల ముందు నుంచే ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. అయితే ఈ క్రమంలో ధోనీ గాయం తిరగబెట్టినట్లుగా తెలుస్తోంది. విశ్రాంతి ఇవ్వకపోతే లీగ్ మధ్యలో ధోనీ అర్ధంతరంగా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై సీఎస్కే మేనేజ్మెంట్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఢిల్లీ మ్యాచ్ అనంతరం చెన్నై కోచ్ ఫ్లెమింగ్ ధోనీ బ్యాటింగ్ గురించి మాత్రమే వ్యాఖ్యలు చేశాడే తప్ప గాయం గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. మరోవైపు మహీ దూరమవుతాడనే వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో ధోనీ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ధోనీ కోసమే మ్యాచ్ టిక్కెట్లు కొనుగోలు చేశామని కామెంట్లు చేస్తున్నారు. కాగా, ఈ సీజన్లో మూడు మ్యాచ్లు ఆడిన సీఎస్కే రెండింట్లో విజయం సాధించింది. సన్రైజర్స్ హైదరాబాద్ రెండింట్లో ఓడి ఓ మ్యాచ్ను గెలిచింది.

## ఆ రెండు మ్యాచ్‌లను రీషెడ్యూల్ చేశాం



ఐపీఎల్–2024 షెడ్యూల్లో రెండు మ్యాచ్ల తేదీలు మారాయని బీసీసీఐ వెల్లడించింది. ఈ నెల 17న శ్రీరామ నవమి ఉండటంతో ఈ నిర్ణయాన్ని తీసుకుంది. అంతకుముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 16న అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్, ఏప్రిల్ 17న ఈడెన్గార్డెన్స్ వేదికగా కోల్కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్లు జరగాల్సి ఉంది.

కానీ కోల్కతా మ్యాచ్కు కావాల్సినంత భద్రత కల్పించలేమని బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్)కు పోలీసులు తెలియజేశారు. దీంతో ఏప్రిల్ 16న జరగాల్సిన ఆ మ్యాచ్ను 17వ తేదీకి, అలాగే ఏప్రిల్ 17న నిర్వహించాల్సిన మ్యాచ్ను 16వ తేదీకి మార్చారు. తేదీల్లో మాత్రమే మార్పులు చోటు చేసుకున్నాయని, వేదికలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది.

రీషెడ్యూల్ తర్వాత మ్యాచ్లు

ఏప్రిల్ 16– కేకేఆర్ వర్సెస్ ఆర్ఆర్ (ఈడెన్ గార్డెన్స్, కోల్కతా)

ఏప్రిల్ 17– గుజరాత్ వర్సెస్ ఢిల్లీ (మోడీ స్టేడియం, అహ్మదాబాద్)

మార్చి 22న ప్రారంభమైన ఐపీఎల్ 17వ సీజన్ మే 26న ముగుస్తుంది. మే 19తో లీగ్ స్టేజ్ మ్యాచ్లు పూర్తికానున్నాయి. మే 21వ తేదీ నుంచి ప్లేఆఫ్స్ మ్యాచ్లు ప్రారంభంకానున్నాయి. అహ్మదాబాద్ వేదికగా మే 21న క్వాలిఫయిర్–1 జరగుంది. ఆ మరుసటి రోజు అదే వేదికగా ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. చెపాక్ వేదికగా మే 24న క్వాలిఫయిర్–2, అలాగే మే 26న అహ్మదాబాద్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

కాగా, ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ పాయింట్స్ టేబుల్లో టాప్లో నిలిచింది. ఆడిన మూడు మ్యాచ్లో విజయం సాధించింది. కోల్కతా నైట్ రైడర్స్ రెండో స్థానంలో ఉంది. కేకేఆర్ ఆడిన రెండింట్లో గెలిచింది. అయితే ఇవాళ చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీతో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. బెంగళూరు మూడు మ్యాచ్లో, లక్నో రెండు మ్యాచ్లో ఓ విజయం సాధించాయి.

# ముంబై ఇండియన్స్ తప్పిదం : రవి శాస్త్రి



ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో తమ కెప్టెన్ను మారుస్తూ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయం ఆ జట్టు ఆటతీరుపై ప్రభావం చూపుతోంది. ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పగించడాన్ని ఆ జట్టు అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

ప్రతీ మ్యాచ్లోనూ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను గేలి చేస్తున్నారు. అతని నిర్ణయాలను భూతద్దంతో చూస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఆటగాళ్ల నుంచి కూడా హార్దిక్ పాండ్యాకు సహకారం లభించడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. దాంతో ముంబై ఇండియన్స్ ఈ సీజన్లో వరుసగా మూడు మ్యాచ్లో ఓటమిపాలైంది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లోనూ 6 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 125 పరుగులు చేసింది. చాహల్ (3/11), బౌల్ట్ (3/22), బర్గర్ (2/32) ముంబై పతనాన్ని శాసించారు. ట్రెంట్ బౌల్ట్ ధాటికి రోహిత్ శర్మ, నమన్ ధీర్, డెవాల్డ్ బ్రెవిస్ గోల్డెన్ డక్ అయ్యారు.

అనంతరం రాజస్థాన్ రాయల్స్ 15.3 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. రియాన్ పరాగ్ (54 నాటౌట్)అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే ఈ మ్యాచ్లోనూ హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ అభిమానులు ఎగతాళి చేశారు. మ్యాచ్ జరుగుతున్నంతసేపు తమ నినాదలతో విసిగించారు. చివరకు రోహిత్ శర్మ జోక్యం చేసుకొని అభిమానులను వారించాడు.

ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు నిర్ణయంపై స్పందించిన రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్సీ మార్పు అనేది ఫ్రాంచైజీల ఇష్టమని, డబ్బులు పెట్టేది వారు కాబట్టి, నచ్చిన ఆటగాళ్లను కెప్టెన్ చేస్తారన్నాడు. అయితే ముంబై ఇండియన్స్ ఈ విషయాన్ని మెరుగ్గా డీల్ చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు.

'రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా మధ్య ఉన్న కెప్టెన్సీ సమస్యను ముంబై ఇండియన్స్ మెరుగ్గా హ్యాండిల్ చేయాల్సింది. కానీ కెప్టెన్సీ మార్పు అనేది ఫ్రాంచైజీ ఓనర్ల ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. డబ్బులు పెట్టేది వారే కాబట్టి వారికి నచ్చిన ఆటగాళ్లను కెప్టెన్ చేస్తారు.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.

## అందరి దృష్టి అతడి పైనే!

### ప్రధాన ఆకర్షణగా సూపర్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్



ఐపీఎల్ లో ఇవాళ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తలపడుతున్నాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఈ మ్యాచ్ కు వేదిక. టాస్ గెలిచిన బెంగళూరు జట్టు బౌలింగ్ ఎంచుకుంది. కాగా, ఈ మ్యాచ్ లో అందరి దృాఎష్టి ఒక యువ ఆటగాడిపై ఉంటుందనడంలో అతిశయోక్తి కాదు. గత మ్యాచ్ లో లక్నో జట్టును ఓటమి కోరల్లోంచి బయటికి లాగి, గెలుపు బాట పట్టించిన యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ నేటి మ్యాచ్ లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాడు.

పంజాబ్ కింగ్స్ జట్టు విజయం సాధించడం ఖాయమని అందరూ భావిస్తే, ఎలాంటి అంచనాలు లేకుండా బంతిని అందుకున్న మయాంక్ యాదవ్, గంటకు 150 కి.మీ పైగా వేగంతో బౌలింగ్ చేసి ప్రత్యర్థి బ్యాటర్లను హడలెత్తించాడు. ఆ మ్యాచ్ లో అతడు విసిరిన ఓ బంతి గంటకు 155.8 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. పంజాబ్ పై 3 వికెట్లు తీసిన మయాంక్ లక్నో విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఒక్క మ్యాచ్ తో ఈ స్పీడ్ స్టర్ పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. మరి నేటి మ్యాచ్ లో ఎలా బౌలింగ్ చేస్తాడన్నది ఆసక్తి కలిగిస్తోంది. ఎందుకంటే, ఇవాళ ఆడుతున్న బెంగళూరు టీమ్ తో విరాట్ కోహ్లీ, డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్ వెల్, కామెరాన్ గ్రీన్, దినేశ్ కార్తీక్ వంటి హేమాహేమీ బ్యాట్స్ మెన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో... మయాంక్ యాదవ్ బుల్లెట్ బంతులకు, ఆర్సీబీ బ్యాటర్లకు మధ్య రక్తి కట్టించే పోరు ఖాయమని తెలుస్తోంది.

# మా తప్పు వల్లే ఇంగ్లండ్‌కు వరల్డ్ కప్ : అంపైర్ సంచలన వ్యాఖ్యలు



2019 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ను క్రికెట్ అభిమానులు అంత ఈజీగా మరిచిపోలేరు. టైటిల్ కోసం ఇంగ్లాండ్–న్యూజిలాండ్ అద్భుతంగా పోరాడాయి. మొదట మ్యాచ్ టైగా ముగిసింది. దాంతో ఫలితం కోసం సూపర్ఓవర్ను నిర్వహించారు. కానీ సూపర్ ఓవర్ స్కోర్లు కూడా సమం అయ్యాయి. అనంతరం నిబంధనల ప్రకారం బౌండరీల కౌంట్ ఎక్కువగా ఉన్న ఇంగ్లండ్ను విజేతగా ప్రకటించారు.

అయితే ఆ ఫైనల్ మ్యాచ్కు అంపైర్ బాధ్యతలు నిర్వర్తించిన మరియస్ ఎరాస్మస్ సంచలన విషయాలు వెల్లడించాడు. తుదిపోరులో తాము చేసిన తప్పు వల్ల ఆ మ్యాచ్ సూపర్ ఓవర్కు దారితీసిందని అన్నాడు. అయిదు పరుగులకు బదులుగా ఆరు పరుగులు ఇవ్వడంతో మ్యాచ్ టైగా ముగిసిందని పేర్కొన్నాడు. తన సహచర అంపైర్ కుమార్ ధర్మసేనతో కలిసి ఈ భారీ తప్పిదాన్ని చేసినట్లుగా వివరించాడు. అసలేం జరిగిదంటే..

ఇంగ్లండ్ విజయానికి చివరి మూడు బంతుల్లో 9 పరుగులు అవసరమయ్యాయి. ఈ స్థితిలో బౌల్ట్ వేసిన ఫుల్ టాస్ను బెన్ స్టోక్స్ డీప్ మిడ్ వికెట్ మీదుగా షాట్ ఆడాడు. గప్తిల్ బంతిని అందుకొని త్రో విసిరాడు. మరోవైపు స్టోక్స్– అదిల్ రషీద్ డబుల్స్కు ప్రయత్నించారు. కానీ గప్తిల్ వేసిన త్రో.. స్టోక్స్ బ్యాటుకు తగిలి బౌండరీకి వెళ్లింది. దీంతో అంపైర్లు రెండు పరుగులకు ఓవర్ త్రో ద్వారా వచ్చిన నాలుగు పరుగులను కలిపి (2+4=6) మొత్తంగా ఇంగ్లండ్కు సిక్స్ రన్స్ను ఇచ్చారు. ఆ తర్వాత రెండు బంతులకు ఇంగ్లండ్ రెండు పరుగులు చేసి స్కోరును సమం చేసింది. ఆ తర్వాత సూపర్ ఓవర్లో బౌండరీ కౌంట్తో విజయం సాధించింది.

అయితే రూల్స్ ప్రకారం..ఓవర్ త్రో ద్వారా బౌండరీ వచ్చిన సందర్భాల్లో నాలుగు పరుగులతో పాటు బ్యాటర్లు తీసిన రన్స్ను కూడా బ్యాటింగ్ జట్టుకు ఇస్తారు. అంతేగాక ఫీల్డర్ త్రో విసిరే సమయానికి మరో పరుగు కోసం ఇద్దరు బ్యాటర్లు క్రీజు దాటినా దాన్ని కూడా పరిగణిస్తారు.ఈ నిబంధన ప్రకారం ఇంగ్లండ్కు ఆ సమయంలో అయిదు పరుగులే రావాల్సి ఉంది. ఎందుకంటే గప్తిల్ త్రో విసిరే సమయానికి స్టోక్స్, రషీద్ ఇద్దరూ క్రీజును దాటలేదు.

"ఫైనల్ అనంతరం తర్వాత రోజు ఉదయం బ్రేక్ఫాస్ట్ కోసం నా గది తలుపు తెరిచాను. అదే సమయంలో కుమార్ ధర్మసేన కూడా బయటకు వచ్చాడు. 'మనం చేసిన తప్పును నువ్వు చూశావా' అని ధర్మసేన అడిగాడు. అప్పుడు ఆ విషయం గురించి నాకు తెలిసింది. మ్యాచ్ సమయంలో మేమిద్దరం 'ఆరు పరుగులు'గా భావించాం. కానీ బ్యాటర్లు క్రాస్ అయ్యారా లేదా అనే విషయాన్ని నిర్ధారించుకోలేకపోయాం" అని మరియస్ ఎరాస్మస్ పేర్కొన్నాడు. అంపైర్లు ఆ తప్పిదం చేయకపోతే న్యూజిలాండ్ ఒక్క పరుగు తేడాతో ప్రపంచకప్ విజయం సాధించేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## నా చివరి శ్వాస వరకు 'ఆ రోజు' నాతోనే ఉంటుంది


### 2011 ప్రపంచకప్ విక్టరీపై సెహ్వాగ్ ట్వీట్!

2011, ఏప్రిల్ 2వ తేదీని భారత క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మరిచిపోలేరు. సరిగ్గా ఇదే రోజున 13 ఏళ్ల క్రితం భారత క్రికెట్ జట్టు రెండోసారి వన్డే ప్రపంచకప్ను ముద్దాడింది. 1983 తర్వాత 28 ఏళ్లకు టీమిండియా రెండో వరల్డ్కప్ గెలిచింది. ఇవాల్టితో ఈ అద్భుతమైన ఘట్టానికి 13 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారత మాజీ క్రికెటర్, ప్రపంచకప్ గెలిచిన జట్టు సభ్యుడు వీరేంద్ర సెహ్వాగ్ తాజాగా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పందించారు. కోట్లాది మంది భారతీయుల కల. నా చివరి శ్వాస వరకు నాతోనే ఉండే ఆ రోజు. నా జీవితకాలంలో ఎప్పటికీ మరిచిపోలేని ఒక రోజుకు నేటికి 13 ఏళ్లు అని సెహ్వాగ్ ట్వీట్ చేశాడు. ఇక సెహ్వాగ్ కంటే ముందే సచిన్ టెండూల్కర్ కూడా ఇదే విషయమై ట్వీట్ చేసిన విషయం తెలిసిందే.



### తాగిన మైకంలో ఫుట్‌బాల్ క్రీడాకారిణులపై దాడి..

## ఏఐఎఫ్ఎఫ్ సభ్యుడిపై నిషేధం!




ఆలిండియా ఫుట్బాల్ ఫెడరేషన్(ఏఐఎఫ్ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దీపక్ శర్మపై వేటు పడింది. తాగిన మైకంలో మహిళా ప్లేయర్లను కొట్టాడనే ఆరోపణల నేపథ్యంలో ఏఐఎఫ్ఎఫ్ అతనిపై కఠిన చర్యలు తీసుకుంది.ఇండియన్ ఉమెన్స్ లీగ్(ఐడబ్ల్యూఎల్)–2 కోసం ఖాద్ ఫుట్బాల్ క్లబ్ ప్రస్తుతం గోవాలో ఉన్నది. దీపక్ శర్మ ఏఐఎఫ్ఎఫ్ కాంపిటిషన్ కమిటీ డిప్యూటీ చైర్మన్గా.. హిమాచల్ ప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నాడు. దీపక్ శర్మ తమపై దాడి చేసినట్టు ఇద్దరు క్రీడాకారిణులు శనివారం ఏఐఎఫ్ఎఫ్కు ఫిర్యాదు చేశారు. 'గురువారం రాత్ర డిన్నర్ లేకపోవడంతో మేం మా రూమ్లో గుడ్లు ఉడకపెట్టుకునేందుకు వెళ్లాం. ఈ విషయంపై ఆగ్రహానికి గురైన దీపక్ శర్మ మా రూమ్లోకి వచ్చి మాపై దాడి చేశాడు. అప్పుడు అతను మద్యం మత్తులో ఉన్నాడు. హిమాచల్ ప్రదేశ్ నుంచి గోవాకు వస్తుండగా కూడా మా ముందే మద్యం తాగాడు.'అని ఫిర్యాదులో పేర్కొన్నారు.తమకు ప్రాణహాని ఉందని, ఏఐఎఫ్ఎఫ్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన గోవా ఫుట్బాల్ అసోసియేషన్ మవుసా పోలీసులకు ఫిర్యాదు చేయగా.. శనివారం దీపక్ శర్మను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే.. కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్.. దీపక్ శర్మపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్ఎఫ్ను ఆదేశించారు.దాంతో ఏఐఎఫ్ఎఫ్ అతనిపై నిషేధం విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంది. ఈ మేరకు మంగళవారం ఏఐఎఫ్ఎఫ్ ఓ ప్రకటనను విడుదల చేసింది. మహిళా ఫుట్బాల్ను మరింత ప్రోత్సహించే దిశగా ఏఐఎఫ్ఎఫ్ అడుగులు వేస్తోంది. ప్లేయర్ల సమస్యల విషయంలో తమ ఫెడరేషన్ కఠినంగా ఉంటుందని స్పష్టం చేసింది.

# హైదరాబాద్‌లో విశ్వంభర



మెగాస్టార్ చిరంజీవి మాగ్నమ్ ఓపస్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. బ్లాక్బస్టర్ 'బింబిసార'ను అందించిన తర్వాత వశిష్ట, మెగాస్టార్ చిరంజీవిని దర్శకత్వం వహించే అవకాశాన్ని అందుకున్నారు. ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ మెగాస్టార్ను లార్జర్ దెన్ లైఫ్ పాత్రలో ప్రెజెంట్ చేయడానికి హ్యూజ్ స్పాన్ వున్న కథను సిద్ధం చేశాడు. యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కృాఎష్ణన్ కథానాయిక. ఇటీవలే కొన్ని టాకీ పార్టు, ఒక పాట, ఒక యాక్షన్ బ్లాక్ని చిత్రీకరించిన షెడ్యూల్ను ముగించిన మేకర్స్, హైదరాబాద్లో కీలకమైన యాక్షన్ షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఫైట్ మాస్టర్స్ ద్వయం రామ్-లక్ష్మణ్ పర్యవేక్షణలో హైదరాబాద్లోని అల్యుమియం ఫ్యాక్టరీలో చిరంజీవి, కొంతమంది ఫైటర్స్తో ప్రస్తుతం హై-ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. యాక్షన్ సీక్వెన్స్ను గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారు. కీలకమైన దశలో వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు అడ్రినలిన్ రష్ని అంది స్తుంది. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్ రిచ్ ప్రొడక్షన్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో అద్భుతంగా వుండబోతోంది. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుం డగా, శ్రీ శివశక్తి దత్తా, చంద్రబోస్ లిరిక్ రైటర్స్. విశ్వంభర 2025 సంక్రాంతికి జనవరి10న విడుదల కానుంది.


## 19న నవదీప్ 2.0 లవ్ మౌళి



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్‌గా 2.గా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్‌కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ వినూత్నంగా అందరిని ఆకట్టుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రాన్ని ఏప్రిల్ 19న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ... ఈ చిత్రంలోచాలా డిఫరెంట్‌గా నవదీప్ కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.గా అభిమానులంతాఒక ఢిఫరెంట్ కాన్సెప్ట్‌తో వుంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురుచూస్తున్నారు. నేడు విడుదలైన పాటలను చూస్తుంటే వీరి అంచనాలను మరింత పెంచే విధంగా వుంది. ఎందుకుంటే నవదీప్ను సరికొత్తగా చూసిన వాళ్లంతా ఈసినిమాతో ఆయన కొత్త ట్రెండ్ క్రియేట్ చెయ్యబోతున్నాడని అంటున్నారు. నా లైఫ్ లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే ఈ సినిమా కథ. నేను పాన్ ఇండియా లెవల్లో ప్రేమించేవాడ్ని. ప్రేమ అనే టాపిక్లో సో మెనీ వెరియేషన్స్ వున్నాయి. నా స్వీయ అనుభవాలే ఈ సినిమా కథ, ఈ నెల 19న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. విభిన్న ప్రేమ కథలు కోరుకునే ప్రేక్షకులందరికి మా లవ్, మౌళి మనసులకు హత్తుకుంటుంది అన్నారు.

## సయ్యద్ అబ్దుల్ రహీమ్ ఎవరు?

ఏడాదికి కనీసం ఒక్క హిట్ అయినా లేకుండా ఆయన కెరీర్ గడవలేదు. సినిమా హీరోల్లో ఈ అరుదైన ఘనత ఉన్న హీరో అజయ్ దేవ్గణ్. ఆయన పుట్టినరోజు ఇవాళ. అజయ్దేవ్గణ్ పుట్టినరోజు సందర్భంగా మైదాన్ సెన్సేషనల్ ఫైనల్ ట్రైలర్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఒకటా, రెండా ఎన్నెన్నో సవాళ్లను ఎదుర్కొన్న లెజండరీ కోచ్ ఎస్.అబ్దుల్ రహీమ్, ఆయన ఇండియన్ ఫుట్బాల్ టీమ్ గురించి ఈ ట్రైలర్ మరింత అద్భుతంగా ఆవిష్కరించింది. ఫుట్బాల్ రంగంలో మన ఇండియా టీమ్... చరిత్రను ఎలా తిరగరాసిందో చెప్పే చిత్రమే మైదాన్.



ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అంకిత భావం, అచంచలమైన విశ్వాసం, ఫుట్బాల్ రంగంలో వెలుగులు చాటాలనే తపనతో ముందడుగేసి, రాణించి మన దేశానికి గర్వకారణంగా నిలిచిన లెజండరీ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.
అమిత్ రవీంద్రనాథ్ శర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఆదర్శవంతమైన ఈ స్పోర్ట్స్ బయోపిక్లో ప్రియమణి, గజ్రాయ్ రావు, బెంగాలీ యాక్టర్ రుద్రనీల్ ఘోష్ కీలక పాత్రల్లో నటించారు.
జీ స్టూడియోస్, బోనీ కపూర్, అరుణవ జోయ్ సేన్గుప్తా, ఆకాష్ చావ్లా నిర్మించారు. సైవిన్ ఖుద్రాస్, రితేష్ షా స్క్రీన్ ప్లే, డైలాగులు రాశారు. ఎ.ఆర్.రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. మనోజ్ ముంతషిర్ శుక్లా లిరిక్స్ రాశారు. ఈద్ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 10న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఐమ్యాక్స్ వెర్షన్ కూడా అదే రోజున విడుదల కానుంది.

## సిల్వర్ జూబిలీకి చేరువలో గ్లిట్టర్స్ ఫిల్మ్ అకాడమి

సినిమా రంగంలో శిక్షణ కేవలం ఆ రంగంలో రాణించడానికి మాత్రమే కాకుండా... ఆల్ రౌండ్ డెవలప్మెంట్‌కు ఎంతగానో దోహదపడుతుందని అంటున్నారు గ్లిట్టర్స్ ఫిల్మ్ అకాడమి అధినేత - టాలీవుడ్ లీడింగ్ క్యాస్టింగ్ డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ దీపక్ బలదేవ్ ఠాకూర్. సినిమా రంగంతో అత్యంత సన్నిహిత అనుబంధం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన దీపక్... ఈ రంగాన్ని కెరీర్‌గా మలచు కోవాలని బాల్యంలోనే ఫిక్స్ అయిపోయారు. కమల్ హాసన్, నాగార్జున వంటి సూపర్ స్టార్స్ ను తీర్చి దిద్దిన సుప్రసిద్ధ నట శిక్షణాలయం ఆశా కె.చంద్ర ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో తర్ఫీదు పొందిన బలదేవ్... అదే ఇనిస్టిట్యూట్ లో అసిస్టెంట్ ఫ్యాకల్టీగానూ పని చేయడం గమనార్హం. ఆ సమయంలో ఆర్తి అగర్వాల్, వైభవ్ రెడ్డి (కోదండరామిరెడ్డి తనయుడు) వంటి వారితో ఇంటరాక్ట్ అవుతూ మోటివేట్ అయిన ఠాకూర్... హైద్రాబాద్ లో అందరికీ అందుబాటులో సరైన ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లేకపోవడాన్ని గుర్తించి... ఫిల్మ్ అకాడమి స్థాపించానని చెబుతారు. స్క్రిప్ట్ డిమాండ్ కు తగ్గట్టుగా నటీనటులను ఎంపిక చేయడంలో సిద్ధహస్తులైన దీపక్... తన వద్ద శిక్షణ పొందినవారు సినిమా రంగంలోని వివిధ విభాగాల్లో స్థిరపడేవరకు వారికి మార్గదర్శకత్వం వహిస్తారు. మరో రెండేళ్లలో సిల్వర్ జూబిలీకి చేరువలో ఉన్న గ్లిట్టర్స్ ఫిల్మ్ అకాడమిని భారతదేశంలోని అత్యున్నత శిక్షణాలయాల్లో ఒకటిగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని చెబుతారు. క్యాస్టింగ్ డైరెక్షన్ పరంగానూ విలువలతో కూడిన ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలన్నది తన ధ్యేయమని చెప్పే ఈ ఆల్ రౌండర్... ప్రతి కాలేజి, యూనివర్సిటీలో ఫిల్మ్ ట్రైనింగ్ ను సిలబస్‌లో భాగంగా చేయాలని పిలువునిస్తారు.



# అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న పుష్ప-2 టీజర్





ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇక ప్రస్తుతం నిర్మాణంలో వున్న సీక్వెల్ పుష్ప-2 ది రూల్ గురించి ఎటువంటి అప్డేట్ అయినా సన్సేషన్. తాజాగా చిత్ర యూనిట్ ఇచ్చిన అప్డేట్తో అటు ఐకాన్‌స్టార్ అభిమానులు, ఇటు పుష్ప ప్రేమికులు సంబరాల్లో వున్నారు. ఏప్రిల్ 8న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం టీజ ర్‌ను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు మేకర్స్.
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతో పాటు.. తనకు జాతీయ స్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న పుష్ప-2 ద రూల్ చిత్రం పై భారీ అంచ నాలు పెరిగాయి. 2024 ఆగస్టు 15న స్వా తంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## డియర్ నుంచి భలే వెడ్డింగ్ పాట



జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న కామెడీ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర పై వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదలకు ఒక్క రోజు గ్యాప్ ఉంటుంది. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న విడుదల కానుండగా, తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది. తాజాగా డియర్ నుంచి భలే వెడ్డింగ్ పాటని విడుదల చేశారు. ఈ చిత్రానికి మ్యూజిక్ కూడా అందిస్తున్న జివి ప్రకాష్ కుమార్ ఈ పాటని వుట్ ట్యాపింగ్ వెడ్డింగ్ నెంబర్ గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి లిరిక్స్ అందించిన ఈ పాటని నారాయణన్ రవిశంకర్, సిందూరి విశాల్ గ్రేస్ ఫుల్ గా ఆలపించారు. ఈ పాటలో జివి ప్రకాష్ కుమార్, ఐశ్వ ర్య రాజేష్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. ఈ వెడ్డింగ్ నెంబర్ లో వారి డ్యాన్స్ మూమెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలు చేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. హ్యూజ్ థియేట్రికల్ చైన్ బిజినెస్లు ఉన్న ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ సంస్థల బ్యాకింగ్ తో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో చాలా గ్రాండ్ గా విడుదల కానుంది. డియర్లో కాళి వెంకట్, ఇళవరసు, రోహిణి, తలైవాసల్ విజయ్, గీతా కైలాసం, నందిని ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. జగదీష్ సుందరమూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## బహుముఖం
### యూనిక్ సస్పెన్స్ సైకలాజికల్ థ్రిల్లర్



యంగ్ ట్యాలెంటెడ్ హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్రలో నటించడంతో పాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహించిన చిత్రం 'బహుముఖం'. గుడ్, బ్యాడ్ ది యాక్టర్ అనేది ట్యాగ్లైన్. ఈ సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ అట్లాంటా, మాకాన్, కాంటన్ జార్జియా, పరి సర ప్రాంతాలలో అనేక అద్భుతమైన ప్రదేశా లలో చిత్రీకరించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ని క్రియేట్ చేశాయి. ఈ చిత్రం సమ్మర్ స్పెష ల్‌గా ఏప్రిల్ 5న సినిమా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో హర్షివ్ కార్తీక్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. తొలుత ఒక డిఫరెంట్ వేరియేషన్ షార్ట్ ఫిల్మ్ తీసి నన్ను నేను నిరూపించు కోవాలని భావించాను. షార్ట్ ఫిల్మ్ నిడివి తక్కువ వుంటుంది అలాగే ఇంపాక్ట్ ఎక్కువగా వుంటుంది. అయితే 'బహుముఖం' ఐడియా నాకు చాలా ఆసక్తి కరంగా అనిపించింది. మానసిక అనారోగ్యం వున్న వ్యక్తి ఓ ఆడిషన్ కు వెళ్తే అక్కడ అతనికి అవమానం జరిగితే తర్వాత అతను ఎంతవరకూ వెళ్తాడనే అనేది లైన్. కథ రాస్తున్నపుడు స్పాన్ పెరిగింది. ఇలాంటి కథ మన దగ్గర ఇప్పటివరకూ రాలేదనే నమ్మకం కుదిరిన తర్వాత దీనిని ఫీచర్ ఫిల్మ్ లెంత్ ఫిలిం చేయడం జరిగింది. ప్రస్తుతం సస్పెన్స్ థ్రిల్లర్స్ ప్రేక్షకులు ఎక్కువగా చూస్తున్నారు. నటుడిగా దర్శకుడిగా ఓ యూనిక్ ప్రాజెక్ట్తో తో రావాలని ఈ ప్రాజెక్ట్ చేశాను. నేను యుఎస్‌లో సీనియర్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా పని చేస్తాను. సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. పార్ట్ టైంగా ఎవరి దగ్గరికైనా వెళ్లి పని చేద్దామని చాలా ప్రయత్నాలు చేశాను. సమయం వృాఎథా అయ్యింది కానీ సరైన ప్రాజెక్ట్ కుదర లేదు. ఇక నేనే సొంతగా మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నాను. జాబ్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత ప్రతిది ఆన్ లైన్ లో నేర్చుకున్నాను. మాది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. జాబ్ తో పాటు ప్యాషన్ ని బ్యాలెన్స్ చేసుకుంటూ చేశాను. సినిమాలో నేను వుండకూడదు, కేవలం పాత్ర మాత్రమే కనిపించాలి. దీనికోసం ఆన్ లైన్ లో చాలా మెళకువలు నేర్చుకున్నాను. కొన్ని ఆర్ట్స్ ఫామ్స్ చాలా ప్రాక్టిస్ చేశాను. కథక్ నృాత్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాను. నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాను.

## భరతనాట్యం క్యారెక్టర్స్, కంటెంట్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది: పాయల్ సరాఫ్



సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయిక. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకానున్న నేపథ్యంలో నిర్మాత పాయల్ సరాఫ్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. నాకు చిన్నప్పటి నుంచే గ్లామర్ ఇండస్ట్రీలో ఏదైనా చేయాలనే ఆసక్తి వుండేది. అయితే నిర్మాత అవుతానని అనుకోలేదు. అనుకోకుండా ఇలాంటి మంచి అవకాశం వచ్చింది. చాలా మంచి కథ. ఇలాంటి మంచి కథతో నిర్మాతగా మారాలని నిర్ణయించుకున్నాను. పిఆర్ ఫిలింస్ బ్యానర్ పై మా మొదటి సినిమాగా 'భరతనాట్యం' నిర్మించాము. నా పేరు, మా బాబు పేరు కలిసొచ్చేలా బ్యానర్ కి పేరు పెట్టడం జరిగింది. హితేష్, సూర్య జిమ్ లో ఫ్రెండ్స్. తన దగ్గర వున్న కథని ఓ రోజు హితేష్ తో చెప్పాడు సూర్య. హితేష్ కి కథ చాలా నచ్చింది. హితేష్ కి కూడా సినీ పరిశ్రమపై ఆసక్తి వుంది. సినిమా చేద్దామా అని నన్ను అడిగారు. యాక్షన్, ప్రేమకథలతో పోల్చుకుంటే క్రైమ్ థ్రిల్లర్ కామెడీ సేఫ్ జోనర్ అనిపించి, సమిష్టిగా నిర్ణయం తీసుకొని ఈ సినిమాని నిర్మించాం. ఇందులో చాలా మంది అద్భుతమైన నటీనటులు వున్నారు. వైవా హర్ష, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్, సలీమ్ ఫేకు .. వీళ్ళంతా గత చిత్రాలకు భిన్నమైన పాత్రలలో కనిపిస్తారు. ఇది నాకు చాలా నచ్చింది. ఇందులో కంటెంట్, క్యారెక్టర్స్ కి రొటీన్ కి భిన్నంగా వుంటాయి. వైవా హర్ష గారికి ఇది ది బెస్ట్ మూవీ అవుతుంది. హీరో హీరోయిన్స్ కొత్త వారు అయినప్పటికీ చాలా మంచి ప్యాడింగ్, కంటెంట్ వుంది. దర్శకుడు కావాలని ప్రయత్నించే ఓ కుర్రాడు.. ఆర్థిక, ఫ్యామిలీ, లవ్ లైఫ్ నుంచి సమస్యలు ఎదుర్కుంటూ అనుకోకుండా క్రైమ్ వరల్డ్‌లో పడి అక్కడి నుంచి ఎలా బయట పడ్డాడనేది లైను. చాలా నేర్చుకున్నాను. షూటింగ్ చేసి సినిమాని థియేటర్స్ లో రిలీజ్ చేసేస్తారని అనుకునేదాన్ని. అసలు పోస్ట్ ప్రొడక్షన్ గురించి ఐడియానే లేదు. అలాగే షూటింగ్ ఎదురయ్యే సవాళ్ళు గురించి కూడా తెలీదు. ఈ సినిమాతో సినిమా మేకింగ్‌కి సంబంధించిన చాలా అంశాలు నేర్చుకున్నాను. మహేంద్ర అమేజింగ్ పర్సన్. ఆయన ఈ సినిమా కోసం వంద శాతం ఎఫర్ట్ పెట్టారు. చాలా విషయాలు వివరంగా నేర్పించారు. సినిమాని అద్భుతంగా తీశారు. నా మొదటి సినిమాకి మహేంద్ర గారు లాంటి దర్శకుడు దొరకడం నా అదృాఎష్టం. అజయ్ ఘోష్ పాత్ర సూపర్బ్. ఇంటర్వెల్ తర్వాత ఆయనే సినిమాని నడువుతారు. సెకండ్ హాఫ్ నుంచి ఆయన పాత్ర నెక్స్ట లెవల్ లో వుంటుంది.

## స్కిన్ షో తప్పే కాదంటున్న మిల్కీ బ్యూటీ



మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు అవ్వబోతుంది. కెరీర్ ఆరంభంలో కాస్త ఒడిదొడుకులు ఎదుర్కొన్న మిల్కీ బ్యూటీ గత పుష్కర కాలంగా స్టార్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో తమన్నా యంగ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోలేక పోతుంది. సీనియర్ హీరోలకు జోడీగా, వెబ్ సిరీస్ ల్లో మరియు మ్యూజిక్ ఆల్బమ్స్ లో నటిస్తూ తన అందాల ఆరబోత కంటిన్యూ చేస్తూనే ఉంది. ఇప్పటికి కూడా భారీ పారితోషికం డిమాండ్ చేస్తున్న తమన్నా గత ఏడాది చేసిన జైలర్ కావాలయ్యా ఐటెం సాంగ్ కి మంచి స్పందన వచ్చింది. వయసు పెరుగుతున్న కొద్దీ మిల్కీ బ్యూటీ తమన్నా అందం ఇంకా పెరుగుతుందా అన్నట్లుగా ఈ పాటలో ఆమెను చూస్తే అనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో కొందరు ఆ పాటలో మిల్కీ బ్యూటీ డాన్స్ మూవ్స్ మరియు స్కిన్ షో పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ మీమ్స్ క్రియేట్ చేశారు. వాటిపై తమన్నా తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. గ్లామర్ గా కనిపించడం, ఐటెం సాంగ్స్ చేయడం అనేది ప్రేక్షకులకు వినోదాన్ని పంచడం కోసం మాత్రమే అనే విషయం గుర్తించాలి. కమర్షియల్ సినిమాల్లో ముఖ్యంగా పాటల్లో గ్లామర్ గా కనిపించడం పెద్ద తప్పేం కాదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.